తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం 23.11.2024 | సంపుటి : 11 సంచిక : 132 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370
తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698






## డిసెంబర్ 15,16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలు

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ గ్రూప్ 2 పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. తెలంగాణలో 783 గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ కోసం ఇప్పటికే నోటిఫికేషన్ విడుదలైంది. డిసెంబర్ 9వ తేదీ నుంచి హాల్ టిక్కెట్‌లో కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి. డిసెంబర్ 15,16 తేదీల్లో పరీక్షల్ని నిర్వహిస్తారు.తెలంగాణ గ్రూప్-2 రాత పరీక్షల షెడ్యూల్ ఖరారైంది. డిసెంబర్ 9వ తేదీ నుంచి

మిగతా 2లో..



## రష్యా దాడిపై ప్రపంచం స్పందించాలి

**ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ**

కీవ్(జనంసాక్షి): రష్యా- ఉక్రెయిన్‌ల మధ్య ఉద్రిక్తలు తీవ్రస్థాయికి చేరుకుంటున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా కీవ్‌పై మాస్కో ఖండాంతర క్షిపణితో దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడి అతి తీవ్రమైనదని, ప్రపంచం దీనిపై స్పందించాలని

మిగతా 2లో..

ఆ పదిమందికి ఊరట..

# ఫిరాయింపులపై స్పీకర్ నిర్ణయమే ఫైనల్

## బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై హైకోర్టు ధర్మాసనం సంచలన తీర్పు

- తగిన సమయంలో నిర్ణయం తీసుకునే అధికారం
- ఐదేళ్ల అసెంబ్లీ కాలం దృష్టిలో పెట్టుకోవాలని సూచన
- నాలుగు వారాల గడువు పెడుతూ సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పు కొట్టివేత





**ఫిరాయింపులపై స్పీకర్ చర్య తీసుకోవాలి**

లేదంటే సుప్రీంను ఆశ్రయిస్తాం: కేటీఆర్

వార్త 2లో

హైదరాబాద్(జనంసాక్షి):ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై షెడ్యూలు ఖరారు చేయాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సీజే ధర్మాసనం కొట్టేసింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. నిర్ణయం తీసుకునే అధికారం స్పీకర్‌దేనని కూడా స్పష్టం చేసింది. 10వ షెడ్యూల్ ప్రకారం అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం, ఐదేళ్ల అసెంబ్లీ గడువును దృష్టిలో ఉంచుకొని స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సూచించింది. భారాస తరపున ఎమ్మెల్యేలుగా గెలిచిన కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరడంతో వారిపై అనర్హత వేటు వేయాలంటూ భారాస ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కె.పి.వివేకానంద్‌లు పిటిషన్లు దాఖలు చేశారు. వీటితో పాటు దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ భాజపా శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు. అనర్హత పిటిషన్‌లను స్పీకర్ స్వీకరించకపోవడంతో వారు హైకోర్టును ఆశ్రయించారు. సెప్టెంబరు 9న దీన్ని విచారించిన సింగిల్ జడ్జి.. 4 వారాల్లో

మిగతా 2లో..

# రాష్ట్రానికి ఫార్మా పెట్టుబడులు

**తెలంగాణలో కార్యకలాపాల విస్తరణకు ఆరు కంపెనీల ఆసక్తి**

**మొత్తం రూ.5260 కోట్లు పెట్టుబడులు.. 12490 మందికి ఉద్యోగాల కల్పన**

**కాలుష్య రహిత గ్రీన్ ఫార్మా కంపెనీల ఏర్పాటుకు ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలు**

హైదరాబాద్(జనంసాక్షి): దేశంలో పేరొందిన ఫార్మా కంపెనీలు హైదరాబాద్ లో భారీ పెట్టుబడులకు ముందుకు వచ్చాయి. తమ కంపెనీల కార్యకలాపాల విస్తరణతో పాటు కాలుష్య రహితంగా ఏర్పాటు చేసే గ్రీన్ ఫార్మా కంపెనీలను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. వివిధ ఫార్మా కంపెనీల ప్రతినిధులు శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో సంప్రదింపులు జరిపారు. ఎంఎస్‌ఎన్ గ్రూప్, లారస్ ల్యాబ్స్, గ్లాండ్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ లాబోరేటరీస్, అరబిందో ఫార్మా, హెటిరో ల్యాబ్స్ కంపెనీల ప్రతినిధులు, టీఎస్‌ఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫార్మా కంపెనీల ప్రతినిధులు తమ పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన ఎంవోయూలపై సంతకాలు చేశారు. ఈ ఆరు కంపెనీలు కలిసి దాదాపు రూ.5260 కోట్లు పెట్టుబడులు పెట్టనున్నాయి. వీటి ద్వారా ఫార్మా రంగంలో

మిగతా 2లో..



# సన్నాలకు రూ. 500 బోనస్

**నిధులు విడుదల చేసిన ప్రభుత్వం.. నేరుగా రైతుఖాతాల్లో జమ**



హైదరాబాద్(జనంసాక్షి): సన్నాలు పండించిన అన్నదాతల ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. రైతుల ఖాతాల్లో క్వింటాకు రూ. 500 చొప్పున బోనస్ డబ్బులు జమవుతున్నాయి. శుక్రవారం పలు జిల్లాల రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమయ్యాయి. ఇందుకు సంబంధించిన మెస్సేజ్ లు రైతుల మొబైల్ ఫోన్లకు వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 2లో..

# గడపగడపకూ ప్రభుత్వ కార్యక్రమాలు

**ప్రజా పాలన విజయోత్సవాల్లో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలి**

**7, 8, 9 తేదీల్లో ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ మార్గాల్లో కార్నివాల్**

**అధికారులతో సమీక్షలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క**



హైదరాబాద్(జనంసాక్షి):ప్రజా ప్రభుత్వం అమలు చేసిన పథకాలు గడప గడపకు చేరేలా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజా పాలన విజయోత్సవాల్లో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలని సూచించింది. అన్ని శాఖల అధికారులు ప్రజాపాలన విజయోత్సవాల సంబరాలు జరపాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా నెల 30న మహబూబ్ నగర్‌లో రైతు దినోత్సవం సభ డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ మార్గాలలో కన్నుల పండగగా కార్నివాల్, లేజర్ షో, పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సంకల్పించారు. పండుగ వాతావరణంలో ప్రజా పాలన విజయోత్సవాలను నిర్వహించనున్నారు. రాష్ట్రస్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పలు సూచనలు చేశారు. మావేశానికి మంత్రులు ఉత్త మ్ , పొంగులేటి, సీతక్క, ప్రభుత్వ సలహాదారులు హాజరయ్యారు. రాష్ట్రంలో

మిగతా 2లో..

# అదానీతో ఒప్పందాలు రద్దు చేసుకోవాలి

**ఈ దిశగా రాహుల్ చర్య తీసుకోవాలి ● కాంగ్రెస్‌వి డబుల్ స్టాండర్డ్ విధానాలు**

**రూ.100 కోట్లు అదానీ నుంచి విరాళం తీసుకుంది ● మీడియా సమావేశంలో కేటీఆర్**



హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో అదానీతో రేవంత్ రెడ్డి దందాను రాహుల్ గాంధీ సమర్థిస్తున్నారా? అని బీఆంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. ప్రతి రోజు అదానీని విమర్శించే రాహుల్ గాంధీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాలకు మద్దతి స్తున్నారా? చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అదానీ వ్యవహారంపై కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. పారిశ్రామికవేత్తలు ఎవరూ ఊరికే విరాళాలు ఇవ్వరని మహారాష్ట్ర ఎన్నికల సభల్లో రాహుల్ గాంధీ చెప్పారు. "నీకిది, నాకది" అని ఏదో పెద్దదే ఆశించి ఇస్తారని అన్నారు. మరీ ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.100 కోట్లు అదానీ నుంచి విరాళం తీసుకుంది. రాహుల్ గాంధీకి తెలిసి తీసుకున్నారా? లేక తెలియకుండా తీసుకున్నారా? కాంగ్రెస్ జాతీయ పార్టీ. దానికి దేశవ్యాప్తంగా ఒక్కటే విధానం ఉండాలి కదా? కానీ ఢిల్లీలో అదానీ మంచివాడు కాదు%ా% గల్లీలో మాత్రం అదానీ మంచోడు. కాంగ్రెస్ పార్టీది గల్లీలో ఒక నీతిఢిల్లీలో మరో నీతి? బీజేపీది డబుల్ ఇంజిన్ అంటున్నారు. మరి కాంగ్రెస్‌ది డబుల్ స్టాండర్డ్స్? కాదా అని కేటీఆర్ ప్రశ్నించారు.అదానీ

మిగతా 2లో..

# తెలంగాణలో అదానీకి ఇంచు భూమీ ఇవ్వలేదు

**ఆయనతో మోడీది ఆర్థిక బంధం ● వ్యవహారంపై తక్షణమే జేపీసీ వేయాలి**

**కేటీఆర్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మండిపాటు**

హైదరాబాద్(జనంసాక్షి): దిగ్గజ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ లంచం వ్యవహారం తెలంగాణ రాజకీయాలను వేడెక్కిస్తోంది. అదానీ అంశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. అలాగే ప్రధాని మోదీపైనా నిప్పులు చెరిగారు. స్కిల్ యూనివర్శిటీకి అదానీ నుంచి తెలంగాణ సర్కార్ రూ.100 కోట్లు తీసుకోవడం తప్పు కాదా అని కేటీఆర్ ప్రశ్నించడంపై మహేశ్ గౌడ్ స్పందించారు. స్కిల్ యూనివర్సిటీకి కేటీఆర్ విరాళం ఇచ్చినా తీసుకుంటామంటూ ఆయన చురకలు అంటించారు.అదానీ కుంభకోణాన్ని అమెరికా అధికారులు బట్టబయలు చేసినందున వెంటనే అతన్ని అరెస్టు



చేయాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. అదానీ దాదాపు రూ.2వేల కోట్ల మేర లంచాలు పంచారు. ఆయన అవినీతిపై రాహుల్‌గాంధీ ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ స్పందించలేదు. అర్హత లేకపోయినా అదానీకి రూ.వేల కోట్ల రుణాలు ఇచ్చారు. ప్రధాని మోదీ అండతో అనేక విమానాశ్రయ కాంట్రాక్టులు చేజిక్కించుకుని అవినీతి సామ్రాజ్యం స్థాపించారని అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా

మిగతా 2లో..



# కాలుష్యం కాటేస్తోంది

**ఉత్తరభారతంలో వాతావరణం జాతీయ అత్యవసర పరిస్థితిని తలపిస్తోంది**

**ఇది రాజకీయాలకు సమయం కాదు**

**దీనిపై పార్లమెంటులో చర్చించి శాశ్వత పరిష్కార మార్గాలను కనుగొనాలి: రాహుల్ గాంధీ**


న్యూఢిల్లీ(జనంసాక్షి):ఉత్తర భారతదేశంలో ఆందోళన కలిగిస్తోన్న వాయుకాలుష్యం జాతీయ అత్యవసర పరిస్థితేనని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు.రానున్న పార్లమెంట్ సమావేశాల్లో దీనిపై కూలంకషంగా చర్చించి పరిష్కార మార్గాలను కనుగొనాలని సహచర ఎంపీలకు పిలుపునిచ్చారు. వాయు కాలుష్యం రూపంలో ముప్పు ముంచుకొస్తోందని, దానిని ఎదుర్కొనేందుకు సమష్టిగా స్పందించాల్సిన

మిగతా 10లో..

# దద్దరిల్లిన దండకారణ్యం

**ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో 10 మంది మావోయిస్టులు మృతి**

సుక్మా(జనంసాక్షి):ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం మళ్లీ తుపాకుల మోతతో దద్దరిల్లింది. సుక్మా జిల్లాలో మావోయిస్టులు, భద్రతా సిబ్బంది మధ్య ఎదురుకాల్పులు జరిగాయి.ఈ ఘటనలో 10 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు పోలీసులు వెల్లడించారు. ఒడిశా సరిహద్దులు దాటి ఛత్తీస్‌గఢ్ లోకి మావోయిస్టులు ప్రవేశించినట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో దక్షిణ సుక్మా ప్రాంతంలో డీఆర్‌జీ బృందం శుక్రవారం తెల్లవారుజామున గాలింపు చేపట్టింది. దండకారణ్యంలో మావోయిస్టులు ఉన్న నక్కిన ప్రాంతాన్ని గుర్తించి చుట్టుముట్టింది. భద్రతా బలగాలను చూసి నక్సల్స్ వారిపై కాల్పులు జరిపారు. దీంతో భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరిపారు. ఇప్పటివరకు 10 మంది మావోయిస్టుల మృతదేహాలను గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. ఘటనాస్థలంలో మూడు ఆటోమేటిక్ రైఫిల్స్ సహా పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో మావోయిస్టుల అగ్రనాయకులు ఉన్నట్లు తెలుస్తోంది.



ఇన్ఫార్మర్ నెపంతో

**అన్నదమ్ముల దారుణ హత్య**

ములుగు జిల్లాలో మావోయిస్టుల చర్య

2లో

# భారతీయ సంస్కృతిని కాపాడుకోవాలి



**- వాటిని మరింతగా పటిష్టం చేసుకోవాలి**

**- లోక్‌మంథన్ కార్యక్రమంలో రాష్ట్రపతి పిలుపు**

హైదరాబాద్(జనంసాక్షి): భారతీయ సంస్కృతి, ఆచారాలను నిరంతరం పటిష్ఠం చేయాల్సి ఉందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. హైదరాబాద్‌లోని శిల్పారామంలో లోక్‌మంథన్ ప్రధాన కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. దేశ ప్రజల్లో సాంస్కృతిక, స్వాభిమాన్ భావన నెలకొల్పాల్సి ఉందని చెప్పారు. రాష్ట్రాలను బలోపేతం చేసే దిశగా లోక్ మంథన్ కార్యక్రమాలు చేపట్టినట్లు

మిగతా 2లో..

ఝార్ఖండ్,మహారాష్ట్రలో

## నేడు ఓట్ల లెక్కింపు

ముంబయి(జనంసాక్షి): దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన మహారాష్ట్ర,ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితం శనివారం తేలనుంది. ఇక్కడ అధికార మహాయుతి, విపక్ష మహా వికాస్ అఘాడీ కూటమిల మధ్య హోరాహోరీగా పోటీ ఉండనున్నట్లు పలు ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి.ఫలితం ఎలా ఉంటుందోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో 'రిసార్ట్ రాజకీయం' మొదలైంది. ఎన్నికైన ఎమ్మెల్యేలు చేజారిపోకుండా కాపాడుకునేందుకు ప్రతిపక్ష కూటమి సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే శివసేన (యూబీటీ) సీనియర్ నేత సంజయ్ రౌత్ శుక్రవారం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఫలితాల అనంతరం కొత్తగా గెలిచిన తమ కూటమి ఎమ్మెల్యేలందరినీ ఒకే చోట ఉంచాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.

మిగతా 2లో..

చెరువులను పునరుద్ధరించాలంటే

# ఇళ్లను కూల్చనవసరంలేదు

**కొన్నిసార్లు మనసును చంపుకొని పని చేయాల్సి వస్తోంది**

**మీడియా సమావేవంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్**



హైదరాబాద్(జనంసాక్షి): ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న అక్రమ నిర్మాణాలు తొలగించడంతో పాటు, చెరువుల్లోకి కొత్త నిర్మాణాలు రాకుండా అడ్డుకోవడమే తమ బాధ్యత అని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు.చెరువులను పునరుద్ధరించాలంటే ఇళ్లను కూల్చాల్సిన అవసరం లేదన్నారు. చెరువులో నీటి విస్తీర్ణం, సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌లు, విలేజ్ మ్యాప్‌లను కూడా పరిగణనలోకి తీసుకుంటున్నామన్నారు. ఈ మేరకు హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో రంగనాథ్ మాట్లాడారు."అమీన్‌పూర్ చెరువు తూములు మూసివేయడం వల్లే లేఅవుట్లు మునిగాయి. ఎఫ్‌టీఎల్ లెవెల్ పరిగణనలోకి తీసుకొని చెరువులు సర్వే చేయిస్తాం. తప్పుడు అనుమతులు ఇచ్చినవి, అనుమతులు రద్దు చేసిన ఇళ్లను మాత్రమే హైడ్రా కూల్చివేసింది. అనుమతులు లేకుండా ఉన్న ఇళ్లు.. పెద్దవాళ్లవైనా, పేదలవైనా కూల్చక తప్పదు. కొంతమందిపై చర్యలు తీసుకోవడం వల్లే హైడ్రా చేసే పని అందరికీ తెలిసింది. ప్రజల్లో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లపై అవగాహన వచ్చింది.. దీనిపై చర్చ కూడా జరుగుతోంది. అక్రమ నిర్మాణాల విషయంలో.. మానవత్వంతో ఆలోచిస్తే సమాజమంతా బాధపడాల్సి వస్తుంది. కొన్నిసార్లు మనసును చంపుకొని పని చేయాల్సి వస్తోంది.ఎఫ్‌టీఎల్ పరిధి నిర్ధరించాక ఏదైనా

మిగతా 2లో..

## సౌత్ ఇండియా సదరన్ డ్రామా ఫెస్టివల్ నాటక పోటీలలో
# ఉత్తమ నటిగా పారమిత విద్యార్థిని ఎంపిక




**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 22 (జనంసాక్షి) :** సౌత్ ఇండియా సదరన్ డ్రామా ఫెస్టివల్ పోటీలలో భాగంగా నవంబర్ 14, 15 తేదీలలో బెంగుళూరులో నిర్వహించిన సైన్స్ డ్రామా పోటీలలో స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాల విధ్యార్థులు ప్రదర్శించిన నాటకంలో ఉత్తమ నటి గా 10 వ తరగతి చదువుతున్న నాగ జైత్ర ఎంపికైనట్లు పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. ఇటీవల బెంగుళూరులోని విశ్వేశ్వరయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ మ్యూజియం వేదికగా సైన్స్ డ్రామా పోటీలు నిర్వహించారు. ఇట్టి పోటీలో స్వయంకృతాపం అనే పేరుతో ఆధునికత, అభివృద్ధి అనే ఆలోచనలతో ప్రకృతిని వినాశనం చేసి అనారోగ్య సమస్యల వలయంలో ఏవిధంగా కొట్టు మిట్టాడుతున్నారనే అంశాన్నిచక్కని అభినయ రూపంలో కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించారు. ఇట్టి పోటీలలో 5 రాష్ట్రాల నుండి 10 బృందాలు పాల్గొనగా, పారమిత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న నాగ జైత్ర ఉత్తమ నటిగా ఎంపికైనట్లు విశ్వేశ్వరయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ మ్యూజియం డైరెక్టర్ బి.యస్. రఘువీర్ ప్రకటించారు. సౌత్ ఇండియా సదరణ్ డ్రామా ఫెస్టివల్ పోటీలలో వరుసగా 3 సంవత్సరాలు గా పాల్గొని అందరిని ఆకర్షించే విధంగా నటించడం గర్వకారణం అని పారమిత పాఠశాలల ఛైర్మన్ కొనియాడారు. అలాగే పోటీలలో పాల్గొన్న అమితేశ్వర్, అర్జున్, సంప్రీతి, శ్రీనిధి, సమీక్ష, సుహృత, అనుశ్రీ, నాగ జైత్ర విధ్యార్థులబృందం ను పారమిత పాఠశాలల అధినేత డా. ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయి నాటిక పోటీలలో తమ అద్భుత ప్రదర్శన తో అందరి మనసులు చూరగొన్న విద్యార్థులను పారమిత పాఠశాలల డైరెక్టర్లు, ప్రసూన, రాకేష్, ప్రాచీ, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు.ఎం.ప్రసాద్, హనుమంతరావు, టి.యస్వి రమణ, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్ సమన్వయకర్త శ్రీనాథ్, గైడ్ టీచర్స్ డైరెక్టర్ బాలస్వాతి, డాన్స్ మాస్టర్ మధుకర్, చిత్రకారుడు మోహన్, చిరంజీవి ఉపాధ్యాయులు అభినందించారు.

# విద్యావ్యవస్థ బలోపేతానికే క్షేత్రస్థాయి పరిశీలనలు

- రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి) :** విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు కమీషన్ ఆయా జిల్లాల్లో పరిశీలనలు చేసి, చర్చా వేదికలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి చెప్పారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సమగ్ర విద్యావిధానంపై శుక్రవారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వివిధ వర్గాల ప్రజల సూచనలు, సలహాలపై చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి మాట్లాడుతూ విద్యా కమిషన్ పదవి చేపట్టి రెండు నెలలు అయిందని, ఇప్పటి వరకు విద్యా వ్యవస్థపై దాదాపు 70 సమావేశాలు నిర్వహించామని అన్నారు. టీచర్స్, లెక్చరర్స్, యూనివర్సిటీ ఫ్యాకల్టీలతో పాటు క్షేత్రస్థాయిలో పర్యటనలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పర్యటనల్లో ప్రభుత్వ పాఠశాలలతో పాటు కేంద్రీయ విద్యాలయాలు, యూనివర్సిటీలు, కార్పొరేట్ స్కూల్స్, కాలేజీలు పర్యటిస్తున్నట్లు తెలిపారు. పర్యటనల ముఖ్యఉద్దేశం ఏమిటంటే విద్యా పరిస్థితి చాలా దయనీయంగా ఉందని, గత పాలకులు చేసినటువంటి అరాచకాల వలన విద్యా వ్యవస్థ దెబ్బతిన్నదని పేర్కొన్నారు. పది సంవత్సరాలు విద్యావిధానం నాశనమైందని తెలిపారు. దేశంలో ప్రతి రెండు మూడు సంవత్సరాలకు చేసే సర్వేలలో 29 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు మొత్తం పరిశీలించగా, మన రాష్ట్రం ర్యాంకు విద్యావిధానంలో 32వ స్థానంలో ఉందని తెలిపారు. దాన్ని బట్టి మన విద్యా వ్యవస్థ ఎంత దిగజారిపోయిందో అర్థం చేసుకోవచ్చని వివరించారు. ఈ ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టిన క్రమంలో ఏ విధంగా విధాన పరమైన నిర్ణయాలు చేస్తే బాగుంటుంది, ఎలాంటి విధానాలు అమలు చేయాలో క్షేత్రస్థాయిలో పర్యటించి విధివిధానాలు రూపొందించాలని విద్యా కమిషన్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. కమిషన్ చాలా సీరియస్ గా స్టడీ చేస్తున్నట్టు ఆయన స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థ పనితీరును పక్క రాష్ట్రాలు, విదేశాల్లో కూడా పర్యటిస్తూ అధ్యయనం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కేరళ, ఢిల్లీ, తమిళనాడు వంటి రాష్ట్రాలలో పర్యటిస్తూ విద్యను ఏ విధంగా బలోపేతం చేస్తే బాగుంటుందని సీరియస్ గా స్టడీ చేసి ప్రభుత్వానికి ఒక పాలసీ అందజేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి చర్చా వేదిక నిర్వహించడం వల్ల మీ సలహాలు, సూచనలు అభిప్రాయాలను కూడా పరిగమణలోకి తీసుకొని ఒక మంచి విద్యా పాలసీని ఏర్పాటు చేయడం, ఈ రూపకల్పనలో అందరూ భాగస్వాములు అవుతున్నారని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి ఫీడ్ బ్యాక్ లో మీరిచ్చిన సలహాలు, సూచనలు విద్యావ్యవస్థ ఆయుధాలని పేర్కొన్నారు. మన రాష్ట్రంలో గద్వాల జిల్లా చాలా వెనుకబడి ఉందని, అందుకనే అక్కడ నుండే ఈ చర్చా వేదికలు ప్రారంభించామని, తరువాత స్థానాల్లో భూపాలపల్లి, ములుగు జిల్లాలు అత్యంత వెనుకబడి ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అందుకనే వెనుకబడిన ప్రాంతాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల నుండి సలహాలు, సూచనలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి జిల్లాల్లో ఇలాంటి చర్చా వేదిక నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు తెలిపారు. ఇక్కడ మీరు మాట్లాడచ్చో, మాట్లాడకూడదో అని కాదని, ఒక మంచి పాలసీతో విద్యా రూపకల్పనలో మీరు భాగస్వాములు అవుతున్నారని అన్నారు. ప్రభుత్వపరంగా మీరు ఎంప్లాయిస్ అయినా, ప్రభుత్వ టీచర్స్ అయినా పర్వాలేదు సలహాలు సూచనలు అందజేయాలని సూచించారు. నాణ్యమైన విద్యా విధానం అమలుకు మీరిచ్చే సలహాలు సూచనలు చాలా అమూల్యమైనవని తెలిపారు. ఇలాంటి చర్చా వేదుకల నిర్వహణ వల్ల మంచి ఐడియాలు వస్తాయని తద్వారా ఒక మంచి పాలసీ రూపకల్పనకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. చర్చ కొచ్చిన ప్రతి అంశాన్ని నమోదు చేసుకున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వం దగ్గర మీ తరపున మాట్లాడేందుకు మాకు అవకాశం కల్పించారని తెలిపారు. మీ అందరి, సలహాలు సూచనలు రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చేందుకు ఇదొక అవకాశమని తెలియజేశారు. చర్చా వేదికలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని, జిల్లా యంత్రాంగాన్ని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ చర్చా వేదికలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, డిపిఆర్వో శ్రీనివాస్, ఎస్సి, బిసి సంక్షేమ అధికారులు సునీత, శైలజ, ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజులు సోయాబీన్
# కొనుగోలు బంద్

**నెరడిగొండ, నవంబర్ 22 (జనంసాక్షి) :** సోయాబీన్ నిలువలు అధికంగా రావడం వలన సోయాబీన్ కొనుగోలు తాత్కాలికంగా రెండు రోజులు నిలిపివేయడం జరుగుతుందని ఏఎంసి ఇంచార్జి పండరీ సిఈఓ భూషణ్ లు పేర్కొన్నారు.శుక్రవారం రోజున విలేకరులతో మాట్లాడుతూ నెరడిగొండ మండల పరిధిలోని మార్కెట్ యార్డులో సోయాబీన్ పేరుకు పోయినందుకు ఈ నెల తేదీ23 నవంబర్ 2024 శనివారం నుండి 24 నవంబర్ 2024 ఆదివారం రోజు వరకు సోయాబీన్ కొనుగోలు బంద్ పాటిస్తామని, సోయాబీన్ నిలువలు అధికంగా రావటం వలన సోయబిన్ కొనుగోలు తాత్కాలికంగా నిలిపివేసి, తిరిగి 25/11/2024 సోమవారం నుండి యధాతధంగా కొనుగోలు జరపడం జరుగుతుందని, ఈ విషయాన్ని రైతు సోదరులు గమనించీ సహకరించాలని పేర్కొన్నారు.

# భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విజన్‌తో అభివృద్ధి

- మంచిర్యాలలో క్యాన్సర్ ఆసుపత్రికి అనుమతి
- మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమసాగర్ రావు



**మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 23 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 11 నెలల కాలంలో మంచిర్యాల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నానని, ఏ కార్యక్రమం చేపట్టిన భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఒక విజన్ తో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాకేంద్రంలో నిన్న జరిగిన 650 పడకల సామర్థ్యం గల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భూమి పూజ దిగ్విజయం చేశామని, దానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. నాలుగు క్యాన్సర్ ఆసుపత్రులలో ఒకటి మంచిర్యాల లో ఏర్పాటు కు అనుమతినివ్వడం సిస్ పట్ల హర్షం వ్యక్తం చేశారు. మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ లకు కృత్ఞతలు తెలిపారు. మంచిర్యాలలో క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణానికి అనుమతి వచ్చిందని తెలిపారు. ఐటిఐ ఖాళీ స్థలంలో క్యాన్సర్ ఆస్పత్రి, ఆయుష్ ఆసుపత్రి నిర్మిస్తామని పేర్కొన్నారు .మంచిర్యాల లి ఇండస్ట్రియల్ పార్క్ భూమి కోసం సర్వే జరుగుతుందని డిసెంబర్‌లో ప్రారంభమ వుతుందని పేర్కొన్నారు. మంచిర్యాల లో 12 ఎకరాల్లో ఇండోర్, అవుట్ డోర్ స్టేడియం నిర్మాణం ప్రారంభమవు తుందని తెలిపారు. మంచిర్యాల రైల్వే స్టేషన్ లో సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ రైళ్లు నిలిపేలా కృషి చేస్తానని చెప్పారు. ప్రతి వర్షాకాలం గోదావరి నది, రాళ్లవాగు ఉధృతంగా ప్రవహించడంతో మంచి ర్యాల పట్టణం కొంతమేరకు ముంపు గురి కావడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారని ముంపుబారి నుండి విముక్తి చేయడానికి కరకట్ట నిర్మాణం 20 రోజుల్లో ప్రారంభమ వుతుందని పేర్కొన్నారు. మంచిర్యాల లో రెండవ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. 81 కోట్లు రూపాయలతో కోర్టు భవనం నిర్మాణం త్వరలో జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షు రాలు సురేఖ, మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తుమ్మల నరేష్, వేముల సంజీవ్, నాయకులు సత్యనారాయణ, వంగ పల్లి రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో ధాన్యం డబ్బులు అందేలా చర్యలు

- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**మంథని, (జనంసాక్షి) :** రైతుల వద్ద నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించిన డబ్బులు సకాలంలో రైతులకు అదేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని , రామగిరి మండలాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామం, మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి కొనుగోలు చేసిన ధాన్యం రిజిస్టర్‌లను పరిశీలించారు. కోనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులతో ఎన్ని ఎకరాలలో పంట సాగు చేశారు, ఎంత దిగుమతి వచ్చింది, కోనుగోలు కేంద్రాలకు పంట తెచ్చి ఎన్ని రోజులు అవుతుంది, తేమ శాతం ఎంత ఉంది, టార్పాలిన్ కవర్లు ఇస్తున్నారా మొదలగు వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో రైతులు ధాన్యం 24 గంటలు వ్యవధిలో ట్రక్ షీట్ జనరేట్ చేయాలని అన్నారు. రైతులకు ధాన్యం డబ్బులు సకాలంలో అందేలా చూడాలని అన్నారు. ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. 17 శాతం తేమ రాగానే వడ్లకు కాంటా వేయాలని, కోనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట రామగిరి మండల తహసిల్దార్ రామచందర్ రావు, మంథని ఏడిఏ అంజలి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ కమిటీ ఎన్నిక




**మందమర్రి, (జనంసాక్షి) :** మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో జీఎం ఆఫీస్ పిట్ కమిటీ సమావేశం ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచి కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ లు పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో ఏఐటియుసి యూనియన్‌కు ఆకర్షితులై ఐఎన్‌టి యుసి యూనియన్ నాయకులు సీవీ రమణ, దుస్స శ్రీనివాస్ తదితరులు ఏఐటీయూసీ యూనియన్ లో చేరారు. వీరికి సీతారామయ్య రాజకుమారులు యూనియన్ కండువాలు కప్పి ఆహ్వానించారు. వీరికి యూనియన్ లో సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని నాయకులు అన్నారు. జిమ్ ఆఫీస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని అదేవిధంగా ఈనెల 28వ తేదీన గుర్తింపు సంఘం కొత్తగూడెంలో స్ట్రక్చర్ సమావేశాలు జరుగునని ఆ సమావేశంలో కార్మిక సమస్యలపై యాజమాన్యం దృష్టికి తీసుకుపోయి పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం జీఎం ఆఫీస్ పిట్ కమిటీని ఎన్నుకున్నారు. పిట్ కార్యదర్శి చింతల సృజన గీతిక (సీనియర్ అసిస్టెంట్), పిట్ సహాయ కార్యదర్శి, బొమ్మ శ్రీనివాస్ (జనరల్ మజ్దూర్) లను ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు సెంట్రల్ కార్యదర్శి ఎండి అక్బర్ అలీ. బ్రాంచ్ కార్యదర్శులు శైలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమ నాథుని సుదర్శన్, బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్, ఇప్పకాయల లింగయ్య, పెద్దపెల్లి బానయ్య, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ సత్యనా రాయణ, రాజేష్ యాదవ్, మర్రి కుమార్, ఎగేటి రాజేశ్వరరావు, ఆంథోని దినేష్, తదితరులు పాల్గొన్నారు.

# 26న ఓయూలో జాబ్‌మేళా

**హైదరాబాద్, నవంబర్ 22 (జనంసాక్షి) :** ఉస్మానియా యూనివర్సిటీ లోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో అపోలో ఫార్మసీ ఆధ్వర్యంలో ఈ నెల 26 న ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నది. ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు.

# ఈపీఎస్ పెన్షనర్ల ధర్నాను జయప్రదం చేయండి

- తెలంగాణ అల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్రా) నాయకుల పిలుపు



**కరీంనగర్, నవంబర్ 22 (జనంసాక్షి) :** ఈపీఎస్ పెన్షనర్ల సమస్యలను మానవీయ కోణంలో పరిశీలించాలని కోరుతూ కేంద్ర కార్మిక శాఖామాత్యులకు కరీంనగర్‌లోని ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ అసిస్టెంట్ కమీషనర్ తానయ్య ద్వారా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్, కరీంనగర్ జిల్లా శాఖ మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పుల్లెల మల్లయ్య, హయ్యర్ పెన్షన్ అమలు విషయంలో ప్రోరాటా పద్ధతిని రద్దు చేయాలనీ, అందరికీ మినిమం పెన్షన్ నెలకు రు 9000లు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి జి అశోక్, కోశాధికారి తిరుమలయ్య, కార్మిక సంఘం ప్రతినిధి చౌదరి, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

తదనంతరం టాప్ర జిల్లా కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా హాజరైన రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ జనరల్ జి అశోక్ మాట్లాడుతూ, సుమారు ముప్పై ఏళ్ల క్రితం అసమగ్రంగా తయారు చేసిన ఈపీఎస్-95 పెన్షన్ స్కీమ్ లోపభూయిష్టమైనదని, దానిని అడ్డు పెట్టుకుని అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు సెంట్రల్ ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయం వారు ఈపీఎస్ పెన్షన్ దారులను మోసం చేస్తున్నాయని విమర్శించారు. గత 25 సంవత్సరాలనుంచి నెలకు వెయ్యి రూపాయల లోపు, గరిష్టంగా రు. మూడువేలు పెన్షన్ అందుకుంటున్న ఈపీఎస్ పెన్షన్ దారుల కష్టాలు వర్ణనాతీతమైనవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పాతికేళ్లలో ధరలు ఎన్నో రేట్లు పెరిగాయని పెన్షన్ పెంపుదల చేయాలని ఎన్నిమార్లు విజ్ఞప్తి చేసినా పాలకులు పట్టించుకోవడం లేదని ఆయన వాపోయారు. ప్రభుత్వం కనీస వేతనాలను ప్రకటిస్తూ ఏ నైపుణ్యం లేని కార్మికుడి కుటుంబం పస్తుత ధరల ప్రకారం జీవించాలంటే రోజుకు కనీసం రూ.783, నెలకు రూ.20,358 ఉండాలని నిర్ణయించిందని, ఈపీఎస్ పెన్షనర్లు తాము గౌరవంగా బ్రతకడానికి తమకు నెలకు కనీస పెన్షన్ రు. 9000 ఇచ్చినా చాలు అని ఎన్నో సంవత్సరాలనుంచి కోరుతున్నారని, ఉద్యమాలు చేస్తున్నారని అయినా కేంద్ర ప్రభుత్వ పెద్దలు పెడ చెవిన పెడుతున్నారని ఇది ముమ్మాటికీ వివక్షేనని ఆయన దుయ్యబట్టారు. అందుకే ఈనెల 25 న హైదరాబాదు బర్కత్ పురా లో ఉన్న పీ.ఎఫ్. కార్యాలయం ముందు ధర్నాకు సిద్ధమయ్యారని ఆయన అన్నారు. 25 న జరగబోయే ధర్నాకు కేవలం ఈ. పీ. ఎస్. పెన్షనర్ లే కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు కూడా పాల్గొని సంఘీభావం ప్రకటించాలని ఆయన కోరారు. ఐక్యమత్యంతోనే ఏదైనా సాధించుకోగలమని 25 వ తేదీన పెన్షనర్ల ఐక్యత ప్రదర్శించాలని, అందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. టాప్రా జిల్లా కోశాధికారి తిరుమలయ్య మాట్లాడుతూ ఈపీఎస్ పెన్షన్ దారులనుంచి వసూలు చేసిన ఫండ్ ప్రభుత్వం వద్ద రు. 7.8 లక్షల కోట్లు ఉందని, దానిపై వడ్డీ సాలీనా యాభై రెండు వేల కోట్లు వస్తుందని, కాని పెన్షన్ రూపేణా కేవలం పద్నాలుగు వేల కోట్లు వెచ్చించి మిగిలిన సొమ్మును బడా పారిశ్రామిక వేత్తలకు పెట్టుబడులుగా కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని ఆయన విమర్శించారు.

# విద్య, వైద్య, వ్యవసాయాభివృద్ధికి కృషి

- పలు విద్యాసంస్థల్లో ప్రచారం ఓటుపై అవగాహన
- ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**ఖానాపూర్ రూరల్ 22 నవంబర్ (జనం సాక్షి):** ఖానాపూర్ నియోజకవర్గంలో నెల కొన్న విద్య,వైద్యం, వ్యవసాయ రంగాల అభివృద్ధి కి కృషి చేస్తానని ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ మరియు మెదక్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు.శుక్రవారం ఆయన ఖానాపూర్, పెంబి,కడెం, దస్తురాబాద్ లో ఉన్న పట్టభద్రుల ను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మొదటగా బాధనకుర్తి వద్ద కు చేరుకున్న ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు ను ఖానాపూర్ డివిజన్,జిల్లా ట్రాస్మా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న ఖానాపూర్ కు చెందిన వాకర్స్ తో ఆయన ముఖాముఖి గా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఖానాపూర్ నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక పోవడం తో దూర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుందని,ఖానాపూర్ వైద్యం పరంగా ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి ని అప్ గ్రేడ్ చేయాల్సిన అవసరం ఉందని పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందక దురమవుతున్నారు అని ఎమ్మెల్సీ అభ్యర్థికి సమస్యలు తెలిపారు.అలాగే పలు ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయుల తో సమావేశం నిర్వహించారు. వారికి ఓటు పై అవగాహన కల్పిస్తూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన ఉపాధ్యాయుల ను అభ్యర్థించారు.నియోజకవర్గ సమస్యలపై ప్రభుత్వ నికి తెలియజేసే గొంతు ఉండాలంటే ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా జనరల్ సెక్రటరీ పడాల ప్రభాకర్, ఖానాపూర్ డివిజన్ ట్రస్మా అధ్యక్షుడు పుప్పాల మల్లేష్ ఖానాపూర్ జనరల్ సెక్రటరీ అడ్లూరి విద్యాలత కోశాధికారి గాజుల రాజన్న జిల్లా సలహా సభ్యులు బండ పాటి మనోహర్ , మధిరే శ్రీనివాస్, సహాయ కార్యదర్శి నాగమౌళి, సుభాష్ వెంకటేష్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నెతన్యాహుపై బిగుస్తున్న ఉచ్చు



ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజిమెన్ నెతన్యాహు పై ఒకవైపు దేశంలో పలు స్కాంల కేసులు నడుస్తున్నాయి. ఇటు గాజా పైన,లెబనాన్ లో హమాస్, హిజ్బుల్లా ల మీద దాడి పేరిట గత 24 గంటల్లో ఇజ్రాయిల్ దాడి చేసి 135 మంది సామాన్య ప్రజలను చంపివేయడం జరిగింది. ఇప్పటికే గాజాలో 45 వేల మంది సామాన్య జనం ను చంపేశారు. పసిపిల్లలు తిండి దొరకక రోడ్ల పక్కనే ప్రాణాలు వదులుతున్నారు.

**మానవ సహాయం అందకుండా..**

గర్భిణీలకు, వృద్ధులకు వైద్య సౌకర్యం దొరకకుండా ఆసుపత్రులను నేల మట్టం చేసారు. మానవసహాయం అందకుండా ఐక్య రాజ్యసమితి ఆదేశాలు పాటించకుండా ఇజ్రాయిల్ వ్యవహారం చేస్తూ వస్తున్నది. ఇజ్రాయిల్ సృష్టిస్తున్న ఈ మారణకాండను ప్రపంచం చూస్తున్నది. అమెరికా లో అక్కడి రాష్ట్రపతి జో బైడెన్ ఇజ్రాయిల్ కు తన రక్షణ కల్పించుకునే హక్కు ఉంటుందని పేర్కొంటూ,యుద్ధ సామాగ్రి, ఆర్థికంగా కూడా సహాయం అందచేస్తున్నారు. అటు ఉక్రైన్ ను రెచ్చగొట్టి రష్యా మీద దాడులకు అమెరికా నే కారణం అవుతుంది.మళ్ళీ రష్యా ఉక్రైన్ మీద క్షిపణి దాడి చేసింది. దీనివల్ల పాతిక మందికి గాయాలు,భీభత్సం జరిగింది.ఈ నేపథ్యంలో లో నెతన్యాహు సహా మాజీ ఇజ్రాయిల్ రక్షణ మంత్రి, అటు హమాస్ నాయకుల మీద అంతర్జాతీయ క్రిమినల్ కోర్ట్ (ఐసీసీ )అరెస్ట్ వారెంట్ జారిచేయడం జరిగింది.దీనితో బ్రిటన్, ఆస్ట్రేలియా, దక్షిణ ఆఫ్రికా, యూరోప్ లోనూ పలు దేశాలకు నెతన్యాహు వెళ్లలేని పరిస్థితి ఉన్నది. అటు వెళితే ఆయనను అరెస్ట్ చేస్తారు. ఒకవైపు దేశంలో నెతన్యాహు పరిస్థితి బాగాలేదు. హమాస్ కష్టడిలో ఉన్న వంద మందికి పైగా ఇజ్రాయిల్ పౌరులను విడుదల చేయించుకుని రావాలని ఇజ్రాయిల్ లో జనం





నిరసన వ్యక్తం చేస్తూ, డిమాండ్ చేస్తున్నారు.యుద్ధం ఆపితే నెతన్యాహు కు జైలు తప్పే పరిస్థితి లేదు. స్వార్థం కోసం యుద్ధం ఏకపక్షంగా కొనసాగిస్తూనే ఉన్నాడు. అమెరికా సపోర్ట్ అతనికి సంపూర్ణంగా ఉన్నది. ప్రపంచం మొత్తంలో ఇప్పుడు నెతన్యాహు ఒక జులుం చేసే నేతగా, నియంతగా, రాక్షసుడి లా ప్రాజెక్ట్ అయిపోయాడు. అంతర్జాతీయ కోర్ట్ ఆదేశాలను అతను పట్టించుకోవడం లేదు.ఎందుకంటే ఇజ్రాయిల్, అమెరికాలు ఐసీసీ సభ్యులు కారు, కాబట్టి ఇదేం చెల్లదు, అనేపరిస్థితి ఉన్నది.



**ఎండి.మునీర్**
**సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు**
**9951865223**

ఇజ్రాయిల్ పీఎం మీద గాజాలో అమాయక ప్రజల ఆకలి చావులకు భాద్యునిగా కూడ ఐసీసీ పేర్కొన్నది. అతని మీద, మాజీ రక్షణ మంత్రి మీద కోర్ట్ చేసిన ప్రతీ ఆరోపణకు సంబందించిన సాక్ష్యులు ఉన్నాయి, అంటున్నారు.అయితే యుద్ధం వద్దు, ఆపేద్దాం అన్నందుకే ఇజ్రాయిల్ రక్షణ మంత్రిని ప్రధాని నెతన్యాహు తొలగించారని, అప్పట్లో వార్తలు వచ్చాయి.పరిధి, ఏమిటి? ఏంది? అనేవిషయంను పక్కన బెడితే అరెస్ట్ వారెంట్ ఇష్యూ చేసిన విషయం తో ఇజ్రాయిల్ పీఎం ఏకపక్ష యుద్ధంపై, గాజా లో మానవ విధ్వంసం, నరసంహారం మీద ప్రపంచం అంతా ఒక చర్చ జరుగుతున్నది.

**గౌతమ్ అదాని స్కాం అమవుతుందో?**

భారతదేశంలో కార్పొరేట్ గౌతమ్ అదాని తన సౌర విద్యుత్ ప్రాజెక్ట్ విషయంలో లంచంగా ఇచ్చారనే, 2225 కోట్ల స్కాం మీద అమెరికా లోని కోర్ట్ అరెస్ట్ వారెంట్ జారీ కావడం కూడ టాక్ అఫ్ ది కంట్రీ అయిపోయింది. ఒక మహిళా అయిన తనని అన్యాయంగా జైల్లో పెట్టారు. అదానిని ఎందుకు పెట్టరు, అంటూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించడం బాగుంది. అటు కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ సహా, పలువురు నేతలు, దేశం అంతా అదాని అరెస్ట్ ను డిమాండ్ చేస్తున్నారు.మొత్తానికి మహారాష్ట్ర, ఝూర?ండ్ ఎన్నికల ఫలితాలు మరి కొద్ది గంటల్లో రానున్న నేపథ్యంలో అదాని వారంట్ విషయం వెలుగు చూసింది.ఎన్నికల ఫలితాలు ఎలా వచ్చినా, ఆ ఫలితాల మాటున అదాని స్కాం, సెబీ చీఫ్ మాధవి బుచ్ స్కాం మాదిరి, మూలన పడే అవకాశం లేకపోలేదు.

# వివక్షపై బృహన్నలపేట

**దేవుడు సర్వాంతర్యామి**
**భక్తి విశ్వాసమే!**
**వివక్ష విశ్వ వ్యాపితం**
**ఆదిపత్యం నిజం!**
**ఒకే దేశం.. ఒకే చట్టం..**
**శుద్ధ అబద్ధం...**
**కులం-మతం,**
**వర్గం-ప్రాంతం,**
**ధనవంతుడు-పేదవాడుగా**
**విడిపోయింది సత్యం.**






ఒకే సమస్య, నేరానికి పరిష్కారం, తీర్పు వేరువేరుగా ఉంటాయని, ప్రజాస్పందనలోనూ భిన్నత్వం ఉంటుందని దేశంలో జరిగిన సంఘటనల ఆధారంగా తేల్చి చెప్పిన నవల, సామాజిక వివక్షపై సంధించిన పాశుపతాస్త్రం బృహన్నల పేట. సుప్రసిద్ధ రచయిత, పత్రికా సంపాదకులు సతీష్ చందర్ కొత్త నవల స్త్రీలపై జరిగిన అత్యాచారాలు, పోలీస్ ఎన్ కౌంటర్, బాబాల మోసాలను, పాలకుల పనితీరును, ప్రజా స్పందనను కడిగి పారేసింది. పుస్తకం పేరు నుంచి పాత్రల ఎంపిక, కథను నడిపిన తీరు అద్భుతంగా ఉంది. పుస్తకంలోని ప్రతి పేజీలో గుర్తుంచునే వ్యాఖ్యలు ఉన్నాయి. అక్షరాలలో అల్లిన వ్యంగ్యం అద్భుతం. ఒకేసారి చదివితే గుర్తుండదు. మళ్లీ చదివిన కొత్తదనమే! తాగుబోతు ఆలోచన, వ్యవహారం కన్నప్ప పాత్రధార తెప్పించిన తీరు బాగుంది. దేవాలయాల పైన బూతు బొమ్మలు మనో నిగ్రహానికి పరీక్ష. ఏడుపు వస్తే పిల్లతనం కోపం వస్తే పెద్దమనిషి అయినట్టు. దేవ రాక్షసులు అంటూ సాగిన పద ప్రయోగం మర్చిపోలేనిది. మన చుట్టూ జరిగిన సన్నివేశాలను సరళమైన భాషలో అర్థం చేయించిన తీరు బాగుంది. ఆశ్రమాలు, బాబాలు నడిచే తీరు, నడవడిక, చేసే పనులు ఎంత జుగుప్సాకరంగా, నేరపూరితంగా ఉంటాయోధైర్యంగా వివరించారు. పసిపిల్లలు, వికలాంగులు, వృద్ధులు, యువతులు అంటూ తేడా ఉండదు స్త్రీ అయితే చాలు రేప్ చేసి పారేయటమే, ఆదిపత్యాన్ని ప్రదర్శించడమే! స్త్రీపై జరిగే అత్యాచారాలను చెబుతూ.. మూత్రం వెళ్లాలంటే భయమేస్తోంది ఆంటీ అంటూ 8 ఏళ్ల పసిబిడ్డ ఆవేదన, మాదకద్రవ్యాల మత్తులో పినతల్లి పైనే అత్యాచారం జరిపిన కుర్రాళ్ళు చేసిన రేప్ గురించి చదివినప్పుడు కన్నీళ్లు రాలుతాయి. స్త్రీలపై విధించే ఆంక్షలు, సాంప్రదాయం పేరిట తరాలుగా కొనసాగుతున్న వివక్ష,ధర్మం పేరిట జరుగుతున్న అనచివేతపై రచయిత అక్షర యుద్ధం చేశారు. సంచలనం సృష్టించిన దిశ అత్యాచారం, అదే తరహా నేరం ఆసిఫాబాద్లో జరిగితే పాలకులు, ప్రజలు పట్టించుకోక పోవడం పట్ల రచయిత చూపిన కారణం కాదనలేని సత్యం. ఎన్ కౌంటర్ అంటే హత్య అని జనం నమ్ముతారు. అత్యాచారం, అవినీతిపై రిజర్వేషన్ పాటిస్తారు. అనే మాట సామాన్యమైనది కాదు. పొట్ట చేత పట్టుకొని బొంబాయి వెళ్లే కుటుంబాలలోని పసిబిడ్డలు, స్త్రీలపై కాంట్రాక్టర్లు చేసే అత్యాచారాలు. ఆ, అవమానం, అనారోగ్యం భరించలేక చనిపోయిన స్త్రీమూర్తుల గురించి కనీసం చెప్పుకోలేని కుటుంబాల దుఃఖం గురించి మాట్లాడుతారు. కాంట్రాక్టర్ ప్రజాప్రతినిధిగా మారే తీరును, చేస్తున్న మోసాలను చర్చిస్తారు. స్త్రీ నోట నిజం రాకుండా చేయాలి, స్త్రీ పై ఆధిపత్యం చెలాయించడానికి వాడుతున్న ఆయుధం అత్యాచారం. అత్యాచారాల నిరోధానికి పరిష్కార మార్గాన్ని చూపెట్టింది. కొజ్జాలు, ఆడంగులు, హిజ్రాలు, థర్డ్ జెండర్ పేరు ఏదైనా, పిలుపు ఏ రకంగా ఉన్న, వారి యెడల కొనసాగే చిన్నచూపు తెలియనిది కాదు. వారి గొప్పతనాన్ని, వారి మనసును, వారి చర్యలను మనకు వివరించి, వారి యెడల సద్భావన తెప్పించారు. సైనికుల అత్యాచారాలకు వ్యతిరేకంగా మణిపూర్ మహిళల నగ్న ప్రదర్శన, హాత్రాస్ ఘటనలపై తనదైన శైలిలో ఏకి పారేసిన గొప్ప రచయిత, కలం నుంచి అక్షరాలను ఏరు కోవటానికి, మదిలో నిలుపుకోవడానికి బృహన్నల పేట మళ్లీమళ్లీ చదవాలి. కాదు కాదు మొదలు పెట్టాలి.


**మాదాసి రామమూర్తి**
**సీనియర్ జర్నలిస్ట్**

## గ్రంథాలయం

జ్ఞాన బండాగారం గ్రంథాలయం
పుస్తకాల నిలయం విజ్ఞాన సంపద
మనిషి వికాసానికి మూల స్తంభాలు
సమాచార కేంద్రం గ్రంథాలయం!!

బంగారు భవిష్యత్తుకు బాటలు
బాలల వినోదాల గ్రంథాలయం
తరతరాల విజ్ఞాన సంపద
మనిషిని మనీషిగా మార్చేది!!

సరస్వతి నిలయం గ్రంథాలయం
భవితకు బాట గ్రంథాలయం



అక్షరాల ఆలయ మది
పుస్తకాల పరిచయం అది!!

విలువలెన్నో నేర్పుతది
విజ్ఞానులను చేస్తది
పాఠకులకు జ్ఞాన సంపద
సమాజ వికాసానికి మూల స్తంభాలు!!

**దేవులపల్లి రమేశ్,**
**సిద్దిపేట, నంగునూర్, చరవాణి 996370129**

## మనశ్శాంతి ఎక్కడ..?

నీ మాటల్లో...
నీ చూపుల్లో...
నీ ప్రవర్తనలో...
నీ నిర్ణయాల్లో...
నీ ఆలోచనల్లో...

అందుకే ఓ మనిషీ..!
లతలా పైకి ఎగబ్రాకె
వారికి చేయూత నివ్వు...
ఎవరినీ అవమానించకు...
అకారణంగా ద్వేషించకు...
అసూయను వెళ్ళగ్రక్కకు...

ఎదిగేవారిని అణగద్రొక్కకు...

అంతా నాదే
అంతా నాకే అంటూ
అతిగా ఆశ పడకు...
అన్యాయంగా అక్రమంగా
అమాయకుల ఆస్తులను
దోచుకోకు...దాచుకోకు...

సిగ్గు లజ్జా
లేకుండా దర్జాగా
అనుభవించకు...
పుచ్చుకోవడమే కాదు
ఇవ్వడం కూడా నేర్చుకో...

ఎంత ఎత్తుకు
ఎదిగినా తృప్తిలేక
పీకలదాకా తిన్నా
కంచంలో మిగిలింది...
కనీసం కాపలా కుక్కకైనా
వీధిలో అరిచే బిక్షగాడికైనా పెట్టక
రేపటి కోసం ఫ్రిడ్జ్ లో దాచుకోకు...

గతంలో జీవించకు...
వర్తమానాన్ని విస్మరించకు...
భవిష్యత్తు గురించి బాధపడకు...

ఊహల్లో విహరించకు...
ఆకాశానికి నిచ్చెన వేయకు..
అనామకుడిగా అస్తమించకు..

అందుకే ఓ మనిషీ..!
మంచిని...ప్రేమను
మానవత్వపు వనంలో
పూలమొక్కల్లా పెంచు...
మంచిని అమృతంలా
అందరికీ పంచు...మౌనంగా
ఈ లోకం నుండి నిష్క్రమించు...
నింగిలో ధృవతారగా నిలిచిపో...
నిత్యం వెన్నెల వెలుగులు విరజిమ్ము.

**"కవి రత్న"**
**"సహస్ర కవి భూషణ్"**
**పోలయ్య కూకట్లపల్లి**
**అత్తాపూర్ హైదరాబాద్**

# ప్రశ్నించే గొంతుకలు కోసేస్తే... వేలకొలదిగా పుట్టుకొస్తాం

**పురుషోత్తం.. మేము కాపాడుకోలేకపోయామని అపరాధ భావం వెంటాడుతూనే ఉంది. నీవు పరిచిన దారిలో నీ అడుగుజాడల్లో తప్పక నడుస్తామని రాజ్యం హింసాత్మక స్వభావాన్ని ఎండగట్టడంలో నీవు ఇచ్చిన స్ఫూర్తితో పని చేయడంతో మరణ అంతర జీవితం రోజురోజుకు పెరుగుతుందని కోరుతూ...**




***ఒక లక్ష్యం అనుకుంటే ఆ లక్ష సాధన చుట్టూ మన కార్యచరణ ఉండాలి అలా జీవించేవారు చాలా తక్కువ మంది ఉంటారు. ఇలా జీవించిన వారిలో ఆచరించి చూపిన వ్యక్తి పురుషోత్తం గారు తన సొంత ఎదుగుదల గురించి ఆలోచించకుండా తాను నమ్మిన సిద్ధాంతం గురించి ఆలోచించినవాడు .ఏ వృత్తిలో ఉన్న ఆ వృత్తికి న్యాయం చేయాలనేవాడు ఉపాధ్యాయుడుగా జర్నలిస్టుగా న్యాయవాదిగా ఎన్ని చేసినా నిజాయితీగా నిబద్ధతుతో నిలబడినవాడు పురుషోత్తం.***

**హక్కుల ఉక్కు పిడికిలి :** పురుషోత్తం మనకు దూరమై 24 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఆయనను గురించి కొన్ని విషయాలు తేసుకోవాల్సిన అవసరం ఉంది. పౌర హక్కుల సంఘం సంస్థపై ఆనాడు తీవ్ర నిర్బంధం కొనసాగుతున్న భయపడక ధైర్యంగా సంస్థ కార్యక్రమాలను క్రియాశీలకంగా నిర్మాణాత్మ కంగా ముందుకు తీసుకు పోతున్న క్రమంలో ప్రభుత్వం పోలీసుల కుట్రలో సర్కారీ అంతకముటాల చేతుల్లో హత్యకు గురైనాడు. రాష్ట్రంలో దళితులపై దాడులు విచ్చలవిడిగా జరుగుతున్న క్రమంలో ఆ దాడులు ఏఏ రూపాలలో జరుగుతున్నావో రాష్ట్రమంతా తిరిగి అధ్యయనం చేసి దళితులపై దాడులు ఆగేది ఎప్పుడు అని పుస్తక రూపంలో తీసుకురావడంలో క్రియాశీలక పాత్ర వహించాడు. 1990 రాష్ట్ర ప్రభుత్వ ఎన్కౌంటర్ పరంపర కొనసాగుతున్నప్పుడు ప్రజా సంఘాలతో బూటకపు ఎన్కౌంటర్ల పోరాట కమిటీని ఏర్పాటు చేసి ఎన్కౌంటర్లన్నీ రాజకీయ హత్యలేనని నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా నడిపించ డంలో పురుషోత్తం చురుకైన పాత్ర వహించారు. పురుషోత్తం ఏది చెప్పాడో అది ఆచరించిన వ్యక్తి తీవ్ర నిర్బంధ కాలంలో ప్రాణానికి భయపడకుండా రాజ్య హింసకు వ్యతిరేకంగా నియమ నిబద్ధతతో పనిచేసిన వ్యక్తి అటువంటి వ్యక్తులు అరుదుగా ఉంటారు. 23 - నవంబర్ - 2000 సంవత్స రంలో సర్కారీ అంతగా మూటల చేతిలో దిల్సిక్నగర్ హైదరా బద్లో పురుషోత్తం ఇంటికి వెళుతున్న క్రమంలో కత్తులతో దాడి చేసి నరికి చంపారు ఆ సంఘటన పౌర హక్కుల ఉద్యమానికి తీరనిలోటుగ మిగిలి పోయింది పురుషోత్తం బ్రతికి ఉన్నంతకాలం అనగారిన ప్రజల దళిత పీడిత ఆదివాసి మహిళల హక్కుల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి. మనం కూడా ఆ స్ఫూర్తితో పని చేసిన నాడే ఆయనకు నిజమైన నివాళులు అర్పించిన వారం అవుతాము. 2000-నవంబరు -23 చరిత్రలో చీకటి రోజు రాజ్యం సంబరం చేసుకున్న రోజు ప్రజల హక్కులకు దిక్కు కోల్పోయిన రోజు కన్నీళ్లు ఒక చేత్తో తుడుచు కుంటూనే ప్రజలు పురుషోత్తమ స్మరించుకున్న రోజు. రాజ్యం తాను చంపిన వాళ్లను స్మరించుకోవడానికి కూడా అవకాశం లేని గొప్ప ప్రజాస్వామ్య దేశం మనది.

రాజ్యం పౌరహక్కుల కోసం పోరాడుతున్న వారిని చంపడానికి హత్యదంతాల పరంపరను మొదట్లో రాజ్యం స్వయంగా కొనసాగించిన తర్వాతి కాలంలో నయీం అంతక ముఠాకు అప్పజెప్పింది .ఈ హంతకు ముఠా పురుషోత్తం అజమాలితో పాటు అనేకమంది ప్రజాసంఘాల నాయకులను కత్తులతో నరికి చంపింది. ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన రాజ్యాంగ బాధ్యత కలిగిన రాజ్యం తానే ఒక హంతక ముఠా మాఫియాగా మారింది. చట్ట బాహ్య అంతక ముఠాలను సృష్టించుకుని ఉద్యమాలను నెత్తురు లో ముంచి ప్రజలను భయాందోళన పాలు చేసే కుట్ర పాలకులకు కొత్తగా ఇప్పుడే నేర్చుకున్న పద్ధతేం కాదు. తెలంగాణ ప్రజలకు ఇవి కొత్త కాదు నిజం నవాబుల రజాకార్లను ఎదిరించి నిలబడిన చరిత్ర తెలంగాణ ప్రజలకు ఉంది. హింసతో, దాడులతో, హత్యలతో, ఉద్యమాలు ఆగిపోయే వైతె 1985లో గోపి రాజన్నను డాక్టర్ రామనాథం లక్ష్మారెడ్డి లను చంపినప్పుడే పౌర హక్కుల ఉద్యమం నిట్టనిలువునా శిలా ప్రతిమల బిగుసుకుపోవాలి. అమరుల శరీరంలో చురకత్తులు దిగినప్పుడే ఏరులై పారిన నెత్తురు ఎంతోమంది చురుకైన యువకులను ఆవహించి నెమ్మదిగా గుండెల్లో గనుభవిం చింది. ఒక్క తెలుగుదేశం హాయంలోనే మూడు వేలకు పైగా నక్సలైట్లు పార్టీ కార్యకర్తలను పూటకపు ఎన్కౌంటర్లో, కాల్చి చంపినప్పుడు చిందించిన రక్తంతో చిత్తడి చిత్తడిగా ఉన్న తెలంగాణ భయానక వాతావరణం అంతట ఆవరించి ఉన్న ప్రజలు భయపడలేదు .ఉద్యమాలు ఆగిపోలేదు విస్తరించాయి. ఆ సందర్భంలోనే పురుషోత్తం 1988లో గాయాల పాలైన పౌర హక్కుల సంఘం లోకి రంగ ప్రవేశం చేశాడు. ఇది ఒక సాహసోపేతమైన ముందడుగు. ప్రకృతి చందమామ, వాతావరణం, దేవుళ్ళు, గూడులు ,బడులు పూలు వనాలు, పళ్ళు ప్రశాంతత అలలు, సెలయేళ్ల వేడుకలు, విజయాల మీద రచనలు చేయాల్సిన, కవులు




రచయితలు తమ రచనలను ఎన్కౌంటర్లు, మిస్సింగులు లాకప్పులు, బుల్లెట్లు ఇనుప బూట్లు నిగాకళ్ల ,రక్తపుటేరుల మీద రాయడానికి తమ చేతి కలలను మళ్లించుకున్నట్లు భద్రమైన సుభద్రమైన జీవన మార్గాలెన్నో వదిలి, బ్రహ్మజెముడులా ముళ్ళకంపలతో నిండిన దారిలోకి ఇష్టపడి మల్లాడు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఐజ మండలం చిన్న తాండ్రపాడు గ్రామంలో 1861 లో జన్మించిన పురుషోత్తం ఈ పరివర్తన చెందుతారని తల్లిదండ్రులు నమ్మిన ఏ శాస్త్రాలు చెప్పలేకపోయాయి. బాల్యంలో పురుషోత్తంకు తల్లిదండ్రులు అంటే అమితమైన ప్రేమ బాగా చదువుకుని ఉద్యోగం చేసి కుటుంబానికి అండగా ఉండాలనుకునేవాడు, అందుకే గద్వాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నప్పుడే స్నేహితులు విప్లవాల రాజకీయాలు మాట్లాడుతుంటే చాలా దూరంగా ఉండేవాడు. కానీ గద్వాలలో చలనంలో ఉన్న భౌతిక పరిస్థితులు తనని ఓ పట్టాన స్థిరంగా ఉండనివ్వలేదు. 1980లో డిగ్రీలో చేరే నాటికి గద్వాల డిగ్రీ కళాశాలలో రాజకీయాలు ఊపొందు కున్నాయి. డిసెంబర్- 4- 1980 ఆర్టీసీ బస్ చార్జీలు తగ్గించాలని విద్యార్థులు ఆందోళన చేస్తుండగా పోలీసుల కాల్పుల్లో పది సంవత్సరాల బాలుడు చనిపోగా చాలామందికి బుల్లెట్ గాయాలు తగిలాయి అది చూసి చలించి పోయాడు ఉన్నచోట నిలవలేకపోయాడు. పోలీస్ స్టేషన్ తగల బెట్టడంలో భాగమయ్యాడు ,పోలీసు రికార్డుల నిప్పు పెట్టారు విద్యార్థులు విప్లవ రాజకీయాలు మాట్లాడుతుంటే తనకు తెలియకుండానే ఇష్టం పెరిగి పోయింది. డిగ్రీ రెండవ సంవత్సరంలో రాడికల్ విద్యార్థి సభ్యుడయ్యాడు అప్పుడే వనపర్తిలో జరిగిన శ్రీశ్రీ సభకు హాజరయ్యాడు అక్కడ నుండి శ్రీశ్రీ రచనలు చదవడం మొదలుపెట్టి ప్రభావితుడైనాడు సెలవుల్లో గ్రామ ప్రచారంలో పాల్గొన్నాడు. ఇక్కడ నుండి తన జీవితం మలుపు తిరిగింది గ్రామాలకు తరలినప్పుడు పేదల కన్నీళ్లు చూశాడు వారి బాధలు, అర్ధనాదాలు విన్నాడు. తన జీవితం వీరి కోసం అంకితం చేయాలనుకుని చదువులు వదలుకొని పూర్తికాల సామాజిక కార్యకర్త అయ్యాడు. 1882-83 శాంతినగర్ ఐజ కేంద్రంగా సెంట్రల్ ఆర్గనైజర్గా పనిచేశాడు .1883 -84లో




డాక్టర్ గా అడవులలోకి ప్రవేశించి కొల్లాపూర్ ప్రాంతంలో గంగన్న పేరుతో 1887 వరకు పనిచేసి అనారోగ్య కారణాలతో అండర్ గ్రౌండ్ నుంచి బయటకు వచ్చిన పురుషోత్తం విద్యా వాలంటరీగా కొద్దిరోజులు పనిచేశాడు.

**ఆంధ్రప్రదేశ్ హక్కుల పౌరహక్కుల సంఘం**

మహబూబ్నగర్ జిల్లా కమిటీలో సభ్యునిగా చేరారు. అతికొద్ది కాలంలోనే జిల్లా కార్యదర్శిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎదిగాడు. ఆ తర్వాత వెనుదిరగకుండా ప్రజల్లో కలిసిపోయాడు సమాజంలోని ప్రతి సమస్యకు పౌర హక్కుల పార్శ్వం ఉంటుందనే, తలచి పౌర హక్కుల దృక్పథానికి ప్రజాపక్ష కోణాన్ని పునర్నిర్వశించి ఉద్యమాల్ని నూతన వరవడిలో కొనసాగించాడు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై అత్యాకాండపై పోరాడాడు. జోగిని వ్యవస్థ రూపుమాపాలని ఉద్యమించాడు వివిధ సమస్యలపై విభిన్న ఐక్య కార్యాచరణ కమిటీలను ఏర్పాటు చేశాడు. ఎన్కౌంటర్ మృతుల శవాల స్వాధీన కమిటీ, ఎస్సీ వర్గీకరణ ఉద్యమ సంఘీభావ కమిటీ, బూటకపు ఎన్కౌంటర్లో వ్యతిరేక కమిటీ, మహిళలపై లైంగిక దాడి వ్యతిరేక కమిటీ ఏర్పాటు చేయడంలో క్రియాశీలకంగా పాల్గొన్నారు.దళితులు అట్టడుగు వర్గాలవారు న్యాయానికి గురైనప్పుడు ధైర్యంగా ఎదుర్కొనేందుకు అండగా నిలిచాడు .ఆధిపత్యం వర్గాల అణిచివేతకు రాజ్యం రక్షణగా ఉండడాన్ని ఎండ కట్టారు అంటరానితనానికి. బీజేపీ అనుసరిస్తున్న మతా రాజకీయాలకు వ్యతిరేకంగా, పాదయాత్రలు సైకిల్ యాత్రలో నిర్వహిస్తూ ఎన్నో గ్రామాలు తిరుగుతూ హొటల లలో రెండు గ్లాసుల పద్ధతిని అడ్డుకున్నాడు. జీవితకాలం రాజహింసకు వ్యతిరేకంగా పోరాటం చేశాడు. పురుషోత్తం చేసిన పోరాట ఫలితంగా ఎన్కౌంటర్ మృతుల శవాలను ప్రభుత్వం కుటుంబీకులకు విధిగా అప్పగిస్తున్నది. శవాలను స్వయంగా పరిశీలించి చిత్రహింసలకు గురయ్యా రనుకుంటే తిరిగి రీ పోస్టుమార్టం చేయాలని హైకోర్టు ఆదేశాలను పొందేవారు. పాలమూరు లేబర్ వలసకు కారణమైన ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఎండకట్టారు. రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని నిక్కచ్చిగా తేల్చిచెప్పాడు. నిజనిర్ధారణ కమిటీలను నివేదికలను ప్రజలకు నివేదించేవాడు. అరెస్టు వార్త తెలియగానే వెంటనే ప్రకటన జారీ చేసేవాడు. కోర్టులో హెబిఎస్ కార్పస్ పిటిషన్లు వేసి ఎంతోమంది ప్రజల ప్రాణాలను జీవితాలను కాపాడాడు. ఈ రకమైన తక్షణ స్పందన లేకపోతే ఎంతోమంది ప్రాణాలు గాలిలో కలిసిపోయేవి.

శ్రీకాకుళం జిల్లా వజ్రపు కొత్తూరు మండలం అప్పనపల్లి గ్రామంలో విప్లవ రచయితల సంఘం సభ్యుడు సినాసి మోహన్ను అక్రమంగా అరెస్టు చేశారని ఆయనను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అప్పనపల్లిలో వ్యవసాయం చేసుకుంటూ రచనలు చేస్తున్న మోహన్ను 20 తేదీన అర్ధరాత్రి ఇంటిపై దాడిచేసి అరెస్టు చేసి తీసుకొని పోయారు. మూడు రోజుల నిర్బంధించి తీవ్ర చిత్రహింసలకు గురిచేశారు. ఆ ప్రాంతంలో జరిగిన కానిస్టేబుల్ హత్యను అంగీకరించాల్సిందిగా హింసించారు. అప్పట్లో అరెస్టు చేయడం అంటేనే ఎన్కౌంటర్ చేస్తారని అర్థం.మోహన్ కూడా ఎన్కౌంటర్ పేరిట చంపే ప్రమాదం ఉందని ఆందోళన పడ్డాడు. ఎంతమంది ప్రాణాలను కాపాడరు. పురుషోత్తం మేము కాపాడుకోలేకపోయామని అపరాధ భావం వెంటాడుతూనే ఉంది. నీవు పరిచిన దారిలో నీ అడుగుజాడల్లో తప్పక నడుస్తామని రాజ్యం హింసాత్మక స్వభావాన్ని ఎండగట్టడంలో నీవు ఇచ్చిన స్ఫూర్తితో పని చేయడంతో మరణాంతర జీవితం రోజురోజుకు పెరుగుతుందని కోరుతూ.. **అమర్ హై పురుషోత్తం**




**సిపిఎల్సీ పౌర హక్కుల సంఘం,**
**పురుషోత్తం యువజన సంఘం, చిన్నతాండ్రపాడు**
**వివిధ ప్రజా సంఘాలు**

# మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో ఎగిరేది కాషాయ జెండా

- మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్
- బూత్ కమిటీలు పటిష్టంగా ఉండాలి
- సీనియర్లకు సముచితస్థానం



**మల్కాజిగిరి,నవంబర్22(జనంసాక్షి)**

పార్టీ మీద నమ్మకం,ప్రజలతో అనుబంధం, పనిచేసే గుణం, సమర్థత ఉన్న వారికే బూత్ కమిటీ బాధ్యతలు అప్పగించాలని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పేర్కొన్నారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా-సంస్థాగత ఎన్నికల ప్రక్రియ, సభ్యత్వ నమోదు, వర్క్ షాప్ మల్కాజిగిరిలోని పద్మావతి ఫంక్షన్ హాల్‌లో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ ఈటల రాజేందర్, తల్లోజు ఆచారి, ఎన్ వివిఎస్ఎస్ ప్రభాకర్, మాజీ ఎమ్మెల్సీ జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ, వర్క్ షాపులు మొక్కుబడిగా చేయవద్దు. ప్రజాప్రతినిధి కావాలి అనుకొనేవారే సమావేశాలకు రాకపోతే ఎలా అని సమావేశానికి రాని నాయకులనుదేశించి మండిపడ్డారు. రాజకీయ నాయకుడికి పని గంటలు ఉండవు, 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలి. మీ భాగస్వామ్యం లేకపోతే పార్టీ ముందుకు పోదని కార్యకర్తల నిర్దేశించి మాట్లాడారు. స్థానికబలం లేకపోతే పార్టీ గెలవదు. పార్లమెంట్ ఎన్నికలు దేశరక్షణ, అభివృద్ధి మీద ఆధారపడి జరుగుతాయి. కానీ స్థానిక సంస్థల ఎన్నికలు గెలవాలంటే బూతు కమిటీలు పటిష్టంగా ఉండాలని అన్నారు. పార్టీ మీద కమిట్మెంట్, ప్రజలతో సంబంధం, పనిచేసే గుణం, సమర్థత ఉన్నవారికే బూతు కమిటీ భాధ్యతలు ఇవ్వాలని, మండల, డివిజన్ అధ్యక్షులుగా పార్టీకి పూర్తి సమయం కేటాయించే వారికే ఇవ్వాలని సూచించారు. పాతనాయకులకు, సీనియర్లకు సముచిత స్థానం ఇవ్వాలని, తప్పకుండా ప్రతి కార్యక్రమంలో భాగస్వామ్యం కలిపించాలని తెలిపారు. మల్కాజిగిరి పార్లమెంట్ లో 3.65 లక్షల సభ్యత్వం అయ్యింది, కానీ చాలా ప్రాంతాల్లో సభ్యత్వం అనుకున్న స్థాయిలో జరగలేదు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో ఎగిరేది కషాయజెండా మాత్రమే. కాంగ్రెస్, బిఆరెస్, ఎంఐఎంతో పొత్తు ఉండదు. మనం సొంతంగా ఎదగాలని ఉన్నారు.ప్రాంతీయ పార్టీల్లో నాయకుడు ఖతం అయితే పార్టీ ఖతం అవుతుంది కానీ జాతీయ పార్టీలలో పార్టీ ఫస్ట్ అనే విధానం ఉంటుంది. పార్టీ బలంగా ఉంటే డబ్బులు, లిక్కర్ పనిచేయదు. ఎంపీగా గెలిచిన రోజునుండి నేను మీ వెంటనే ఉంటున్నా పార్టీ బలం పెరగాలనే నేను ఇదంతా చేస్తున్న స్కాములు లేని పాలన కావాలంటే బీజేపీతోనే సాధ్యమని అన్నారు. ఒక్కసారి అధికారం ఇవ్వాలని ప్రజలు భావిస్తున్నారు. దానిని మనం అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి, గిరివర్ధన్ రెడ్డి, మీసాల చంద్రయ్య, భాను ప్రకాష్, సూర్య రావు, వీకే మహేష్, వాసంశెట్టి శ్రీనివాస్, నరహరి తేజ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య-భోజనం అందించాలి

### ప్రభుత్వ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన రంగారెడ్డి జిల్లా సిఈఓ కృష్ణారెడ్డి

**తలకొండపల్లి నవంబర్ 22(జనంసాక్షి):**

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భోజనం అందించాలని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని రంగారెడ్డి జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి హెచ్చరించారు. తలకొండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కృష్ణారెడ్డి ఆకస్మిక తనిఖీ చేసారు. పాఠశాలలలో విద్యా బోధన, మద్యాహ్న భోజన నాణ్యతతో పాటు పాఠశాలలు పచ్చని ప్రకృతిలా ఉండేలా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించేటట్లు చూడాలని తెలిపారు. విద్యార్థులు భోజనానికి ముందు చేతులు సబ్బుతో శుభ్రపరచుకోవాలని సూచిస్తూ..ఉపాద్యాయులు ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధనా ఉండాలన్నారు. విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నదని, అందుకు తగిన విధంగా విద్యా ఫలితాలు ఉండాలన్నారు. అనంతరం తరగతి గదులను పరిశీలించి డిజిటల్ బోధనపై విద్యార్థులకు తెలియజేశారు. జడ్పీ సీఈఓ వెంట ఎంపీడీవో శ్రీకాంత్, మండల విద్యాధికారి కే.చాంప్లా నాయక్, ఎంపీఓ రఘు, పంచాయతీ కార్యదర్శి జీ.సత్యం, ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ లక్ష్మీ, ఉపాద్యాయులు ఉన్నారు.

# శేరిలింగంపల్లి అభివృద్ధికి ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది



## ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, నవంబర్ 22 (జనంసాక్షి) :**

తెలంగాణ రాష్ట్రం తోపాటు శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం ఎంతో నిబద్ధతతో ముందుకు సాగుతుందని, ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనులే ఇందుకు నిదర్శనమని శేరిలింగంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు మియాపూర్ డివిజన్ బొల్లారం ప్రధాన రహదారి నుండి మక్త మెహబూబ్ పెట్ విలేజ్ వరకు 85 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో చేపట్టనున్న సిసి రోడ్ల విస్తరణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్క ప్రణాళికతో గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని, శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుంటానన్నారు. మియాపూర్ డివిజన్ పరిధి బొల్లారం ప్రధాన రహదారి నుండి బికె ఎంక్లేవ్, రెడ్డి కాలనీ, ప్రజా షెల్టర్ నుండి మక్త మహబూబ్పేట్ విలేజ్ వరకు లింకు రోడ్డును ఏర్పాటు చేయనుండడం ఎంతో హర్షణీయమన్నారు. ఈ క్రమంలో మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా అహర్నిశలు కృషి చేస్తామని ఆయన ధీమాను వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమ ప్రధాన ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం వేలకోట్ల రూపాయలను వెచ్చించి రాష్ట్ర అభివృద్ధికి శ్రీకారం చుడుతుందని, భారతదేశంలో మరే రాష్ట్రం చేపట్టాలని అభివృద్ధి పనులను తెలంగాణ రాష్ట్రం చేపడుతుండడం గర్వించదగ్గ విషయం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ముందు చూపు ఉన్న మనిషి అని, ఆయనను మనిషి అని అనడం కంటే గొప్ప రాజనీతిజ్ఞుడు, ఒక వ్యవస్థగా అభివర్ణించవచ్చని అరికపూడి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీవాసులు అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అంకిత భావంతో సేవలందించాలి

- శిక్షణను పూర్తి చేసుకున్న 149 మంది ఎస్సీటీపీసి కానిస్టేబుళ్ళు
- చట్టాన్ని ఉల్లంఘించకుండా రాజ్యాంగ ధర్మాన్ని పాటిస్తూ విధులను నిర్వర్తించాలి
- జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి



**మెదక్ బ్యూరో, నవంబర్ 22 (జనం సాక్షి):**

ప్రజలకు అంకితభావంతో సేవలు అందించాలని చట్టాన్ని ఉల్లంఘించకుండా రాజ్యాంగ ధర్మాన్ని పాటిస్తూ విధులను నిర్వహించాలని జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. జిల్లా నుండి పోలీస్ శాఖకు ఎంపికైన 149 మంది ఇందులో 52 మంది సివిల్ కానిస్టేబుళ్ల, 26 మంది సివిల్ మహిళా కానిస్టేబుళ్లు, 56 మంది సాయుధ ధళ కానిస్టేబుళ్లు, 15 మంది సాయుధ ధళ మహిళా కానిస్టేబుళ్లు, వివిద పోలీస్ శిక్షణ కేంద్రాలకు శిక్షణకు వెళ్ళి 9 నెలల కఠినమైన పోలీస్ శిక్షణ పూర్తి చేసుకుని శుక్రవారం జిల్లాకు రావడం జరిగిందని ఎస్పీ తెలిపారు. సమాజానికి అత్యున్నతమైన సేవలు అందించే అవకాశం ఉన్న పోలీస్ శాఖలో చేరి శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు ఈ రోజు నుండి పోలీస్ శాఖలో పూర్తి భాధ్యతలు నిర్వహించేందుకు నియమించబడ్డారని అన్నారు. అప్పగించిన భాధ్యతలు సక్రమంగా సద్వినియోగం చేసుకొవాలని సూచించారు. ప్రధానంగా ప్రజల రక్షణ మన భాధ్యత అని, వారి హక్కులను, ఆత్మగౌరవం భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా పోలీస్ ఉద్యోగంలో క్రమశిక్షణ అనేది చాల ముఖ్యమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. నిత్యం పని వత్తిడి, ప్రతికూల పరిస్థితులలో భాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది కాబట్టి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఫిట్నెస్ చాల ముఖ్యమని అన్నారు. అదే విధంగా అవినీతి ఆరోపణలు లేకుండా, ప్రలోభాలకు గురికాకుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తే ప్రజలు అదరిస్తారని అన్నారు. పోలీసు శాఖలో ఉద్యోగం అంటేనే ఎన్నో సవాళ్ళతో కూడుకున్న ఉద్యోగం అని, శారీకంగా, మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే ఎలాంటి సవాల్లనైనా ఎదుర్కొనగలం అన్నారు. ఈ ట్రైనింగ్ అనంతరం కూడా రోజు వ్యాయామం చేసి ఫిట్‌గా ఉండాలన్నారు. పోలీసు శాఖ అంటేనే క్రమ శిక్షణకు మారుపేరు అని, అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని ట్రైనీ కానిస్టేబుల్స్‌కు సూచించారు. పట్టుదలతో శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు అంకిత భావంతో సేవలు అందిస్తూ వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎస్. మహేందర్, సాయుధ ధళ డిఎస్పీ రంగ నాయక్, ఏఓ మణి సూపరింటెండెంట్ వలియా నాయక్, ఆర్ఐ. శైలేందర్, అల్తాఫ్, ఆర్ఎస్ఐలు నరేష్, మహిపాల్, మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే సర్వే ముఖ్య ఉద్దేశం

## మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



**హైదరాబాద్ సిటీ, నవంబర్ 22(జనంసాక్షి):**

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చడమే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రధాన ఉద్దేశమని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు ఈ సర్వే దోహదపడుతుందని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌తో, కాచిగూడ చెప్పల్ బజార్ కాలనీ,జూబ్లీహిల్స్ లోని శ్రీరామ్ నగర్ బస్తీ, బోలె నగర్ లో సమగ్ర ఇంటింటి సర్వే నిర్వహణను సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ, ఉపాధి,కుల వివరాల సేకరణకై చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియను పరిశీలించారు. సర్వే ప్రక్రియను ప్రతి డివిజన్ లో క్షేత్రస్థాయిలో స్వయంగా తిరిగి పరిశీలించడంతో పాటు సర్వే ఎందుకు చేస్తున్నామన్న విషయాన్ని ప్రజలకు వివరిస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ బాగా స్పందిస్తున్నారని, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వివరాలు అందిస్తున్నారని తెలిపారు.సర్వేపై ఎలాంటి తప్పుడు ప్రచారాలనుప్రజలు నమ్మవద్దని, సర్వేకు వచ్చిన ఎన్యుమరేటర్లకు సరియైన వివరాలు అందించి సహకరించాలని ఆమె ప్రజలను కోరారు. వివరాలన్ని గోప్యంగా ఉంచడం జరుగుతుందని మేయర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రవి కిరణ్, డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్, మెడికల్ ఆఫీసర్ వెంకటరమణ, ఏఎం హెచ్ ఓ డా హేమలత, డిసి ప్రశాంతి, ఈ ఈ వెంకటేశ్వర్లు ,సూపర్వైజర్ లావాణ్య, ఎన్యుమరేటర్లు చంద్రకళ, ధనలక్ష్మి, ఇతర ప్రజాప్రతినిధులు, ఆయా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలను అరికట్టడంలో సిసి కెమెరాలు కీలకం



## ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య

**ఎల్బీనగర్, నవంబర్ 21 (జనం సాక్షి)**

నేరాలను అరికట్టడంలో సిసి కెమెరాలు దోహదం చేస్తాయని ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య అన్నారు. గురువారం రాత్రి నాగోల్ డివిజన్ పరిధిలోని మధుర నగర్‌లో రూ.లక్ష 60వేల వ్యయంతో ఏర్పాటు చేసిన నూతన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఏసీపీ కృష్ణయ్య హాజరై నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎసిపి కృష్ణయ్య మాట్లాడుతూ నేరాలను అరికట్టడానికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని సూచించారు. ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంత ఉందన్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీస్ సిబ్బందితో సమానమని అన్నారు. దొంగతనాలు, చైన్‌స్నాచింగ్, ఇతర నేరాలను అరికట్టడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. కార్యాలయాలు, వీధులలో కాకుండా ప్రతి ఇంట్లోనూ వ్యక్తిగతంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేరాల నియంత్రణకు సహకరించాలని కోరారు. యువత అసాంఘిక కార్యాకలాపాలకు దూరంగా ఉండాలని, గంజాయికి అలవాటు పడి బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని అన్నారు. నా నుండి ఎలాంటి సహాయ సహకారాలు కావాలి అన్న నా వంతు కృషి నేను చేస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ సూర్య నాయక్ ఎస్సై శివ నాగప్రసాద్, కాలనీ ప్రెసిడెంట్ ధనరెడ్డి, సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, కాలనీ సభ్యులు మనిదీప్, సూర్య ప్రకాష్, సాయికిరణ్, వెంకటేష్, అరుణ్ యాదవ్, కార్తీక్ ,సురేష్, నాయకులు, దప్పు రాజు, పాల్వాయి సంజీవ రెడ్డి, రావుల శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, రాధిక, సంతు, శివ తదితరులుపాల్గొన్నారు.



## బైపాస్ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ పట్టణంలోని 31 వ వార్డు వీరన్న పేటలో నూతనంగా నిర్మిస్తున్న బైపాస్ రోడ్డు పనులను శుక్రవారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. కాలనీ వాసులు బైపాస్ లో అండర్ పాస్ రోడ్డు కావాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆయన ఆర్ బి అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని సూచించారు. బైపాస్ రోడ్డులో అనుకూలమైన ప్రాంతంలో అండర్ పాస్ రోడ్డు ఏర్పాటు చేసేవిధంగా ఆర్బి మంత్రి దృష్టికి, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి, అధికారులతో మాట్లాడి ప్రజలకు ఎలటి ఇబ్బంది లేకుండా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఒకవైపు పట్టణం మరోవైపు స్మశాన వాటికతో పాటుగా, డంపింగ్ యార్డు కూడా ఉందని, సుమారు100 కుటుంబాలు సైతం జీవనం సాగిస్తున్నారని, కాబట్టి అండర్ పాస్ రోడ్డు లేకపోతే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని, వీలైనంత త్వరగా ఈ సమస్య కు పరిష్కారం చూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కాలనీ లో ఉన్న పలు సమస్యలు ఇప్పుడే నా దృష్టికి వచ్చాయని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, 31వ వార్డు కౌన్సిలర్ మోసిన్, ఖాజ పాష, రహేమాన్, షాఫైసల్, సాదతుల్లా, లీడర్ రఘు, తదితరులు పాల్గొన్నారు.



## సంచార ముస్లీం తెగలను ఎస్టీల్లో చేర్చాలి

### బీసీ కమీషన్‌కు నివేదించిన ఆల్ మేవా

**వనపర్తి, నవంబర్ 22 (జనంసాక్షి):**

ముస్లీంలలో ఉన్న 50 ఉప కులాల్లో 30 సంచార జాతులున్నాయని వాటిని ఎస్టీ జాబితాలోను మిగతా 20 తెగలను బీసీల్లో చేర్చాలని ఆల్ మైనార్టీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ (ఆల్ మేవా) రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుసేన్ బీసీ కమీషన్ చైర్మెన్ జి.నిరంజన్ బృందానికి కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఉమ్మడి జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యములో శుక్రవారం మహబూబ్ నగర్ కలెక్టర్ కార్యాలయంలో బీసీ కమిషన్ చైర్మన్ ,సభ్యుల నిర్వహించిన బహిరంగ విచారణలో ఆల్ మే వా పక్షాన వెనుకబడిన ముస్లింల స్థితిగతులపై సమగ్ర వివరాలతో కూడిన విజ్ఞాపన పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ముస్లీం సంచార జాతుల ఫోటోలను కమీషన్ కు సమర్పించారు. 20 వరకున్న వెనుక బడిన తెగలకు బీసీ హెూదా కల్పిస్తూ ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లను 4 శాతము నుంచి 15 శాతానికి పెంచాలని, బీసీ- ఏ,బీసీ-బీఏ గ్రూప్‌లో ఉన్న ముస్లిం వర్గాలకు దళిత హెూదా కల్పించాలని, అన్ని వర్గాలకు ఓబీసీ స్టేటస్ ఇవ్వాలని కోరారు.ఈ మేరకు ఆల్ మేవా రాష్ట్ర అద్యక్షుడు షేక్ ఫరూక్ హుసేన్ ముస్లీంల స్థితిగతులను వివరిస్తూ ప్రసంగించగా రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ మహ్మద్ ఒబేదుల్లా కొత్వాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆల్ మేవా రాష్ట్ర ప్రధాన కార్య దర్శి డాక్టర్ సయ్యద్ అబ్దుల్ వహీద్ షాహ్ ఖాద్రి ,జిల్లా అధ్యక్షుడు ఎండీ. అయ్యుబ్, జిల్లా కార్యదర్శి సిరాజ ఖాన్, సయ్యద్ ఖాజా నిజాముద్దీన్, యూసఫ్ బిన్ నసర్ ఉన్నారు.

# ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథంతో ముందుకెళ్లాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ బ్యూరో, నవంబర్ 22 (జనం సాక్షి):**

ప్రతి విద్యార్థికి శాస్త్రీయ వైఖరిని పెంపొందించే విధంగా గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమం పై సంబంధిత ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథంతో ముందుకు పోవాలని, గ్రౌండ్ బేస్ లెర్నింగ్ విద్య పునాది గట్టిగా ఉంటే ముందు స్థాయి తరగతులలో ఉద్యోగార్ధనలో సమర్థురాలుగా వారి ఎంచుకున్న రంగంలో నిష్ణాతులవుతారన్నారు. ప్రతి టీచరు క్రియేటివ్‌గా ఆలోచించి పిల్లలకు వివిధ సబ్జెక్టులలో నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దే దృడ సంకల్పంతో ప్రతి ఉపాధ్యాయుడు అంకుటిత దీక్షతో పనిచేయాలని చెప్పారు. ఇందుకోసం గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమం ముందుకు తీసుకు వచ్చామని ఈరోజు ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాల స్థాయిలో పాఠ్యాంశం యొక్క సారాంశం ను అర్థమయ్యే రీతిలో బట్టి యుజన్లో కాకుండా శాస్త్రవేత్తలు కనుగొన్న సూత్రాలను ఉద్దేశించి గ్రౌండ్ లెవెల్ లో వారితో చేయించాలన్నారు. తద్వారా విద్యార్థినీ విద్యార్థులు అర్థం చేసుకుని రాబోవు రోజుల్లో శాస్త్రీయ దృక్పథం కలిగిన , విజ్ఞానం విద్యార్థులుగా తయారవుతారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు మార్కులతోనే సరిపెట్టుకోకుండా నైపుణ్యాలతో కలిగిన విద్యను అందించాలని చెప్పారు గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమాన్ని 20 అంశాలతో రూపొందించామని చెప్పారు. అనేక అంశాలు విద్యార్థి భవిష్యత్తును నిర్ణయిస్తాయి. ఇది విద్య, పుస్తకాలు మరియు పాఠ్యాంశాల గురించి మాత్రమే కాదు. కానీ, విద్య యొక్క వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలో అనేక అంశాలు పరిగణలోకి వస్తాయని చెప్పారు. సైద్ధాంతిక మరియు పాఠ్యాంశాల ఆధారిత విద్య కాకుండా, అనేక అంశాలు విద్యార్థి మొత్తం వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేయడంలో సహాయపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎంఈఓ సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లా డీఈవోగా ఏ.రమేష్ కుమార్



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, నవంబర్ 22(జనంసాక్షి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న రమేష్ కుమార్ ను నాగర్ కర్నూల్ జిల్లా డీఈవోగా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల డైరెక్టర్ వెంకట నరసింహారెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. రమేష్ కుమార్‌ను నాగర్ కర్నూల్ జిల్లా డీఈవోగా పదవీబాధ్యతలు చేపట్టాలని ఉత్తర్వుల్లో నరసింహారెడ్డి ఆదేశించారు.నాగర్ కర్నూల్ జిల్లా డీఈవోగా ప్రస్తుతం పనిచేస్తున్న డాక్టర్ యం గోవిందరాజులును నారాయణపేట డీఈవోగా బదిలీ చేస్తూ గద్వాల జిల్లాకు అదనపు బాధ్యతలను అప్పగిస్తూ పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఉత్తర్వులు జారీ చేశారు. నాగర్ కర్నూల్ డీఈఓ గోవిందరాజులు ఫిబ్రవరి 6వ తేదీ 2019 నాటినుండి సుదీర్ఘంగా జిల్లాలో సేవలందించారు.

## ఖబరస్తాన్ దురాక్రమణ దారులను శిక్షించాలి

**వనపర్తి నవంబర్ 22 (జనంసాక్షి)**

ఆత్మకూరు నడిబొడ్డున గల ఖబరస్తాన్ ను అక్రమంగా ఆక్రమించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలు ప్రజా సంఘాల నేతలు శుక్రవారం వనపర్తి ఆర్డీఓ సుబ్రమణ్యంకు ఫిర్యాదు చేశారు.ఆత్మకూరు మున్సిపల్ చైర్మెన్ వైస్ చైర్మెన్ కమీషనర్ లు దురాక్రమణదారులతో కుమ్మక్కై ముస్లీం స్మశాన వాటికలో ఖబరస్తాన్ లో సీసీ రోడ్లు వేశారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.రియల్ ఎస్టేట్ వ్యాపారులతో లాలూచీ పడి ఖబరస్తాన్‌లో వెంచర్ వేయడానికి సహకరించారని తెలిపారు. ముస్లీం స్మశాన వాటికలో అక్రమంగా వేసిన సీసీ రోడ్లు, వెంచర్ల గురించి పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ కేవలం ఎఫ్ఐఆర్ నమోదు చేసి చేతులు దులుపుకున్నారని, ఇప్పటికీ ఆ కేసును దర్యాప్తు చేయడం లేదని పేర్కొన్నారు. ఖబరస్తాన్ ను ధ్వంసం చేసిన జేసీబీని స్వాధీనం చేసుకొని ఆక్రమణ దారులను అరెస్టు చేసే విధంగా పోలీసు అధికారులకు సిఫార్సు చేయాలని అ ఫిర్యాదులో పేర్కొన్నారు జిల్లా పలు గ్రామాల్లో వక్ఫ్ భూములు స్థిరాస్తులు ఆక్రమణకు గురయ్యాయని వాటిపై విచారణ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మహ్మద్ జబ్బార్, తెలంగాణ జన సమితి జిల్లా అద్యక్షుడు ఎండి ఖాదర్ పాషా, మహమ్మద్ గయాసుద్దీన్, శ్రీనివాసులు,చాంద్ భాషా తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
23 నవంబర్ 2024

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

పాఠశాలలు, వసతి గృహాలలో విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యతతో కూడిన రుచికరమైన అల్పాహారం, భోజనాన్ని అందించాలని లేకపోతే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శుక్రవారం ఆమె జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్దగల కస్తూర్బా పాఠశాల, బాలికల గురుకుల పాఠశాలతో పాటు సింగారం మలుపుదారిలోని దామరగిద్ద బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో వసతి గృహాలకు సరఫరా చేసే బియ్యాన్ని పరిశీలించి, బాగా లేకపోతే తిరిగి పంపిం చాలని సూచించారు. అల్పా హారం మధ్యాహ్న, రాత్రి భోజ నానికి తీసుకువచ్చే గుడ్లు, కూరగాయలు, ఇతర నిత్యా వసర సరుకుల నాణ్యతను ఒకటికి రెండుసార్లు పరిశీ లించిన తర్వాతే వాటిని వంటకు వినియోగించాలని తెలిపారు. వసతి గృహాలలో మెస్ కమిటీ సభ్యులు, ఉపా ధ్యాయులు, కేర్ టేకర్లు అల్పాహారం, భోజనాన్ని ముందుగా రుచి చూసిన తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని చెప్పారు. ఇకపై ప్రతి పాఠశాల, వసతి గృహాలలో అల్పాహారం, భోజనం, పాలు, పండ్లను పరిశీలించేందుకు అక్కడి స్టాఫ్‌ను నియమించి, పూర్తి బాధ్యతను వారికి అప్పగిం చాలన్నారు. ఇప్పటినుంచి ఉపాధ్యాయుల పేర్లతో కూడిన డ్యూటీ చార్ట్‌ను తయారుచేసి, మెను బోర్డు మాదిరిగా పాఠశాలలు, వస తిగృహాలలో డ్యూటీ చార్ట్ ను ఏర్పాటుచేసి ఏ రోజుకారోజు పర్యవేక్షించా లన్నారు. అలాగే వంట ఏజెన్సీ నిర్వాకులు సైతం పరిశుభ్రతను పాటించాల న్నారు. కస్తూర్బా పాఠశాలలో కలెక్టర్ కొద్దిగా అన్నం తిని నాణ్యతను స్వయంగా పరిశీ లించారు. గురుకుల పాఠశాల లో ఆర్వో ప్లాంట్ ను ఎందుకు ఏర్పాటు చేయలేదని అక్కడి ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ను ప్రశ్నిం చారు. ఎమ్మెల్యే నిధులతో ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రిన్సిపల్ కలెక్టర్‌కు తెలిపారు. మెస్‌లో భోజ నం చేస్తున్న విద్యార్థులతో మధ్యాహ్న భోజనం ఎలా ఉందని కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. సింగారం వద్ద గల బాలుర వసతి గృహాన్ని పరిశీ లించిన కలెక్టర్ అక్కడ కూడా డ్యూటీ చార్ట్ ను ఏర్పాటుచేసి ఏ రోజు ఏ ఏ టీచర్ అల్పా హారం, భోజనాన్ని పరిశీలిస్తారని విషయాన్ని తెలుపుతూ డ్యూటీ చార్ట్‌ను పెట్టి, రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. ఉదయం వచ్చే పాల నుంచి మొదలుకొని రాత్రి భోజనం వరకు ఎవరెవరు భోజనాన్ని పరిశీలిస్తు న్నారనే విషయాన్ని ముందు గానే తెలపాలని చెప్పారు. మాగనూర్ లాంటి ఘటన పున రావృతం కాకుండా ప్రతి ఒక్కరు ప్రత్యేక శ్రద్ధతో పనిచే యాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిసిడిఓ పద్మ నలిని, వసతి గృహాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# మాగనూర్ పాఠశాలలో దిద్దుబాటు చర్యలు

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్



### ఇంచార్జి హెచ్ఎంగా కళావతి

**మాగనూర్ నవంబర్ 22 (జనం సాక్షి):**

మాగనూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా ఫుడ్ పాయిజన్‌తో అట్టుడికిన ఘటన నుంచి ప్రజా ప్రతినిధులు,అధికారులు తేరుకుని దిద్దుబాటు చర్యలు చేపట్టారు. ఈ సంఘటనలో డిఈఓ, ఎంఈఓ, ఎచ్ఎంలను బాధ్యులు చేసి సస్పెన్షన్ చేశారు. శుక్రవారం ఉన్నత అధికారుల సమక్షంలో విచారణ జరుగుతోంది. అందులో భాగంగానే మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, నారాయణపేట జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ బెన్ షాలం, పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో భోజనం ఎలా ఉంటుంది రోజు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని బియ్యాన్ని, వంట సామాగ్రిని తనిఖీ చేసి, అధికారులతో చర్చించారు. పాత బియ్యం తరలించి కొత్త బియ్యాన్ని తెప్పించారు. ఈ నిర్లక్ష్యానికి బాధ్యులు ఎవరైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. దీనిపై కొంతమంది తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు ధైర్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో రహ్మతుద్దీన్, ఫుడ్ ఇన్స్పెక్టర్ నిలిమా, ఆర్ఐ శ్రీశైలం, పంచాయతి కార్యదర్శి తిమ్మప్ప, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్ నాయకులు చంద్రకాంత్ గౌడ్, వాకిటి శ్రీనివాస్, దండు ఆనంద్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు,



# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో నవంబర్ 22 (జనంసాక్షి)**

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం వెల్టురులోని జ్యోతిభా పులే రెసిడెన్షియల్ పాఠశాల, కొత్తకోట మండలం అమడబాకుల జూనియర్ కళాశాల వసతి గృహాన్ని కలక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహాల్లో ఆహార పదార్థాల నాణ్యత, వాటి గడువు తేది పరిశీలించడంతో పాటు స్టాక్ రిజిస్టరును పరిశీలించారు. ఆహార పదార్థాలు వచ్చినప్పుడు అవి ఎన్ని వచ్చాయి, వాటి నాణ్యత ఎలా ఉంది అనేది విద్యార్థుల కమిటీ ద్వారా పరిశీలన జరిపి రిజిస్టరులో వారి సంతకం తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు ఏమైనా ఉన్నాయా, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని ఆరా తీశారు.

# రేపటి తరానికి విద్యార్థులే శాస్త్రవేత్తలు







## కలెక్టర్ క్రాంతి వల్లూరి

**సంగారెడ్డిప్రతినిధి, నవంబర్ 22(జనంసాక్షి):**

పాఠశాల విద్యాశాఖ సంగారెడ్డి ఆధ్వర్యంలో మూడు రోజుల జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన, జిల్లా స్థాయి ఇన్స్ పైర్ అవార్డుల ప్రదర్శన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులందరూ కూడా సైన్స్ గణిత శాస్త్రాలను ఇష్టపడి చదవాలని వాటికి పట్టి పట్టకూడదని మార్కుల కోసం కాకుండా జ్ఞానం కోసం చదవాలని అదే ముందు ముందు మనకు ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని తెలియజేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ..ఈ సంవత్సరం జరగబోయే వైజ్ఞానిక ప్రదర్శనకు సంబంధించి 11 కమిటీలను నియమించడం జరిగినదని ఈ సంవత్సరం అన్ని యాజమాన్యాల పాఠశాలలు కలిపి సుమారు 850వరకు ఎక్స్ బిట్స్ ప్రదర్శనకు వచ్చా యని మరియు ఇన్స్పైర్ కు సంబంధించి 95 ఎగ్జిబిట్స్ వచ్చాయని ఇందులో నుండి అత్యుత్తమంగా ఉన్నటువంటి 30 ప్రదర్శనలు రాష్ట్రస్థాయికి ఎంపిక చేయబడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యస్ .వెంకటేశ్వర్లు, సంగారెడ్డి మహిళా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ శాంతి కుమారి, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ సభ్యుడు సుబ్రతో, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి,నోడల్ అధికారి లింభాజీ, సంగారెడ్డి మండల విద్యాధికారి విద్యాసాగర్, కోహిర్ మండల విద్యాధికారి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ జాకీర్ హుస్సేన్, కో కన్వీనర్ భాస్కర్, స్థానిక సెయింట్ ఆంథోని విద్యాసంస్థల కరస్పాండెంట్ సాల్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

# అభివృద్ధి నిధులపై దృష్టి సారించండి

## రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్‌ను కలిసిన మున్సిపల్ చైర్మన్

**పెబ్బేరు నవంబర్ 22 (జనం సాక్షి)**

పెబ్బేరు పట్టణ అభివృద్ధి నిధులపై ప్రత్యేక దృష్టి సారించాలని పెబ్బేరు మున్సిపల్ చైర్-పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ శుక్రవారం కమిషనర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు కమిషనర్ ఆఫ్ కమర్షియల్ టాక్సెస్ అధికారిని శ్రీ టీ.కే శ్రీదేవిని హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు ఉన్నాయని, త్వరగా తిను పూర్తి చేస్తే ప్రజల్లో గుర్తిండి పోతామన్నారు. నిధులు లేక పట్టణాభివృద్ధికి కొంత ఆటంకం ఏర్పడిందని గుర్తు చేశారు. దీంతో తప్పకుండా నిధులు అందుకు కావలసిన విధివిధానాలపై



ప్రభుత్వం తరపున తమ కృషి ఉంటుందని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ టికే శ్రీదేవి హామీ ఇచ్చినట్లు తెలిపారు సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా సంబంధిత అధికారులను సంప్రదించి పట్టణ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.



# రైతుల కోసం పోరాడుతాం.. వారికి అండగా నిలుస్తాం

- ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం
- రైతు సంఘం జీపు యాత్రలో జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్. అల్వాల్ రెడ్డి

**బాలానగర్ నవంబర్ 22 (జనం సాక్షి)**

ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును తాము ఏకపక్షంగా వ్యతిరేకిస్తున్నామని, రైతు సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని, ఎల్లవేళలా రైతులకు అండగా ఉంటామని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్. అల్వాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం నుండి జడ్చర్ల నియోజకవర్గం వ్యాప్తంగా రైతుల హక్కుల కోసం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో బాలానగర్ మండలంలో శుక్రవారం జీపు యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రాజకీయ నాయకుడు రైతులను పొగడడం అనవాయితీగా మారిందని, 70% రైతులు ఉండడమే దానికి కారణమన్నారు. రైతే రాజు అని, దేశానికి అన్నం పెట్టేవాడు రైతు అని, రైతులేని రాజ్యం లేదని అన్నారు. రైతులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, రైతులు జీతభత్యాలు లేకుండా బతుకుతున్నారని గుర్తు చేశారు. బ్యాంకులు ఇచ్చే అప్పు కేవలం నాలుగు ఎకరాలకు మాత్రమే పెట్టుబడి రుణంగా ఇస్తారని, ఐదవ ఎకరానికి ఇవ్వరని, దీంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతుకు పెట్టుబడి రుణము ఇంటి అవసరాలకు వాడుకొని, వ్యవసాయానికి మాత్రం ప్రైవేటు వ్యక్తులపై ఆధారపడి మూడు రూపాయల వడ్డీకి అప్పు తెచ్చి వ్యవసాయం చేస్తారని పేర్కొన్నారు. రైతు పంట దెబ్బ తింటే రెండవసారి బ్యాంకులు అప్పు ఇవ్వకపోవడంతో ప్రైవేట్ వ్యక్తులను మళ్ళీ ఆశ్రయించాల్సిన పరిస్థితి దాపురిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు రైతులను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని, న్యాయం చేయడానికి ఎవరు ముందుకు రావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు తాము అండగా ఉండేందుకే ఇలాంటి జీపు యాత్ర కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమం కోసం రైతు అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# తూప్రాన్ మున్సిపల్ అభివృద్ధి పనులకు తీర్మానం

**తూప్రాన్ నవంబర్ 22( జనం సాక్షి):**

తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులకు మున్సిపల్ సర్వ సభ్య సమావేశం ఏకగ్రీవ తీర్మానం తెలిపినట్లు తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ తెలిపారు. రెండవ వాటిలో స్మశాన నికి గేటు నిర్మించడానికి మృతి కాల్వలపై సిమెంట్ పలకలు వేయడానికి పాత గ్రామపంచాయతీ వాన పక్కన సిమెంట్ రోడ్డు వేయడానికి పట్టణంలోని అన్ని వాటర్ ట్యాంకులకు 11 మీటర్లు ఏర్పాటు చేయుటకు తీర్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ గణేష్ రెడ్డి, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# పోలీసుల కీర్తి ప్రతిష్టలు పెంచే రీతిలో ప్రజాసేవకు అంకితం కావాలి



## ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

శాంతి భద్రత లను పరిరక్షిస్తూ పోలీసుల కీర్తి ప్రతిష్టలు పెంపొందించే దిశగా నిరంతరం కృషి చేయాలని, పోలీస్ శాఖలో ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. శుక్రవారం నారాయ ణపేట జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ 9 నెలల శిక్షణ పూర్తి చేసుకొని వచ్చిన ట్రైనీ కానిస్టేబుల్ లను కలిసి వారి యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ..నారాయణపేట జిల్లా నుండి పోలీస్ శాఖకు ఎంపికైన 78 మందిలో 34 మంది సివిల్ కానిస్టేబుళ్లు,13 మంది సివిల్ మహిళా కానిస్టేబుళ్లు, 26 మంది సాయుధ ధళ కానిస్టేబుళ్లు, 5 మంది సాయుధ ధళ మహిళా కానిస్టేబుళ్లు, వివిద పోలీస్ శిక్షణ కేంద్రాలకు శిక్షణకు వెళ్ళి 9 నెలల కఠినమైన పోలీస్ శిక్షణ పూర్తి చేసుకుని ఈ రోజు జిల్లాకు రావడం జరిగిందని అన్నారు. అందరు నారాయణపేట జిల్లాకు చెందిన వారు ఉండటం వల్ల జిల్లా అభివృద్ధి చెందడానికి దోహదపడుతుందనీ అన్నారు. మీరంతా సమా జానికి అత్యున్నతమైన సేవలు అందించే అవకాశం ఉన్న పోలీస్ శాఖలో చేరి శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు ఈ రోజు నుండి పోలీస్ శాఖలో పూర్తి భాధ్యతలునిర్వహించేందుకు నియమించబడ్డారని అన్నారు. పోలీస్ స్టేషన్లో ప్రతి ఒక్కరు అన్ని రకాల డ్యూటీలు చేయవలసి ఉంటుందని ఆయన అన్నారు. అలాగే స్టేషన్లలో తమకు అప్పగిం చిన భాధ్యతలు సక్రమంగా సద్వినియోగం చేసుకొవాలని సూచించారు. ప్రధానంగా ప్రజల రక్షణ మన భాధ్యత అని, వారి హక్కులను, ఆత్మగౌరవం భంగం కలగ కుండా ప్రజలతో మంచి నడ వడికను అలవాటు చేసుకో వాలన్నారు. ముఖ్యంగా పోలీస్ ఉద్యోగంలో క్రమశిక్షణ అనేది చాల ముఖ్యమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. పోలీస్ శాఖలో ఒకరు తప్పు చేస్తే అది అందరికీ వర్తి స్తుందని కావున చాలా జాగ్ర త్తగా విధులు నిర్వర్తించాలని సూచించారు. నిత్యం పని వత్తిడి, ప్రతికూల పరిస్థితు లలో భాధ్యతలు నిర్వహిం చాల్సి ఉంటుందన్నారు. అదే విధంగా అవినీతి ఆరోపణలు లేకుండా, ప్రలోభాలకు గురి కాకుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తే ప్రజలు అదరిస్తారని అన్నారు. పోలీసు శాఖలో ఉద్యోగం అంటేనే ఎన్నో సవాళ్ళతో కూడుకున్న ఉద్యోగం అని, శారీకంగా, మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే ఎలాంటి సవాల్లనైనా ఎదుర్కొనగలం అన్నారు. పోలీసు శాఖ అంటేనే క్రమ శిక్షణకు మారు పేరు అని, అధికారుల సల హాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల, ప్రజల మన్ననలు పొందాలని ట్రైనీ కానిస్టేబుల్స్‌కు సూచించారు. పట్టుదలతో శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు అంకిత భావంతో సేవలు అందిస్తూ వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి సిఐ రామ్ లాల్, ఆఫీస్ సూపరిడెంట్ శంకర్ లాల్,ఆర్ ఎస్సై లు శివశంకర్, రాములు, శిక్షణ పొందిన కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.



# బీసీ కమిషన్ బృందానికి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్రంలో సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల స్థితిగతుల అధ్యయనం చేయడంలో బాగంగా మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరానికి చేరుకున్న బి.సి.కమిషన్ చైర్మన్ జి.నిరంజన్, సభ్యులు రాపోలు జయ ప్రకాష్, తిరుమల గిరి సురేందర్, బాల లక్ష్మి లకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా ఎస్పీ డి. జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావులు మొక్కలను అందించి ఘన స్వాగతం పలికారు.



# వనపర్తి కీర్తి కిరీటంలో మరో అద్భుతం

- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ రెసిడెన్షియల్ హబ్ ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
- సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు

**వనపర్తి బ్యూరో,నవంబర్ 22 (జనంసాక్షి)**


విద్యాపర్తిగా పేరుగాంచిన వనపర్తి కీర్తి కిరీటల్లో మరో అద్భుతం ఆవిష్కృతమైంది. వనపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అహర్నిశలు ఆలోచిస్తున్న ఎమ్మెల్యే.మేఘా రెడ్డి కృషికి ఫలితం దక్కింది. కాంగ్రెస్ హయాంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ రెసిడెన్షియల్ హబ్ కు వనపర్తి నిలయంగా మారనుంది.వనపర్తి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదముద్ర వేస్తూ శుక్రవారం జీవో జారీ చేసింది. ఈ హబ్ నిర్మాణంతో వనపర్తి నియోజకవర్గంలో ఇంటర్నేషనల్ స్థాయి ఎడ్యుకేషన్ అందించ వచ్చునని అద్భుతమైన అవకాశాలు ఉండి ఉన్నత విద్యను అభ్యసించలేని విద్యార్థులందరికీ ఈ ఎడ్యుకేషనల్ హబ్ ద్వారా బంగారు భవిష్యత్తును ఇవ్వబోతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో వనపర్తిలో ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణానికి త్వరలోనే శ్రీకారం చుట్టనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రతి వార్డులో కాంగ్రెస్ జెండా ఎగరాలి

**కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరుతున్న వివిధ పార్టీల నాయకులు**

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**



కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై నియోజకవర్గంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్ మున్సిపాలిటీలోని 15 వ వార్డు చిన్నదర్పల్లి, లచ్చిరాం తండా కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మెండె నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వాటిలో చేరిన వారికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రతి ఎన్నికల్లో 15వ వార్డులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలనీ, పాత కొత్త అనే తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చేయాల్సిన అవసరం ఉందని, వాటన్నిటిని కూడా పూర్తి చేసుకోవాల్సిన బాధ్యత మీ అందరి పై ఉందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ అమలు చేసిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు సిలిండర్ అందిస్తున్నామని, త్వరలో అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని, వృద్ధులకు వికలాంగులకు అందరికీ పెన్షన్లు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మారే పల్లి సురేందర్ రెడ్డి, ఎన్ పి వెంకటేష్, కౌన్సిలర్ లతా శ్రీ లక్ష్మణ్ నాయక్, శాంతన్న యాదవ్, గద్ద తిరుపతయ్య, రమేష్ యాదవ్, లక్ష్మణ్ నాయక్, లింగం నాయక్, హన్వాడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వి.మహేందర్ , తిరుపతయ్య, యాదయ్య, రమాత్ నాయక్, రమేష్, శ్రీహరి, యాదగిరి నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# గత ప్రభుత్వ పాపం... తెలంగాణ ప్రజలకు శాపం

## మా బతుకుల్లో కాలుష్యం నింపొద్దు..!!

### ఇథనాల్ ఫ్యాక్టరీలపై పిడికిలెత్తిన రైతాంగం

పచ్చని పంటలతో అలరారుతూ.. స్వచ్ఛమైన గాలిని పీలుస్తూ.. రోజంతా పడ్డ కష్టాన్ని సాయం సంధ్యావేళ వాకిళ్ల ముందు వదిలేస్తూ.. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నానుడికి నిదర్శనంగా నిలుస్తున్న పల్లెల్లో 'ఇథనాల్' చిచ్చుపెడుతోంది. మనుషుల ఆరోగ్యాలతో పాటు ప్రకృతినీ, పశుసంపదనూ నాశనం చేసే ఈ మహమ్మారి మాకొద్దు అంటూ ప్రజలంతా ముక్తకంఠం వినిపిస్తున్న ప్పటికీ.. ప్రాణాలను ఖాతరు చేయని యాజమాన్యాలు శతవిధాలా ఫ్యాక్టరీని స్థాపించేందుకు అడ్డదారులు తొక్కుతున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలో పలుచోట్ల ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ కంపెనీలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున నిరసనలు వ్యక్తమవుతుండగా.. ఫ్యాక్టరీ యజమానులు అమాయకులను మభ్యపెడుతూ, తమకు అడ్డుగా ఉన్నవారిపై అక్రమ కేసులు సైతం బనాయించేందుకు పూనుకుంటున్నారు.

- తుంగభద్ర, కృష్ణా పరీవాహక గ్రామాల్లో ఆందోళనలు
- గతంలో చిత్తనూరు.. నేడు దిలావర్‌పూర్, పెద్ద ధన్వాడలో పోరుబాట
- 'కాలుష్యానికి' వ్యతిరేకంగా కదిలొస్తున్న ఊరూవాడా, చిన్నాపెద్దా

హైదరాబాద్, నవంబర్ 22 (జనంసాక్షి) :
మొన్న చిత్తనూరు.. నిన్న దిలావర్‌పూర్.. నేడు పెద్ద ధన్వాడ.. గ్రామం ఏదైనా ఇథనాల్ ఫ్యాక్టరీ వల్ల వందలాది గ్రామాలు కంటిమీద కునుకు లేకుండా జీవిస్తున్నాయి. గత బీఆర్ఎస్ హయాంలో దొడ్డిదారిన, నిబంధనల కు విరుద్ధంగా అనుమతులు తెచ్చుకున్న 'పెట్టుబడిదారులు' ప్రజల ప్రాణాలను ఫణంగా పెట్టి ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారు. జోగు లాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్దధన్వాడలో జరుగుతున్న పరిణా మాలు ఇందుకు అద్దం పడుతున్నాయి. దాదాపు 30 ఎకరాల్లో ఇథనాల్ ఫ్యాక్టరీని పెట్టేందుకు సిద్ధమైన తరుణంలో పల్లెలన్నీ వ్యతిరేకించాయి. రాజోలి, అయిజ మండల పరిధిలోని గ్రామాలన్నీ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా నినదిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఊరూవాడ, చిన్నాపెద్దా ఏకమై గ్రామ గ్రామానా ఇథనాల్ దుష్పరిణామాలను తెలుసు కుని 'ఇథనాల్ ఫ్యాక్టరీ గోబ్యాక్' నినాదాన్ని వినిపిస్తున్నారు. జిల్లా స్థాయి అధికారులు, పలు పార్టీల నేతలు కూడా స్పందించక తప్పని పరిస్థితిని కల్పించారు. పార్టీలు, రాజకీయాలకు అతీతంగా రైతులంతా ఐక్యంగా పోరాట సమితిని ఏర్పర్చుకుని ప్రజలను చైతన్యం చేస్తున్నారు. ఊరూరా ఉద్యమ కమిటీలు పెట్టారు. రైతులు, ప్రజల ఆందోళనతో వెనక్కి తగ్గినట్టే తగ్గి ఇటీవలే ఎవరూ లేనిసమయంలో పనులు మొదలుపెట్టేందుకు యత్నించిన నిర్వాహకులను మళ్లీ మూకుమ్మడిగా అడ్డుకున్నారు. తమ అభిప్రాయాలను సేకరించకుండా, ఎలాంటి పత్రాలు చూపకుండా గుట్టుగా ఏర్పాటుచేస్తే ఫ్యాక్టరీని తరిమికొట్టేదాకా ఎంతకైనా పోరాడుతామని భీష్మిస్తున్నారు.

#### తుంగభద్ర, కృష్ణ నదులకు ముప్పు!




పెద్ద ధన్వాడలో ఇథనాల్ కంపెనీ పూర్తిస్థాయిలో ఏర్పాటైతే తుంగభద్ర, తుమ్మిళ్ల ఎత్తిపోతల నుంచి నీళ్లు కూడా కరువైపోతాయి. స్థానికులు క్యాన్సర్‌తో పాటు అనేక వ్యాధుల బారినపడే అవకాశాలున్నాయి. తాగు సాగుకు సైతం నీరందకుండా పోతుంది. చుట్టుపక్కల మండలాలు, గ్రామాల్లో నీటి వనరులు సైతం కలుషితమవుతాయి. తుంగభద్రలో కాలుష్య వ్యర్థాలు చేరి కృష్ణా నది కూడా ప్రభావితమవు తుంది. దీంతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లావ్యాప్తంగా చాలాప్రాంతాల్లో నీటి కాలుష్యం ఏర్పడుతుం దని పర్యావరణ నిపుణులు సైతం ఆందోళన వెలిబుచ్చు తున్నారు. ఫ్యాక్టరీ వల్ల గాలి కూడా కలుషితమై మనుషులతో పాటు మూగ జీవాలూ మృత్యువాతప డతాయని హెచ్చరిస్తున్నారు. ఈ ప్రమాదకర పరిస్థితుల ను అర్థం చేసుకున్న స్థానికులు, చుట్టుపక్కల గ్రామాలు 'ఇథనాల్ ఫ్యాక్టరీ గో బ్యాక్' నినాదాన్ని నిరంతరం వినిపిస్తూ ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు.

#### నెలల పాటు ఆందోళనలు

ఇథనాల్ ఫ్యాక్టరీ పట్ల చైతన్యవంతమవుతున్న ప్రజానీకం తెలంగాణలో పెద్దపోరాటాలే కొనసాగించారు. బీఆర్ఎస్ హయాంలో నారాయణపేట జిల్లా మరికల్ మండలం చిత్తనూర్ గ్రామంలో ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి అనుమతులు రాగా.. స్థానికులు నెలల తరబడి పోరుబాట పట్టారు. అక్కడ జరుగుతున్న విధ్వంసంపై ఉద్యమాన్ని ఉధృతం చేశారు. చివరకు పోలీసులపైనా తిరగబడి తమ ఆక్రోశాన్ని వెళ్లగక్కారు. పండ్లతోటలు పెంచుతామని చెప్పిన సదరు నిర్వాహ కులు.. ఇథనాల్‌ను ఉత్పత్తి చేయడంతో స్థానికులు తిరగబడిన విషయం విదితమే. అదేవిధంగా నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్, గుండంపల్లి గ్రామాల మధ్య నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా నాలుగు నెలలుగా ప్రతిరోజూ స్థానికులు నిరసన చేపడుతున్నారు. టెంటు వేసుకుని అక్కడే బైటాయిస్తున్నారు. ఎలాంటి ప్రజాభిప్రాయం లేకుండా ఫ్యాక్టరీ ఏర్పాటుచేస్తే చుట్టుపక్కల పల్లెలన్నీ కాలుష్యమయమైపోతాయని ఆందోళన వ్యక్తమవుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఏడాదిన్నర క్రితమే అనుమతులు పొంది యువతకు ఉపాధి అవకాశాలిస్తామని ఊదరగొట్టారు. కానీ ఫ్యాక్టరీ నుంచి వెలువడే రసాయనాలు, వ్యర్థాలు, పొగ వల్ల భూములన్నీ పాడవుతాయని, మాకు ఊరే ముద్దు అంటూ ప్రజలు ఉద్యమిస్తున్నారు. సమగ్ర సర్వేనూ బహిష్కరించారు. రైతుల్ని భయపెట్టేందుకు పలువురిపై కేసులు కూడా నమోదు చేసినా వారి పోరాట పంథా కొనసాగుతూనే ఉంది.



బోనాల జాతర సందర్భంగా క్రివి ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ సెక్రటేరియట్‌లో అద్భుత ప్రదర్శన నిర్వహించిన పలువురు కళాకారులు అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖని ఈ రోజు సెక్రటేరియట్‌లో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ వారిని అభినందించారు. ఇలాగే కళా ప్రదర్శనలను కొనసాగించి మంచి కళాకారులుగా రాణించాలని వారిని ఆశీర్వదించారు.




## ఓటర్ నమోదుకు మరో అవకాశం

**తహసిల్దార్ బి.విజయకుమార్**

కొడంగల్ నవంబర్ 22(జనం సాక్షి): ఎస్ ఎస్ ఆర్ -2025 ఓటరు నమోదు ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా రెండవసారి ఈ నెల 23, 24 తేదీలలో (శని, ఆదివారం) ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం చేపట్టినట్లు తహసిల్దార్ విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 9,10 తేదీలలో ప్రత్యేక ఓటరు కార్యక్ర మం నిర్వహించడం జరిగిందని తిరిగి రెండవ సారి శని, ఆదివారాలు మండల కేంద్రంలో అన్ని పోలింగ్ కేంద్రాలలో ఆయా పోలింగ్ కేంద్రాల బూత్ స్థాయి ఎన్నికల సిబ్బంది ఓటర్ నమోదు దరఖాస్తుల స్వీకరించనున్నట్లు తెలిపారు. 1 జనవరి 2025 నాటికి 18 సంవత్సరా లు నిండు యువతీ యువకులు ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. నూతన ఓటరు నమోదు ఫారం - 6 తో పాటు తప్పుల సవరణ, అడ్రస్ మార్పు ఫారం -8 చనిపోయిన వారి పేర్లు జాబితా నుండి తొలగింపు కోసం ఫారం -7 దరఖాస్తులు సైతం ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరించనున్నట్లు తెలిపా రు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు

**దిశ అడ్వైజర్ కమిటీ మెంబర్ డాక్టర్ జానకి రామ్**



కుల్కచర్ల, నవంబర్ 22 (జనం సాక్షి): కాంగ్రెస్ పార్టీ తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కొరకు అమాయక గిరిజన రైతులను బలి చేయవద్దని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు, దిశా అడ్వైజర్ కమిటీ నెంబర్ డాక్టర్ జానకిరామ్ అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ..లగచర్ల ఘటన పై రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ కమిషన్ కు పూర్తి నివేదిక అందజేసి, పోలీస్ హింసకు గురైన బాధితులకు న్యాయం చేయాలని కోరారు. లగచర్ల ఘటనలో అమాయక గిరిజన రైతులపై వేధింపులు ఆపాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పిలను కోరారు. గిరిజన సాగు భూములను స్వాధీనం చేసుకుంటే వారు ఏం చేసి బతుకుతారనీ ప్రశ్నించారు. ఫార్మా కంపెనీలకు పడావు భూములలో ఏర్పాటు చేయవచ్చు కదా అన్నారు. పోలీసుల చిత్రహింసలకు గురైన బాధితు లకు వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. అక్రమంగా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇకనైనా కలెక్టర్, ఎస్పీ తక్షణమే స్పందించి అమాయక గిరిజనులను విడుదల చేయాలని లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టెలికం అడ్వైజరీ నెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్, మహిళా మోర్చ జిల్లా ఉపాధ్యక్షురాలు మాజీ సర్పంచ్ సౌమ్యా వెంకట్రామిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్,మండల పార్టీ అధ్యక్షులు జెమిని సూర్యకాంత్, సీనియర్ నాయకులు సిహెచ్ చంద్రలింగం, సురేందర్ గౌడ్, బోయిని భీమయ్య, మండల ప్రధాన కార్యదర్శి గుడాల వెంకటేష్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు మహేష్ నాయక్,ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు చలివేంద్రం మహేష్, మండల కార్యదర్శి కొండ ఆంజనేయులు, మండల ఉపాధ్యక్షులు పెరమళ్ళ వెంకటేష్, బాయికాడి వెంకటేష్ పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి





- స్పెషల్ ఆఫీసర్లు వారానికి మూడుసార్లు విద్యార్థులతో కలిసి భోజనం చేయాలి
- ధరణి పెండింగ్ సమస్యలు పారదర్శకంగా ఉండాలి
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 22 (జనం సాక్షి) : అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేటులోని సమావేశ మందిరంలో ధరణి, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, పాఠశాల తనిఖీలు తదితర అంశాలపై తహసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంఈఓ లు, మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.... ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే పథకాలను అమలు పరచాలన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించే క్రమంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను ఎప్పటిక ప్పుడు సమీక్షలు నిర్వహించి పరిష్కరించే దిశగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాలు, పాఠశాలలో ఖచ్చితంగా సన్న బియ్యాన్ని అందిం చి నాణ్యమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు వారానికి 3 సమయాల్లో విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నీటి సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, భవనాల్లోని మరమ్మత్తులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. సర్వే నిర్వహించిన అనంతరం ఫారాలను తప్పనిసరిగా ఎంపీడీవో కార్యాలయాల కు అందించేందుకు ఎన్యుమరేటర్లకు సూచించాలని తెలిపారు. వైద్య అదికారులు, సిబ్బంది పాఠశాలను, వసతి గృహాలను సందర్శించి విద్యార్థుల కు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ధరణి పెండింగ్ సమస్యలు పారదర్శకంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ధాన్యాన్ని సేకరించాలని అధికారులకు సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో కేంద్రాలను సందర్శించి టార్పిలీన్, గోనె సంచుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డిఆర్డిఓ శ్రీనివాస్ డిఇఓ రేణుకా దేవి, సిపిఓ అశోక్, వికారాబాద్ ఆర్డిఓ వాసు చంద్ర లతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ప్రమాణాలతో నూతన మార్కెట్‌ను నిర్మిస్తాం





- కొహెడ ప్రాంతంలో రైతులకు ఉపయోగపడే విధంగా రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకులు ఉదయ్ కుమార్



ఇబ్రహీంపట్నం, నవంబర్ 22 (జనం సాక్షి) : కోహెడ ప్రాంతంలో రైతులకు ఉపయోగపడే విధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో నూతన మార్కెట్ నిర్మిస్తామని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకులు ఉదయ్ కుమార్ అన్నారు. శు క్రవారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి పాలక వర్గం మరియు సంబంధిత అధికారులతో కలిసి కొహెడలో చేపట్టబోయే మార్కెట్ స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులకు గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, పాలకవర్గం ఘన స్వాగతం పలికారు. నూతన మార్కెట్ నిర్మాణ డిపిఆర్‌ను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేయడం జరిగింది... ఫేజ్-1 క్రింద చేపట్టే నిర్మాణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులు పాలకవర్గం సభ్యులతో సమీక్ష సమావేశంలో పాల్గొ న్నారు. వ్యవసాయ మార్కెటింగ్ సంచాలకులు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. కొహెడలో మార్కెట్ నిర్మాణా నికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉన్నదని.. అంతర్జాతీయ ప్రమాణాలతో మార్కెట్ నిర్మాణం చేపడతామని అన్నారు. రైతులకు ఉపయోగపడే విధంగా అన్ని రకాల సదుపాయాలతో నిర్మాణం ఉంటుందని అన్నారు. దక్షిణ భారతదేశంలో అతి పెద్ద మార్కెట్ హబ్‌గా ఉండేవిధంగా తీర్చిదిద్దుతామ ని అన్నారు. అదే విధంగా సమీకృత మార్కెట్ కూడ నిర్మిస్తామని అన్నారు. సమీకృత మార్కెట్ నిర్మాణం ద్వార మంచి ఎగుమ తులు దిగుమతులు జరుగుతాయని అన్నారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం ఉంటుందని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాస్కర చారి,మార్కెట్ డైరక్టర్లు జైపాల్ రెడ్డి, అంజయ్య,మచ్చేందర్ రెడ్డి,రఘుపతి రెడ్డి,గణేష్ నాయక్, బండి మధుసూదన్ ,నవరాజ్ ,గోవర్ధన్ రెడ్డి,వెంకట్ గుప్తా, ఇబ్రహీంతో పాటు అధికారులు రాష్ట్ర మార్కెటింగ్ అదనపు సంచాలకులు లక్ష్మణుడు, ప్రాంతీయ సంచాలకులు మల్లేశం,జిల్లా మార్కెటింగ్ అధికారి రియాజ్, ఎస్ఈ లక్ష్మణ్ గౌడ్, డిఈ రవీందర్ ,మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్ ,మార్కెట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చిలుక నరసింహ రెడ్డి,హర్ష,విజయ్, మురళి అధికారులు పాల్గొన్నారు.



## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి వీడ్కోలు పలికిన జిహెచ్ఎంసి బీజేపీ కార్పొరేటర్లు

**బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, రంగా నర్సింహా గుప్తా**

ఎల్‌బి నగర్,(జనం సాక్షి) : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలంగాణలో రెండు రోజుల పర్యటన ముగించుకొని తిరుగు పయనం వెళ్తుండగా ఈరోజు ఉదయం బేగంపేట విమా నాశ్రయంలో జిహెచ్ఎంసి బీజేపీ కార్పొరేటర్లు బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి రంగనార్సింహ గుప్తా తోక శ్రీనివాసరెడ్డి వీడ్కో లు పలికారు. రాష్ట్రపతిని కలిసే అవకాశం కల్పించినందుకు తెలంగాణ బీజేపీకి కృతజ్ఞతలు తెలిపారు.



## పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలి

మల్కాజిగిరి,నవంబర్22(జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును శుక్రవారం సెక్రటరియేట్ లోని తన ఛాంబర్‌లో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తో కలిసి నేరేడ్ మెట్ డివిజన్ సీనియర్ నాయకులు కే చెన్నారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు చేపడుతుందని అన్నారు. కానీ ప్రతిపక్షంగా ఉన్న పార్టీ మాత్రం ఏదో రకంగా ప్రజలను రెచ్చగొడుతూ, అభివృద్ధి పనులను ప్రజల్లోకి వెళ్ళకుండా చేయాలనే కుట్ర పన్నుతూ వాటిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, వారు చేసే ప్రయత్నాలను ఎప్పటికప్పుడు, మన బాధ్యతగా తిప్పి కొట్టి, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్ళి, మన ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిపనులను ప్రజలకు వివరిస్తూ, సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందేలా కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
23 నవంబర్ 2024
తెలంగాణ

## తెలంగాణ రాష్ట్రం అనేక అంశాలలో

# దేశంలోని అగ్రభాగాన ఉంది

- నూతన ప్రభుత్వ హయాంలో ప్రజలు కోరుకున్న మార్పు స్పష్టంగా కనపడుతుంది
- ప్రజల జీవితాల్లో స్పష్టమైన ఆనందం అనపడుతుంది
- ప్రభుత్వం అన్ని శాఖల సమన్వయంతో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి
- మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి





**నలగొండ బ్యూరో,నవంబర్ 22,(జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్రం అనేక అంశాలలో దేశంలోనే అగ్రభాగాన ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి,నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.శుక్రవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.నల్గొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ సంఖ్య మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన ప్రభుత్వ హాయంలో ప్రజలు కోరుకున్న మార్పు స్పష్టంగా కనబడుతున్నదని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు అన్ని శాఖల సమన్వయంతో ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. దాన్యం సేకరణలో గతంలో అస్తవ్యస్త విధానాల వల్ల 50 వేల కోట్ల రూపాయల బాకీ పడగా,ఇప్పుడు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వానాకాలం ధాన్యం సేకరణలో ఎంతో పురోగతి ఉందని అన్నారు. దేశంలో అత్యధికంగా వరి పండించే రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం అగ్ర భాగాన నిలిచిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సమస్యలు తీర్చేందుకు సమస్య లను జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ దృష్టికి తీసుకువస్తే సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో ఈ సంవత్సరం 40 లక్షల ఎకరాలలో సన్నధాన్యాన్ని పండించడం జరిగిందని,ధాన్యంతో పాటు,సమగ్ర కుటుంబ సర్వే తదితర అంశాలలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రభాగాన నిలిచిందన్నారు. ఎందులోనూ గత ప్రభుత్వం కంటే ప్రస్తుత ప్రభుత్వం వెనుకబడి లేదని ఆయన తెలిపారు.రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమా టోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ దేశవ్యాప్తంగా 780 జిల్లాలలో కమిటీలను ఏర్పాటు చేసుకొని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నదని తెలిపారు.అధికారులు ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వ పథకాలపై తమకు అభిప్రాయాన్ని తెలియజేస్తే కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులను తీసుకుని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించి సమస్యల పై మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు.సమావేశానికి అధ్యక్షత వహించిన నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులను సరైన విధంగా వినియోగించుకునేందుకు జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం ద్వారా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లా అభివృద్ధి సమన్వయ కమిటీ ద్వారా సాధ్యమైనన్ని కేంద్ర నిధులను జిల్లాకు తీసుకువచ్చి జిల్లా అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామని ఆయన తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ద్వారా సుమారు 92 ప్రభుత్వ పథకాలు ఉన్నప్పటికీ వాటి ద్వారా జిల్లా ప్రజలు పొందే లబ్ది తక్కువగా ఉందని, అయితే ఈ కమిటి ద్వారా పూర్తిస్థాయిలో నిధుల వినియోగానికి కృషి చేసేందుకు జిల్లాలోని మంత్రులు, పార్లమెంట్ సభ్యులు,శాసనసభ్యులు, శాసనమండలి సభ్యుల ద్వారా కృషి చేస్తామని, ఎప్పటికప్పుడు సమస్యలను పార్లమెంటులో ప్రస్తావించి నిధులు తీసుకొస్తామని తెలిపారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంతోపాటు,రాష్ట్ర ప్రభుత్వ పథకాలను గ్రామాలలో అమలు చేసి గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని చెప్పారు. వ్యవసాయంపై సమీక్ష సందర్భంగా ఆయిల్ పామ్ కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని, జిల్లాలో వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలను రూపొందిస్తున్నట్లు ఆమె తెలిపారు. మిర్యాలగూడ, నాగార్జునసాగర్, తుంగతుర్తి, నకిరేకల్, దేవరకొండ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జైవీర్ రెడ్డి,మందుల శామ్యూల్, మాట్లాడుతూ ధాన్యం అమ్మకంలో రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని,మిల్లర్ల వల్ల ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని,అకాల వర్షాల వల్ల నష్ట పోయిన రైతులకు పరిహారం ఇచ్చేలా చూడాలని కోరారు.ఇందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందిస్తూ ఆయిల్ పామ్ తోటల పెంపకం ద్వారా రైతుల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని,రైతులు పంటల మార్పిడి విధానాన్ని పాటించాలని, అధికారులు, ప్రజాప్రతి నిధులు మనసుపెట్టి అవగాహన కల్పిస్తే ఆయిల్ పామ్ తోటలు పెంచేందుకు మంచి అవకాశం కలుగు తుందని, ఎక్కడ వీలైతే అక్కడ ఆయిల్ పామ్ తోటలు పెంచాలని,ప్రజాప్రతినిధులు,అధికారులు ఇందుకు బాధ్యత తీసుకోవాలని,దేశంలో ఎక్కువగా వరి పండిస్తున్నది తెలంగాణ రాష్ట్రం మాత్రమేనని అన్నారు. ఆయిల్ పామ్ పరిశ్రమ ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని లేదంటే కాంట్రాక్టర్ రద్దు చేస్తామని ఆయన పతంజలి స్వచ్ఛంద సంస్థను హెచ్చరించారు. భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ ద్వారా అధికారులు,ప్రజాప్రతినిధుల సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్ ఆయా విషయాల పై జరిగిన సమీక్ష సందర్భంగా మాట్లాడారు.పౌరసరఫరాలు, ఉద్యాన,గ్రామీణ అభివృద్ధి తదితర అంశాలపై సమీక్ష జరిగింది.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ , మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,జిల్లా అధికారులు,తదితరులు హాజరయ్యారు.

## సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలి

**ఫోక్సో,గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి**

**ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి పోలీస్ అధికారులు,సిబ్బంది కృషి చేయాలి: ఎస్పీ శరత్ చంద్ర పవార్**






**నల్గొండ బ్యూరో,నవంబర్ 22,(జనంసాక్షి):**
జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకొని, పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరించి, కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్,నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు.కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు.ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని కోరారు.ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్,స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. సైబర్ క్రైమ్,డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. అసాంఘిక కార్య కలాపాలు గంజాయి, జూదం,అక్రమ ఇసుక పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోని నియంత్రిం చాలని అన్నారు.ప్రతి ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని,వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలని తెలియజేశారు.ఈ సమావేశంలో అడిషనల్ యస్.పి రాములు నాయక్,యస్.బి డియస్పి రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర రాజు,దేవరకొండ డియస్పి గిరిబాబు,డిసిఆర్బి డీఎస్పీ సైదా,సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మి నారాయణ,సి.ఐ లు,యస్.ఐ లు పాల్గొన్నారు. పోలీస్ కుటుంబాలకు ఆర్థిక భరోసా.. అనారోగ్యంతో మరణించిన పోలీసు కుటుంబాలకు ఎస్పీ చేయూత చెక్కు అందజేశారు.

## బాగా చదువుకొని మంచి పేరు తెచ్చుకోవాలి

- పదవ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
బాగా చదువుకొని మంచి పేరు తెచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.శుక్రవారం సూర్యాపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెంబర్ -2ను ఆకస్మికంగా సందర్శించారు. మొదటగా స్టాఫ్ రూమ్ లోని ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ను పరిశీలించారు. మొత్తం 15 మంది ఉపాధ్యాయులకు గాను 14 మంది హాజరు అయ్యారని పాఠశాల హెచ్ఎం తెలిపారు.అనంతరం టెన్త్ క్లాస్ బి సెక్షన్ లో జరుగుతున్న ఇంగ్లీష్ క్లాసును సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులు రాసిన నోటు పుస్తకాలను పరిశీలించి చేతిరాత బాగుందని మెచ్చుకున్నారు.విద్యార్థులతో ఇంగ్లీష్ పాఠాన్ని చదివించారు. ఇంగ్లీష్ టీచర్ రమేష్ ను విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.జరగబోవు పది పరీక్షలలో 100శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు.విద్యార్థులందరికీ ప్రతి వాచకంలో 70 శాతం మార్కులు వచ్చేలా కృషి చేయాలని తెలిపారు.అనంతరం మధ్యాహ్న భోజన శాలను సందర్శించి అక్కడ చేస్తున్న వంటలను స్వయంగా పరిశీలించారు. వంటశాలలో ఉన్న స్టాకు వివరాల రిజిస్టర్ నుపరిశీలించారు.క్లాస్ రూములలో కరెంటు డిమ్ముగా ఉండటం పరిశీలించిన హెడ్మాస్టర్ ఉదయ శ్రీని కారణాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఉన్న మీటర్ ను అర్జెంటుగా మార్చాలని విద్యుత్ శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ ఫోన్ ద్వారా తెలిపారు. పాఠశాలలో ఉన్న టాయిలెట్స్ ను పరిశీలించారు.అదనంగా టాయిలెట్స్ నిర్మాణం కొరకు చేసిన ప్రతిపాదన మేరకు టాయిలెట్స్ మొదలు పెట్టకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టాయిలెట్స్ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం ఉదయశ్రీ, ఆర్.మురళీకృష్ణ, ఏ.వెంకన్న, రమేష్,దుర్గమ్మ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం దౌర్భాగ్యం

- రైతులు బోజడ్ల ప్రభాకర్, గూని ప్రసాద్ కుటుంబాలన్ని పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు, రాష్ట్ర బిఆర్ఎస్ బృందం
- అక్రమ అరెస్టులుతో బిఆర్ఎస్ కార్యకర్తలను భయపెట్టలేరు..
- పోలీసులు చట్ట ప్రకారం డ్యూటీలు చేస్తే బాగుంటుంది. కాంగ్రెస్ పార్టీకి ఊడిగం చేస్తే వడ్డీతో సహా మూల్యం చెల్లిస్తాం:మాజీ మంత్రి హరీష్ రావు





**చింతకాని, నవంబర్ 22 (జనంసాక్షి):**
చింతకాని మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో తమ పొలాన్ని ఆక్రమించుకున్నారని పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన భోజడ్ల ప్రభాకర్, లచ్చగూడెం గ్రామంలో విద్యుత్ శాకు తో మృతి చెందిన గూని.ప్రసాద్ కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మృతి చెందిన రైతులు చిత్రపటాలకు పూలమాలలు వేసిన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఇద్దరు సంతకాలు చేసి ఇచ్చిన 6 గ్యారంటీలో ఎక్కడ కూడా ఒక్క పథకాన్ని అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆయాయంలో నాలుగు నియోజకవర్గాలలో పైలెట్ ప్రాజెక్టు కింద దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి చింతకాని మండలంలో ఉన్న దళితులందరికీ దళిత బంధు పథకాన్ని అందించి దళితుల కుటుంబాలలో కేసీఆర్ దేవుడయ్యాడని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు డబ్బులు లబ్ధిదారులకు ఇవ్వకుండా ఈ రాష్ట్రంలో ఉన్న ఉప ముఖ్యమంత్రి ఆపుతున్నాడని లబ్ధిదారులు చెబుతూ ఉన్నారు అన్నారు మా ప్రభుత్వం ఇచ్చిన డబ్బులు మీ ప్రభుత్వాలు ఆపడం ఏంటి అని ఆయన మండిపడ్డారు మీరు చేసే మోసాలు దౌర్జన్యాలు ప్రజలు గుర్తిస్తూనే ఉన్నారు. రాబోయేది టిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన తెలిపారు, కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను పక్కనపెట్టి మీరు ప్రజలకు చేసింది ఏంటి అని ప్రశ్నించారు? అక్రమ కేసులు పెట్టి బిఆర్ఎస్ కార్యకర్తల భయపెట్టాలని చూస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. పోలీసులు చట్ట ప్రకారం డ్యూటీలు చేస్తే బాగుంటుంది లేదంటే కాంగ్రెస్ కండవలు కప్పుకొని కార్యకర్తల వ్యవహరించండి తప్పుడు కేసులు పెట్టి మా కార్యకర్తలను జైలుకు పంపిన ప్రతి పోలీస్ అధికారిని గుర్తుపెట్టుకుంటాం. మహిళలకు 2500 గృహ జ్యోతి పథకం అన్నారు, వృద్ధాప్య పించను 2000 నుండి 4000 అన్నారు, వ్యవసాయ కూలీలకు 12,000 అన్నారు రైతులకు రెండు లక్షల రుణమాఫీ అన్నారు డబల్ బెడ్ రూమ్ ఇల్లు అన్నారు ఇలా చెప్పుకుంటూ పోతే ప్రజలకు ఇచ్చిన హామీలు అన్ని మోసం చేసిన హామీలే తప్ప నెరవేర్చిన హామీలు ఎక్కడో చూపించాలని మండిపడ్డారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ సంపద మొత్తం తాకట్టు పెట్టి చివరికి రాష్ట్రాన్ని అమ్మే ప్రయత్నం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. పాలించడం చేతకాకపోతే దిగిపోండి మరొకసారి పాలించటం మేం పాలించి చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర , మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, గంగుల కమలాకర్ సండ్ర వెంకట వీరయ్య, ఎమ్మెల్సీ తాత మధు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు పగడాల నాగరాజు , బచ్చు విజయ్ కుమార్, జిల్లా నాయకులు బొమ్మెర రామ్మూర్తి, లింగాల కమల్ రాజు , బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య, బొడ్డు వెంకటరావు, ,గురజాల హనుమంతరావు, మంకెన రమేష్ యూత్ నాయకులు పిన్నెల్లి శ్రీనివాస్, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాలు నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**ధాన్యం వచ్చిన రోజే ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలి**

**ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన మంత్రులు**

**నల్లగొండ బ్యూరో,నవంబర్ 22,(జనంసాక్షి) :**
సరైన శాతం,నాణ్యతా ప్రమాణాలతో కొనుగోలు కేంద్రానికి దాన్యం వచ్చిన రోజే ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు.శుక్రవారం ఆయన రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న కొత్తపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు రైతులతో ముఖాముఖి మాట్లాడారు. అంతేకాక కొనుగోలు కేంద్రానికి వచ్చిన దాన్యం తేమ శాత్యాన్ని తేమ కొలిచే యంత్రం ద్వారా పరిశీలించారు.అనంతరం కేంద్రం నిర్వాహకు రాలితో మంత్రి మాట్లాడుతూ తేమ సరిగా వస్తున్నదా..? తూకం సరిగా చేస్తున్నారా..? అని అడిగారు.దాన్యం విషయంలో రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని అన్నారు.కొత్తపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు ధాన్యాన్ని ఎప్పటికప్పుడే కొనుగోలు చేయడం, ధాన్యం అమ్మిన రైతులకు వెంటనే చెల్లింపులు చేస్తుండడం పట్ల మంత్రులు అభినందించారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇతర అధికారులు,ప్రజాప్రతినిధులు మంత్రుల వెంట ఉన్నారు.

## యువత స్వయం కృషితో ఎదగాలి ఎమ్మెల్యే బాలు నాయక్



**కొండమల్లేపల్లి, నవంబర్ 22 జనంసాక్షి :**
యువత స్వయం కృషితో ఎదగాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని వసంత చికెన్ మార్కెట్ నూతన ప్రారంభోత్సవం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ యువత ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం శక్తితో ఎదిగి మరికొందరికి ఉపాధి అవకాశం కల్పించాలని సూచించారు.వసంత చికెన్ మార్కెట్ లో అన్ని రకాల వివాహాది శుభకార్యాలకు, ప్రజలకు మంచి రుచికరమైన, పరిశుభ్రమైన చికెన్ అందించాలని సరళమైన ధరలకే విక్రయించాలని తెలిపారు.అనంతరం వసంత చికెన్ మార్కెట్ ప్రొప్రైటర్ ఎర్ర అశోక్ ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. వారితోపాటు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, దూదిపాల శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి సలహాదారు పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎంఎ కైసర్ ఖాన్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, బొడ్డుపల్లి శంకర్, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి కలెక్టరేట్ నవంబర్ 22 (జనంసాక్షి):**
భువనగిరి పట్టణంలోని తారకరామ్ నగర్ ఎస్సీ, ఎస్టి హాస్టల్ ను జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సన్న బియ్యం లో నాణ్యత లేక పోవడం తో అన్నం దొడ్డుగా ఉందని, ఏజెన్సీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పునరావృతం కాకుండా చూడాలన్నారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందించా లన్నారు. నాణ్యమైన భోజనం అందించకపోతే చర్యలు తప్పవని హాస్టల్ వార్డెన్ హెచ్చరించారు.

## భద్రాద్రి వాసికి దక్కిన అరుదైన గౌరవం

### బుడగం మంజులా దేవికి డాక్టరేట్



**భద్రాచలం, నవంబర్ 22 (జనం సాక్షి):**
పట్టణానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు, టీపీసీసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు బుడగం శ్రీనివాస్ సతీమణి బుడగం మంజులా దేవికి అరుదైన గౌరవం లభించింది."సాహిత అకాడమీ అవార్డు విన్నింగ్ నోవెల్స్ ఎతిమెటిక్ స్టడీ ఆఫ్ సెలెక్ట్ ఇంగ్లీష్ నొవెల్స్" అనే అంశంపై లోతైన పరిశోధన పూర్తిచేసి పరిశోధన థిసిస్ సమర్పించిన ఆంగ్ల విభాగ పరిశోధకురాలు బి మంజుల దేవికి కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య నరసింహచారి డాక్టోరేట్ ప్రధానం చేశారు. భర్త సహకారంతో ఉద్యోగ భాద్యతలను సక్రమంగా నిర్వర్తిస్తు ఇటువంటి అత్యున్నత పురస్కారాలు అందుకోవడం భద్రాద్రి వాసులకు గర్వకారణం అని పలువురు ప్రసంశల వర్షం కురిపిస్తున్నారు. కాగా కుమారుడు రోహిత్ ఆస్ట్రేలియాలో సిగ్నల్ ఇంజనీర్ గా రైల్వేస్ లో ఉద్యోగం చేస్తుండగా, కూతురు రిషిత ఇటీవలె ఉస్మానియాలో ఎంబిబిఎస్ పూర్తి చేసింది.

## సంక్షిప్తంగా..



### పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**డీఈవో అశోక్**

**కమ్మర్పల్లి22నవంబరు(జనంసాక్షి)**
పదవ తరగతి విద్యార్థులు త్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించే విధంగా చదవాలి అని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ విద్యార్థులకు సూచించారు.శుక్రవారం రోజున మండలంలోని ఉప్లూర్ గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయా సబ్జెక్టులలో ప్రశ్నలు వేసి జవాబులు అడిగి తెలుసుకున్నారు.ఫెయిర్ నోట్స్ పరిశీలించారు.ఎన్ ఏ ఎస్ ప్రశ్నా పత్రాలు పరిశీలించారు .మూడు, ఆరు 9వ తరగతి విద్యార్థులు ఎన్ఏఎస్ పరీక్షకు సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.మధ్యాహ్న భోజనం విద్యార్థుల తో కలిసి చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారితో మండల విద్యాశాఖ అధికారి ఆంద్రయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజన్న, గిరిధర్, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఉన్నారు.

### కలెక్టర్‌ను కలిసిన ఎంసీ చైర్మన్



**నిజంసాగర్ నవంబర్ 22 (జనంసాక్షి)**
పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చికోటీ మనోజ్ కుమార్ శుక్రవారం నాడు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన పిట్లం వ్యవసాయ మార్కెట్ పరిధిలోని మహమ్మద్ నగర్ మండలంలో 50 వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణం మరియు వ్యవసాయ మార్కెటింగ్ శిక్షణ కేంద్రం నిర్మాణం కొరకు15 ఎకరాల భూమిని కేటాయించటం గురించి కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్, మహ్మద్ నగర్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి. పాల్గొన్నారు

### వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలి

**ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతరావు**



**పిట్లం,నవంబర్22(జనంసాక్షి)**
మండల కేంద్రంలో అక్షయ ఎడిఎంస్ ఎలక్ట్రానిక్ ద్విచక్ర వాహన షోరూంను శుక్రవారం జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతరావ్ ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని తెలిపారు.రానున్న కాలంలో ఎలక్ట్రానిక్,బ్యాటరీ వాహనాలదే హవా అని అన్నారు.షోరూమ్ యజమాను లకు శుభాకాంక్షలు తెలిపారు.మారుతున్న కాలానికి అనుగుణంగా ఎలక్ట్రికల్ బైకులు, కార్ల వినియోగం పెరుగుతుంది అని అన్నారు.మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### ఆలయంలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పూజలు



**గోదావరిఖని,జనంసాక్షి:**దేవునిపల్లి గ్రామంలో పవిత్రమైన కొండపైన వెలసిన లక్ష్మీనరసింహస్వామి జాతర సందర్భంగా ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ దర్శనం చేసుకోవడానికి ఆలయానికి రాగనే ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి గజ మాలతో సత్కరించారు. నరసింహస్వామి ఆశీస్సులతో పెద్దపల్లి జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో, ప్రజలు సంతోషకరమైన జీవితం ఉండేలా దేవుడు ఆశీర్వా దాలు అందజేయాలని వేడుకున్నారు. పాలకుర్తి మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి

**పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి**



**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 22 (జనంసాక్షి)**
చిగురుమామిడి పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం రోజు కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి సందర్శించారు. హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి వారికి కేటాయించాబడిన విధుల గురించి తెలుసుకున్నారు. వివిధ నేరాల్లో పట్టుబడి పోలీసు స్టేషన్ ఆధీనంలో ఉన్న వాహనాల గురించి అడిగి, వాటిని తొలగించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకుని త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. పాత నేరస్థులపై నిఘా ఉంచాలని నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో, గ్రామాల్లో, వార్డుల్లో వీధి రౌడీలుగా చలామణి అవుతూ గ్రూపులుగా ఏర్పడి, సామాన్య ప్రజలను బెదిరింపులకు గురిచేసినా, ప్రజల తరుచూ శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిని గుర్తించి వారిపై రౌడీ షీట్లు తెరవాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజల్లో అవగాహన పెంచాలని పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించి తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా, పి.డి.ఎస్. బియ్యం, పేకాట ఆడేవారిని గుర్తించి పట్టుకోవడం వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ స్వామి, చిగురుమామిడి పోలీస్ స్టేషన్ ఎస్సై రాజేష్ లతో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సంస్కృతిని కాపాడుకుందాం

**కార్తీక దీపోత్సవ సమితి అధ్యక్షులు , బిజెపి సీనియర్ నాయకులు పి. సుగుణాకర్ రావు.**



**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 22 (జనంసాక్షి)**
ప్రపంచంలో మన సంస్కృతి, సాంప్రదాయ, ఆచార వ్యవహారాలకు ప్రత్యేక గుర్తింపు ఉందని దీని విశిష్టతను చాటి చెప్పుతూ భావితరాలకు అందజేయవలసిన బాధ్యత మనకుందని శుక్రవారం రోజు కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కార్తీక దీపోత్సవ సమితి అధ్యక్షులు, బిజెపి సీనియర్ నాయకులు పోల్సాని సుగుణాకర్ రావు తెలిపారు. అలాగే మన సాంప్రదాయాలలో కార్తీక మాసానికి చాలా విశిష్టమైనదని శివకేశవులు ఇరువురిని ఆరాధించే ఈ మాసం ప్రత్యేకత అన్నారు. కార్తీక మాసంలో దీపారాధన, దీపోత్సవం ద్వారా చీకటిని తొలగించి వెలుగుని నింపినట్లు సమాజంలోని చెడును తొలగించి మంచిని ప్రోత్సహించుటయే దీపోత్సవ లక్షమని తెలిపారు. ప్రతి పండుగ, ఆచారం మానవాళి హితం కొరకు మన పూర్వీకులు ప్రారంభించారని అలాంటి వారసత్వాన్ని మన భావితరాల వారికి అందజేయాలని తెలిపారు. కరీంనగర్ నగరంలోని గత మూడు సంవత్సరాలుగా ఆధ్యాత్మిక భావనతో మన సాంస్కృతిక సాంప్రదాయ వైభవాన్ని తెలియపరిచే ఉద్దేశంతో కార్తీక దీపోత్సవ సమితి ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవం నిర్వహిస్తున్నామని. ఈ సంవత్సరం ఈ నెల 26 మంగళవారం రోజున సాయంత్రం 6 గంటల నుండి కరీంనగర్ లోని గాంధీ రోడ్ లో గల టీటీడీ కళ్యాణ మండపంలో బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మ నిర్వహణలో కార్తీక దీపోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. అధిక సంఖ్యలో పాల్గొనగలరని ఆహ్వానిస్తున్నామని పి.సుగుణాకర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్తీక దీపోత్సవ సమితి వ్యవస్థాపక సభ్యులు గంప జగన్, దుర్గం మారుతి, హరికుమార్ గౌడ్, బేతి మహేందర్ రెడ్డి, తాడూరి బ్రహ్మం, జెడి భగవాన్, పసుల మహిపాల్, కామారపు నరహరి, పిట్ల స్వామి, తోట రాజేందర్, మొలగూరి కిషోర్, నడిగొట్టు కుమార్, పరశురాములు, కాచం రాజేశ్వర్, భాగ్య, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# శవాలతో రాజకీయం వద్దు



### స్మశాన వాటికకు దారివ్వండి

**నాగిరెడ్డిపేట(జనంసాక్షి):**మనిషి జీవితంలో ఆఖరి చూపు అంత్యక్రియలను సంతృప్తిగా నిర్వహించలేని పరిస్థితి ఆత్మకూరు గ్రామంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే మండలంలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన బీసీ వర్గపు స్మశాన వాటికలో అంత్యక్రియలను సక్రమంగా నిర్వహించలేని పరిస్థితి నెలకొంది.ఆత్మకూరు గ్రామంలో బీసీ కులానికి చెందిన వ్యక్తులు ఎవరైనా మృతి చెందుతే స్మశాన వాటికకు తీసుకెళ్లడానికి సరైన దారి లేకపోవడంతో పొలాలో నుంచి ముళ్ళ పొదల నుండి తీసుకవెళ్లవలసిన పరిస్థితి నెలకొందని గ్రామస్తులు తెలిపారు.చనిపోయిన వ్యక్తి చివరి వీడ్కోలుగా బంధుమిత్రులతో సంతోషంగా అంత్యక్రియలు నిర్వహించలేకపోతున్నామని తెలిపారు.స్మశాన వాటికకు ఆనుకొని పంట పొలాలు ఉండడం వల్ల స్మశాన వాటికకు వెళ్లే దారి లేకపోవడంతో పంట పొలాల నుండి అంతిమయాత్ర కొనసాగిస్తున్నామని గ్రామస్తులు తెలిపారు.స్మశాన వాటిక దారి కోసం ప్రజావాణిలో పలుమార్లు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యమని తెలిపారు.ఈమధ్య స్థానిక ఎమ్మార్వో శ్రీనివాస్ స్మశాన వాటిక చుట్టూ ఉన్న పొలాలను పరిశీలించి సమస్యను అతి త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు.కానీ ఇప్పటివరకు దాని ఉసే లేదన్నారు.శుక్రవారం గ్రామానికి చెందిన బీసీవర్గపు వ్యక్తి పలాంచ కిష్టయ్య చనిపోవడంతో అదే పరిస్థితి నెలకొందని చనిపోయిన శవాలతో రాజకీయం చేయకుండా స్మశాన వాటికకు దారి ఇవ్వాలని కోరుతున్నారు.గ్రామ శివారు పరిధిలో బిసి వర్గానికి స్మశానవాటిక కోసం వేరొక స్థలాన్ని కేటాయించాలని కోరారు.మళ్లీ పంట పొలాలు వేస్తే ఇబ్బందిగా అవుతుందన్నారు.



### రైతులకు ఇబ్బందులు కలగొద్దు

**బోధన్(జనంసాక్షి):** కల్దుర్కి, సాలూర మండల కేంద్రంలోని సహకార సంఘాల ద్వారా నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా సహకార సంఘం అధికారి శ్రీనివాస్ పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సహకార సంఘం అధికారులు ధాన్యమును కొనుగోలు చేయాలని ఆయన స్పష్టం చేశారు.కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన సూచించారు. అలాగే ట్యాబ్ ఎంట్రీని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సంఘం చైర్మన్ ఆల్లె జనార్ధన్, సహకార సంఘం కార్యదర్శి బసవంత్ రావ్, సిబ్బంది సంజీవ్, కల్దుర్కి సహకార సంఘం కార్యదర్శి శ్రీనివాస్ చారి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జీవన భృతిని వెంటనే అమలు చేయాలి

**- డిసెంబర్ 2న చలో కలెక్టర్ ముట్టడికి తరలిరండి**
**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి రామకృష్ణ**



**బోధన్, నవంబర్ 22 (జనంసాక్షి):**ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో భాగంగా వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12000/- వేల జీవన భృతి అమలు 100రోజుల్లో చేయక పోవడం శోచనీయమని ఏఐపికేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి రామకృష్ణ స్పష్టం చేశారు. ఈ మేరకు డిసెంబర్ రెండో తేదీన నిర్వహించే చేలో కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఏఐపీకేఎమ్మెస్ బోధన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వ్యవసాయ కూలీల సదస్సుకు జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ పి రాజేశ్వర్ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా పి రామకృష్ణ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రములో 60 లక్షలకుపైగా వ్యవసాయ కూలీలు ఉన్నారని, వ్యవసాయంలో యాంత్రాల వాడకం వల్ల వీరికి ఏడాది పొడవున వ్యవసాయ పనులు దొరకడం లేదన్నారు. పని దొరికిన దినాలలలో ఆదాయం తక్కువగానే వస్తుందని, దాంతో కుటుంబాలు గడవడం కష్టంగా మారిందని అన్నారు. కుటుంబ పోషణ భారంగా మారి కూలి వలసల వల్ల పిల్లలకు కనీస విద్యా అందడం మృగ్యంగా మారిందని అన్నారు. పుట్టిన పిల్లలు, 55‘/,శాతం మహిళల్లో రక్త హీనతతో బాధపడుతున్నారు. వైద్యం, నిత్యవసర ఖర్చులు విపరీతంగా పెరిగినాయి గ్రామాల్లో పని దొరకక పట్టణాలకు వలస వెళ్లి అడ్డా కూలీలుగా వెళ్ళినా కూడ రోజు పని దొరకడం కష్టంగా ఉందని అన్నారు. నేటి ధరలకు కుటుంబం బ్రతకాలంటే నెలకు26000/-రూ” అవసరమని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి.రాష్ట్రము లో కూలీలు బిక్షమెట్టుకుంటున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కూలిలను ఆదుకోవాలని ఆందోళనలు చేసిన సందర్భంగా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేత నేటి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో వ్యవసాయ కూలీలకు (కార్మికుల ) సంవత్సరానికి 12000 వేల జీవనాభృతి అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చింది. కానీ 300 రోజులు గడుస్తున్నా ఇంకా కూలీల భృతి ఇవ్వడానికి చేతులు రావడం లేదని దుయ్య బట్టారు. జీవన భృతి అమలుకై డిసెంబర్ న చలో కలెక్టర్ ముట్టడి తరలి రావాలని కార్మికుల కు పిలుపు నిచ్చారు. ఈ సదస్సులో రాష్ట్ర ఉపాధ్యక్షులు కె గంగాధర్, జిల్లా కార్యదర్శి జీ కిషన్, మాస్ లైన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి మల్లేష్, జిల్లా నాయకులు ఎస్.కె నసీర్, ఎం సాయరెడ్డి, అఖిల భారత ప్రగతిశీలా రైతు సంఘము జిల్లా కార్యదర్శి గుమ్ముల గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు పుట్టి నాగన్న, వంజరి గంగాధర్, మల్లన్న, పిఓడబ్ల్యు రాష్ట్ర నాయకులు నాగమణి పాల్గొన్నారు.



### శభాష్..క్రాంతి!

**పార్టీలకతీతంగా సేవ చేస్తున్న మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్‌ను అభినందించిన మంత్రి శ్రీధర్ బాబు**

మంథని(జనంసాక్షి) : జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ గా పార్టీలకు అతీతంగా పోతార వేణి క్రాంతి కుమార్ చేస్తున్న సేవలను మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు. మంథని మున్సిపల్ లోని బోయన్ పేట ప్రాంతానికి సంబంధించిన మత్స్యకారుల పలు సమస్యల విషయమై మంత్రి కార్యాలయంలో మంత్రి శ్రీధర్ బాబు ని కలిసి పలుసమస్యలపై విన్నవించారు. మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి తప్పకుండా నియోజకవర్గంలో మత్స్య పారిశ్రామిక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి తన వంతు సహాయం చేస్తూ ఈ విషయంపై ముఖ్యమంత్రితో చర్చిస్తామని హామీ ఇచ్చినట్లు క్రాంతి ఈ సందర్భంగా తెలిపారు. ఆయన వెంట సబ్బని సమ్మయ్య, పోతరవేని అర్జున్, పోలు కనక రాజ్,డిష్ రాజు,బొజ్జ శ్రీను,జడిగల లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

### భారత రాజ్యాంగ ఆమోద సభలకు ఆహ్వానం..

గోదావరిఖని, జనంసాక్షి : ఎన్టీపీసీ-జ్యోతిభవన్ లో శుక్రవారం నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.నవంబర్ 26 నుంచి డిసెంబర్ 6 వరకు జరిగే భారత రాజ్యాంగ ఆమోద సభలకు ఆహ్వానించారు.అదేవిధంగా మంచిర్యాల జిల్లా మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్‌ను, రామగుండం సీపీ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిశారు. సీనియర్ జర్నలిస్టు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి, గాలిపల్లి రాజేష్, కొంకటి సిద్ధార్థ ఉన్నారు.



### స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో నీటి శుద్ధి

**ముందుకొచ్చిన ఢిల్లీకి చెందిన 'లిక్విడ్ ట్రీస్' మున్సిపల్ చైర్మన్,శాఖ సహాయ సహకారాలతో పనులు**



ఆర్మూర్(జనంసాక్షి):చెరువును శుద్ధి చేసేందుకు, నీటి నాణ్యతను మెరుగుపరిచేందుకు ఢిల్లీకి చెందిన లిక్విడ్ ట్రీస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆర్మూర్ మున్సిపాలిటీ చైర్మన్ పాలకవర్గం సహాయ సహకారాలతో బ్రహ్మాండంగా ముందుకు సాగుతోంది.గత కొన్ని రోజులుగా మల్లారెడ్డి చెరువును స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు నీటి నాణ్యతను పరిశీలించి శుద్ధి చేసేందుకు పూనుకున్నారు.శుక్రవారం మున్సిపల్ చైర్మన్ వన్నెల దేవి లావణ్య శ్రీనివాస్,వైస్ చైర్మన్ షేక్ మున్ను ,మున్సిపల్ అధికారులు శుద్ధికరణ పనులను పరిశీలించారు.నీటిలో తేమ శాతాన్ని పరిశీలించి సుమారు మూడు టన్నుల బయోరెమిడీస్ ని వాడి నాచు వ్యర్థ పదార్థాలు బయటకి వెళ్లేలా చర్యలు చేపట్టారు.కలుషితమైన నీరు తద్వారా వచ్చే వాసనల ద్వారా శ్వాసకోశ సంబంధ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని వారు చెప్పారు.బయటకు వచ్చిన చెత్తను మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు తొలగించి ట్రాక్టర్ల ద్వారా తరలించారు.స్వచ్ఛంద సేవా సంస్థ వారు ఆర్మూర్ ప్రాంతంలో చెరువును శుద్ధి చేయడం శుభ పరిణామంగా భావిస్తున్నారు.ఈ సందర్భంగా సైంటిస్ట్ డాక్టర్ అవంతి ఆచార్య,సభ్యులు డేవిడ్ సంచేస్ రోమోడో,జయష్ పాటిల్,కపిల్ పవర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను ప్రశంసలు కురిపిస్తున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ భూమేశ్వర్,మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్ ఎన్రోల్మెంట్ ఇంజనీర్ లిక్కి పూర్ణమౌళి తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతు కళ్ళల్లో ఆనందం వెల్లివిరిసే..

**- లక్ష రూపాయల బోనస్ పడడంతో సంబరం**
**- సీఎం రేవంత్ రెడ్డి , మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం**



**మంథని(జనంసాక్షి):** కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన కౌలు రైతు ఓడ్నాల సూర్యంకు రూ.లక్ష బోనస్ తన బ్యాంక్ ఖాతాలో పడటంతో కౌలు రైతు సూర్యం కళ్ళల్లో ఆనందం వెల్లువెరిసింది. ఈ సందర్భంగా కౌలు రైతు సూర్యం స్వచ్ఛందంగా సంతోషంతో శుక్రవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్ర ఆవరణలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకుల సమక్షంలో పాలాభిషేకం చేశారు. అనంతరం అందరికీ స్వీట్లు పంపిణీ చేసి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. రైతు సూర్యం.. తనకు 1.20 ఎకరాల పొలం మరో 10 ఎకరాలు కౌలుకు తీసుకొని సన్నధాన్యం సాగు చేశారు. ఈ సందర్భంగా కౌలు రైతు సూర్యం మాట్లాడుతూ మాట్లాడుతూ.. సన్నధాన్యం క్వింటాల్ కు బోనస్ 500 చొప్పున అందిస్తూ రైతులకు అండగా నిలుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి మంత్రి శ్రీధర్ బాబు, కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులందరూ అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని మరో మారు నిరూపించుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు హమాలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అంబేద్కర్ స్ఫూర్తితో విద్యార్థులు చదువుకోవాలి

**టెన్త్ జోనల్ మీట్ కు సహకరించినందుకు మొగురం రమేష్‌కు సన్మానం**

కరీంనగర్ ప్రతినిధి(జనంసాక్షి):మానకొండూరు మండలం లోని సాంఘిక సంక్షేమ గురుకులము దేవంపల్లిలో నవంబర్ 11 నుంచి 14 వరకు 10వ జోనల్ మీట్ క్రీడలు జరిగాయి. ఈ క్రీడలను ప్రిన్సిపల్ గోలి జగన్నాథం ఎంతో సమర్ధవంతంగా నిర్వహించి అందరి మన్ననలు పొందారు. ఇన్చార్జి ప్రిన్సిపాల్ గా చార్జి తీసుకున్న ఒక నెలలో అనేక సవాల్లను దాటుకుంటూ జోనల్ మెట్ ను సక్సెస్ చేయడం పట్ల పాఠశాల పేరెంట్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు.10 వ జోనల్ స్పోర్ట్స్ కు సహకరించిన సీనియర్ స్వేరో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవ రత్న అవార్డు గ్రహీత మొగురం రమేష్ కు గురువారం ఉదయం శాలువా కప్పి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ విద్యార్థులంతా భారత రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత చదువులు చదువుకోవాలని పిలుపుని చ్చారు. చదువుకుంటేనే సమాజంలో గౌరవ మర్యాదలు దొరుకుతాయని తెలిపారు. గురుకులంలో విద్యార్థులు ఎంత కష్టపడి చదువుకుంటే అంత రేపు సమాజంలో గౌరవంగా జీవిస్తారని తెలిపారు. గురుకులంలో నేర్పే క్రమశిక్షణ, విద్య బోధన ఏ ప్రైవేట్ పాఠశాలలో దొరకదు అన్నారు. ఉపాధ్యాయులను గౌరవిస్తూ మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ కొమురయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ రబియా, సీనియర్ టీచర్ శ్రావ్య, టీచర్లు చారి, ఆంజనేయులు, బాబు, పి ఈ టీ లు శివప్రసాద్, ప్రవీణ్, పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు రేణిగుంట బాబు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు


# యువత డ్రగ్స్ జోలికెళ్లొద్దు



### ఎక్సైజ్ సిఐ శ్రీనివాసులు

**శంకరపట్నం నవంబర్ 22 జనంసాక్షి:**కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం తాడికల్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రగ్స్, నివారణ కోసం వాడకంపై జరిగే అనర్థాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు హుజురాబాద్ ఎక్సైజ్ సిఐ శ్రీనివాసులు హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థి చెడు అలవాట్లను తరిమికొడుతూ అందులో మత్తు పదార్థాలను దగ్గరికి రానివ్వకుండా క్రమశిక్షణతో శ్రద్ధతో, చదువే లక్ష్యంగా ముందుకు సాగి ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాల అధిరోహించి కన్న తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాధికారి లక్ష్మీనారాయణ, ఎక్సైజ్ ఎస్ఐ వినోద్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ ముకుంద రెడ్డి, కానిస్టేబుళ్లు కార్తీక్, చిరంజీవి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన..





**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటరమణ ఉత్తర్వుల ప్రకారం ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలుర) విద్యార్థులకు సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీ కాలంలో సెల్ ఫోన్ వినియోగం పెరిగిపోయిందని అన్నారు.ప్రతినిమిషం సెల్ ఫోన్ లేనిది ఏ పని చేయలేకపోతున్నామని, ప్రతిదీ కూడా సెల్‌ఫోన్ తోనే లింక్ ఉండడంతో మన సెల్‌ఫోన్ నెంబర్ కూడా మన బ్యాంక్ అకౌంట్, పాన్‌కార్ట్, ఆధార్ కార్డు, పెన్షన్, పౌరసరఫరాల వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా సెల్‌ఫోన్ నెంబర్ అవసరం ఉంటుందని అన్నారు.దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి అదేవిదంగా కొత్తగా పెళ్లి కార్డ్స్, ఫైల్స్, డిజిటల్ అరెస్ట్ అని సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. సైబర్ నేరాల పట్ల, ర్యాగింగ్, సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలు డ్రగ్స్ వంటి తదితర అంశాలపై యువత, విద్యార్థునులకు పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు.గుర్తు తెలియని వ్యక్తులు మీకు ఫోన్ చేసి మీ ఏటీఎం, పిన్ నెంబర్, సీవీవీ, బ్యాంకు ఖాతా తదితర వివరాలు కోరితే ఇవ్వరాదన్నారు.ఎవరైనా మీకు లాటరీ తగిలింది, కొంత డబ్బును సూచించిన బ్యాంకు ఖాతాలో జమచేయాలని ఫోన్‌కాల్ వస్తే వెంటనే సమీప పోలీస్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు.టోల్ ఫ్రీ నెంబర్ 1930కి లేదా 100లకు ఫోన్ చేసి పోలీసుల సేవలు పొందాలని సీఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### తెలంగాణ టూరిజం లో రాష్ట్రస్థాయి బెస్ట్ ఫర్ఫార్మర్ అవార్డు గ్రహీతకు సన్మానం



**రాయికల్ నవంబర్ 22(జనంసాక్షి):**
తెలంగాణ టూరిజం హరిత రిసార్ట్స్ జన్నారం కు చెందిన రిసార్ట్ మేనేజర్ వీరేందర్ సింగ్ కి రాష్ట్రస్థాయిలో బెస్ట్ ఫర్ ఫార్మర్ అవార్డు రావడం చేత జగిత్యాల జిల్లా విజిలెన్స్ అండ్ మనటేరింగ్ కమిటీ ఎస్టి ఎస్సి అట్రాసిటీ కమిటీ మెంబర్ కురుసంగ వేణు షాలుతో సత్కరించారు. రాయికల్ మండల్ వెన్నముద్దల గండి సందర్శనార్థం విచ్చేసిన సమయంలో వారిని రాయికల్ ఆహ్వానించి ఆదివాసి దళిత కుల పోరాట సమితి రాష్ట్ర కార్యాలయంలో సర్వసాధన సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికైనా తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో వెన్నెముద్దల గడ్డి ఆదివాసి ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో సహకరించాలని మేనేజింగ్ డైరెక్టర్ తెలంగాణ టూరిజం వారికి తెలియజేయాలన్నారువర్షాకాల సమయంలో షూటింగ్స్ లకు మంచి స్పాట్ అని దీనిని అభివృద్ధి పరచినట్లయితే జగిత్యాల జిల్లాకు కొంత ఆర్థిక వనరులు చేకూరుతాయని మరియు ఈ ప్రాంత ఆదివాసీలకు శిక్షణ ఇచ్చి అక్కడ స్టాల్స్ ఓపెన్ చేసే విధంగా ఉంచాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు కుడిమేత శంకర్ తదితరులు పాల్గొన్నార.

### కాలుష్యం కాటేస్తోంది

అవసరం ఉందని చెప్పారు. ఈ మేరకు ఇండియా గేట్ వద్ద పర్యావరణవేత్త ఝూతో కలిసి మాట్లాడిన వీడియోను రాహుల్ ‘ఎక్స్’లో పోస్టు చేశారు.”వాయు కాలుష్యానికి సామాన్య ప్రజలే ఎక్కువగా ప్రభావితులవుతున్నారు. చాలా మంది చిన్నారులు అనారోగ్యం బారిన పడుతున్నారు. ఉత్తరభారతంలో నెలకొన్న తాజా పరిస్థితుల వల్ల పర్యాటకం బాగా పడిపోయింది. విషపూరితంగా మారుతున్న వాతావరణాన్ని శుభ్రం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది” అని రాహుల్ పేర్కొన్నారు. కాలుష్య మేఘాలు వందలాది కిలో మీటర్ల పరిధిలో విస్తరించి ఉన్నాయన్న రాహుల్.. వాటిని తొలగించడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు.దీని కోసం ప్రభుత్వంతోపాటు పలు సంస్థలు, ప్రజలు, నిపుణులు అందరూ కలిసి ముందడుగు వేయాలన్నారు.



## థర్డ్ ఎంపైర్ తప్పిదానికి కేఎల్ రాహుల్ బలయ్యాడా?

టీమిండియా ఇన్నింగ్స్ సమయంలో కేఎల్ రాహుల్ అవుట్ అయిన తీరు నెట్టింట చర్చకు దారితీస్తోంది. అయితే అతడు అంపైర్ల చేతిలో బలయ్యాడని కొంతమంది అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. మిచెల్ స్టార్క్ బౌలింగ్లో రాహుల్ డిఫెన్స్ ఆడేందుకు ప్రయత్నించాడు. అయితే ఆ బంతి బ్యాట్ ను తగిలి వెళ్లిందని.. ఆస్ట్రేలియా ఆటగాళ్లు ఎంపైర్‌కు అప్పీల్ చేశారు. అయితే ఫీల్డ్ ఎంపైర్ అవుట్ అని ప్రకటించలేదు.. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా జట్టు రివ్యూకి వెళ్ళింది. థర్డ్ అంపైర్ స్నికో మీటర్‌ను పరిశీలించాడు. అయితే ఆ బంతి బ్యాట్ సమీపం నుంచి వెళ్తున్న సమయంలో రాహుల్ ప్యాడ్‌లకు బ్యాట్ తగిలింది. ఈ క్రమంలో స్నికో మీటర్‌లో స్పైక్ కనిపించింది. బ్యాట్‌కు బంతి తగిలినందు వల్ల అలా వచ్చిందా? బ్యాట్ ప్యాడ్ లకు తగిలినందువల్ల స్నికో అలా చూపించిందా? అనే విషయం ప్రేక్షకులను గందరగోళానికి గురిచేసింది. అయితే థర్డ్ అంపైర్ ఫ్రంట్ వ్యూ విధానంలో పరిశీలించారు. బంతి వస్తున్న దిశలో డిఫ్లెక్షన్ చోటుచేసుకుందని.. అందువల్లే అవుట్ ఇచ్చాను అని ప్రకటించారు.. అయితే థర్డ్ అంపైర్ అలా అవుట్ ఇవ్వడంతో రాహుల్ ఆవేదనతో మైదానాన్ని వీడాడు. థర్డ్ అంపైర్ నిర్ణయం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశాడు.

## నా ఖరీదు రూ.8.5 కోట్లు

### స్వయంగా ప్రకటించుకున్న ప్రకటించిన అశ్విన్



భారత వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్. ఐపీఎల్ మిడ్ వేలానికి రెండు రోజుల ముందు ఆయన స్వయంగా నిర్వహించిన మాక్ వేలంలో తనను సీఎస్‌కేకు విక్రయించుకున్నాడు. తన విలువను రూ.8.5 కోట్లుగా ప్రకటించాడు. దక్షిణాఫ్రికా ఆటగాడు మార్క్‌రమ్‌ను కేవలం రూ.2.5 కోట్లకు చౌకగా దక్కించుకున్నాడు. ఆశ్చర్యకరమైన సంఘట నలలో స్పిన్నర్ ఆర్ అశ్విన్ నిర్వహించిన ఐపీఎల్ మాక్ వేలం తనను తాను 8.5 కోట్ల రూపాయలకు సీఎస్‌కేకు విక్రయిం చింది. ఐదుసార్లు ఛాంపియన్ లతో తన ఐపీఎల్ కెరీర్‌ను ప్రారంభించిన తమిళనాడు స్పిన్నర్, 2025 వేలానికి ముందు ఆర్‌ఆర్ అశ్విన్‌ను వదులుకుంది. దీంతో అశ్విన్ కొత్త జట్టు వెతుకుంటున్నా డు. ఈ క్రమంలో మాక్క్ వేలంలో సీఎస్‌కేకు విక్రయించ బడిన ఆటగాళ్లలో, ఐడెన్ మార్క్రామ్ రూ. 2.5 కోట్లకు, టి.నటరాజన్ రూ. 10 కోట్లకు విక్రయించబడిన కొన్ని ఆశ్చర్యకరమైన ఎంపికలు ఉన్నాయి.ఐపీఎల్ 2025 వేలంలో రూ. 2 కోట్ల బేస్ ప్రైస్‌కు రిజిస్టర్ చేసుకున్న రవిచంద్రన్ అశ్విన్, స్పిన్నర్ స్వయంగా నిర్వహించిన ఐపీఎల్ మాక్ వేలంలో రూ. 8.5 కోట్లకు సీఎస్‌కే చేత ఎంపికయ్యాడు. మరింత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, దక్షిణాఫ్రికాకు చెందిన ఐడెన్ మార్క్రామ్ వేలంలో అతను నమోదు చేసుకున్న ధర కంటే కేవలం రూ. 2.5 కోట్లకు 50 లక్షలు ఎక్కువ. రవీంద్ర జడేజా మరియు రుతురాజ్ గైక్వాడ్‌లతో సహా సీఎస్‌కే రిటైల్ ఆటగాళ్లు ఒక్కొక్కరు రూ. 18 కోట్లకు రిటైన్ చేయబడ్డారు, మాక్ వేలం లో సీఎస్‌కే రూ. 10 కోట్లకు టి.నటరాజన్ సేవలను కొనుగోలు చేసింది. పేసర్ గతంలో ఆర్‌ఆర్‌లో భాగంగా ఉండేవాడు. కానీ 2025లో కొత్త సీజన్‌కు ముందు విడుదల చేయబడ్డాడు. మాక్ వేలంలో సీఎస్‌కే బ్యాటర్ రాహుల్ త్రిపాఠిని రూ.8.5 కోట్లకు, మాజీ ఆటగాడు సామ్ కుర్రాన్ రూ.7.5 కోట్లకు, స్పిన్నర్ రాహుల్ చాహర్ రూ. 6.5 కోట్లకు ప్రధాన ఆటగాళ్లను చేర్చుకున్నారు. రైట్ టు మ్యాచ్ కార్డ్‌ను ఓపెనర్ డెవాన్ కాన్వే కోసం ఐదుసార్లు ఛాంపియన్‌గా ఉపయోగించారు, అతని సేవలను రూ. 5 కోట్లకు మాత్రమే పొందారు. అశ్విన్ నిర్వహించిన మాక్ వేలంలో సీఎస్‌కే అంతర్జాతీయ స్టార్లలో రొమారియో షెపర్డ్, విలియం ఓ'రూర్క్, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్‌లతో సహా బలమైన బ్యాకప్‌లను పొందింది. భారతీయ ఆటగాళ్ల జాబితాలో యష్ ఠాకూర్, మాజీ సీఎస్‌కే స్టార్ రాజ్వర్ధన్ హంగ్రేకర్, అథర్వ తైదే, సుయాష్ ప్రభుదేశాయ్ ఉన్నారు, వీరంతా రూ. 2 కోట్ల కంటే తక్కువ ధరతో కొనుగోలు చేశారు.



# ఆధిక్యంలో భారత్

## 150 పరుగులకే కుప్పకూలిన భారత్

- తొలిరోజు ఇన్నింగ్స్‌లో 83 పరుగుల ఆధిక్యంలో భారత్
- విఫలమైన బ్యాటర్లు, రాణించిన బౌలర్లు
- బోర్డర్ గవస్కర్ ట్రోఫీలో తొలి విజయం టీమిండియా

టీమిండియా కెప్టెన్, ఏస్ బౌలర్ బుమ్రా రెచ్చిపోవడంతో ఆస్ట్రేలియా బ్యాటర్లు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. స్వదేశంలో ఆడుతున్నప్పటికీ క్రీజ్ లో ఉండడానికే తిప్పలు పడ్డారు. అలెక్స్ క్యారీ (19) చేసిన పరుగులే టాప్ స్కోర్ అంటే.. ఆ జట్టు బ్యాటింగ్ ఎలా సాగిందో అర్థం చేసుకోవచ్చు. బుమ్రా ప్రారంభించి నిప్పులు జరిగే విధంగా బంతులు వేయడంతో ఆస్ట్రేలియా బ్యాటర్లు ఏ దశలోనూ కోలుకోలేదు. ఉస్మాన్ ఖవాజా (8), మెక్ స్వీని(10), స్టీవెన్ స్మిత్ (0), పాట్ కమిన్స్(3) వంటి ఆటగాళ్లు బుమ్రా దెబ్బకు పెవిలియన్ చేరుకున్నారు. మరో బౌలర్ మహమ్మద్ సిరాజ్ కూడా నిప్పులు చెరిగాడు. లబూసాగ్నే(2), మిచెల్ మార్ష్(6) వంటి ఆటగాళ్లను అవుట్ చేసి.. సత్తా చాటాడు. కొంతకాలంగా సరైన విధంగా బౌలింగ్ చేయ లేకపోతున్న సిరాజ్.. ఈ మ్యాచ్లో మాత్రం అదరగొట్టాడు. యువ బౌలర్ హర్షిత్ రాణా తన ఆరంగేట్ర మ్యాచ్ లోనే అదరగొట్టాడు. ప్రమాదక రమైన ఆటగాడు హెడ్ (11) ను క్లీన్ బౌల్డ్ చేసి సంచలనం సృష్టించాడు. హెడ్ అవుట్ కావడంతో భారత జట్టులో ఆనందానికి అవధులు లేకుండా పోయా యి. ఇక తొలి రోజు ఆట నేపథ్యంలో భారత్ ఆస్ట్రేలియా పై 83 పరుగుల లీడ్ లో ఉంది. ఇక అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన టీమ్ ఇండియా ఆస్ట్రేలియా బౌలర్ల ముందు తలవంచింది. నితీష్ కుమార్ రెడ్డి (41), రిషబ్ పంత్ (37), కేఎల్ రాహుల్ (26) సత్తా చాటడంతో ఆ మాత్రం స్కోరైనా చేయగలిగింది. ఎన్నో ఆశలు పెట్టుకున్న యశస్వి జైస్వాల్ (0), విరాట్ కోహ్లీ (5), దేవదత్ పడిక్కల్(0) పూర్తిగా నిరాశపరిచారు. ఆస్ట్రేలియా బౌలర్లలో హేజిల్ వుడ్ నాలుగు వికెట్లు సొంతం చేసుకున్నాడు.. స్టార్క్, కమిన్స్, మార్ష్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. మైదానంపై తేమ ఉండడంతో.. దానిని ఆస్ట్రేలియా బౌలర్లు సద్వినియోగం చేసుకున్నారు. అద్భుతమైన బంతులు సంధిస్తూ భారత ఆటగాళ్లను విపరీతంగా ఇబ్బంది పెట్టారు. ఒకానొక సందర్భంలో భారత్ 100 పరుగులైనా చేయగలుగుతుం దా? అనే సందేహం ఉన్న నేపథ్యంలో.. తెలుగు ఆటగాడు నితీష్ కుమార్ రెడ్డి సత్తా చాటాడు. హాఫ్ సెంచరీ చేయలేకపోయినప్పటికీ.. ఆస్ట్రేలియా బౌలర్లను దీటుగా ఎదుర్కొన్నాడు. అతడి ఎదురుదాడి వల్లే భారత్ 150 పరుగులైనా చేయగలిగింది. లేకుంటే 100 పరుగుల లోపే కుప్పకూలేది. అతడు ఆడిన ఇన్నింగ్సే భారత జట్టుకు ప్రధాన బలంగా మారింది. లేకపోతే పరిస్థితి మరింత అధ్వానంగా ఉండేది. అదే జరిగితే టీమిండియా ఇబ్బంది పడాల్సి ఉండేది. కాగా రిషబ్ పంత్ రోడ్డు ప్రమాదం నుంచి కోలుకొని వచ్చిన తర్వాత సరికొత్త క్రికెట్ ఆడుతున్నాడు. అద్భుతమైన ఇన్నింగ్స్‌ను నిర్మిస్తున్నాడు. వాటిని మూడంకెల స్కోర్ లు గా మలచలేకపోతున్నప్పటికీ.. ప్రత్యర్థి బౌలర్ల గుండెల్లో సింహ స్వప్నం లాగా మిగిలిపోతున్నాడు. ఇటీవల న్యూజిలాండ్ సిరీస్ లో.. ముంబై వేదికగా జరిగిన మూడవ టెస్ట్ మ్యాచ్ రెండవ ఇన్నింగ్స్‌లో.. భారత జట్టును విజయ తీరం వద్దకు రిషబ్ పంత్ చేర్చాడు. తోటి ఆటగాళ్లు విఫల మవుతున్నప్పటికీ ఒంటి చేత్తో పోరాటం చేశాడు. ఆ పోరాటం భారత ఆటగాళ్లకే కాదు, న్యూజి లాండ్ ఆటగాళ్లకు కూడా నచ్చింది. అందువల్లే అతడు ఆడుతున్నప్పుడు అభినందించా రు. ఫోర్లు కొడితే చప్పట్లు కొట్టారు. సిక్స్ లు కొడితే భుజం తట్టి కీర్తించా రు.. అయితే అలాంటి ఆటనే పంత్ మరోసారి నిరూపించాడు. ఆస్ట్రేలియా వేదికగా ప్రదర్శించాడు. పంత్ బ్యాటింగ్ స్టైల్ చూసి ఆస్ట్రేలియా కెప్టెన్ కమిన్స్ సైతం ఆశ్చర్యపోయాడు. ఏం బ్యాటింగ్ అంటూ కితాబిచ్చా డు. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్ లో భారత జట్టు ముందుగా బ్యాటింగ్ చేసింది. వెంట వెంటనే వికెట్లను కోల్పోయింది. దీంతో రిషబ్ పంత్ మరొకసారి ఆపద్బాంధ వుడి పాత్ర పోషించాల్సి వచ్చింది. ఈ క్రమంలో అతడు 78 బంతులు ఎదుర్కొని 37 పరుగులు చేశాడు. ఇందులో మూడు ఫోర్లు, ఒక సిక్సర్ ఉన్నాయి.. ముఖ్యంగా ఆస్ట్రేలియా కెప్టెన్ కమిన్స్ బౌలింగ్ లో పంత్ కొట్టిన సిక్సర్ టీమిండియా ఇన్నింగ్స్ కే హైలెట్ గా నిలిచింది. 42 ఓవర్లో కమిన్స్ తన చివరి బంతిని అవుట్ సైడ్ హాఫ్ స్టంప్ దిశగా వేశాడు. అయితే ఆ బంతి తనకు ఎడమవైపు రావడంతో.. వెనక్కి జరిగి డీప్ బ్యాక్ వర్డ్ స్క్వేర్ మీదుగా స్కూప్ షాట్ కొట్టాడు. అయితే ఆ బంతి అమాంతం గాల్లో లేచి బౌండరీ లైన్ దాటింది. సమయంలో తల బ్యాలెన్స్ ఆపుకోలేక పంత్ ముందుగా మోకాలి పై పడిపోయాడు. ఆ తర్వాత అమాంతం శరీరం మొత్తాన్ని కిందకి వాల్చాడు. అతడు కొట్టిన దెబ్బకు బంతి స్టాండ్స్‌లో పడింది. దీంతో స్టేడియం మొత్తం నవ్వులు విరిసాయి. కామెంటేటర్లు సైతం ఆశ్చర్య పోయారు." అద్భుతాన్ని మరోసారి ఆవిష్కరించాడు. ఇలా విచిత్రమై న గేమ్ ఆడటం పంత్ కు మాత్రమే సొంతం. జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు అతడు దూకుడుగా ఆడతాడు. అందువల్లే అతడు అందరికీ నచ్చుతాడని" పంత్ ను కొనియాడారు. పంత్ కొట్టిన షాట్ చూసి ఆస్ట్రేలియా కెప్టెన్ కమిన్స్ సైతం ఆశ్చర్యపోయాడు.



## తెలుగోడి తెగువ

ఆస్ట్రేలియా పర్యటనలో అరంగేట్రం ఏ క్రికెటర్‌కు అయినా మర్చిపోలేని అనుభవం. పేస్‌తో వణికించే కంగారూ బౌలింగ్ దళాన్ని ఎదుర్కొని రెండంకెల స్కోర్ చేసినా సంతృప్తి చెందాల్సిందే. అలాంటిది జట్టు పీకల్లోతు కష్టాల్లో ఉన్నప్పుడు క్రీజులో నిలబడడం.. ప్రపంచ స్థాయి పేస్ దళాన్ని కకావికలం చేస్తూ పరుగులు సాధించడమంటే మాటలు కాదు. కానీ, తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి అరంగేట్రం టెస్టులో.. అది కూడా ఆసీస్ గడ్డపై ఖతర్నాక్ ఇన్నింగ్స్ ఆడి టీమిండియా టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఒకప్పుడు వీవీఎస్ లక్ష్మణ్ కంగారూ నేలపై కదం తొక్కితే.. ఇప్పుడు నేనున్నానంటూ నితీశ్ రెచ్చిపోయి ఆడాడు.

## ప్రపంచ రికార్డు సృష్టించిన అశ్విన్

లాథమ్ వికెట్ పడగొట్టడం రవిచంద్రన్ అశ్విన్ కు ఇది 9వసారి. లాథమ్ – అశ్విన్ పరస్పరం 11 ఇన్నింగ్స్ లలో తలపడ్డారు. అయితే అతడు తొమ్మిది సార్లు అశ్విని చేతిలో ఆటయ్యాడు. విల్ యంగ్ కూడా అశ్విన్ బౌలింగ్ లో అవుట్ అయ్యాడు. లెగ్ సైడ్ దిశగా వెళుతున్న బంతిని భారీ షాట్ కొట్టడానికి యంగ్ ప్రయత్నించాడు. ఆ బంతి గ్లవ్స్ ను తగలడం.. దానిని వికెట్ కీపర్ పంత్ పట్టుకోవడం వెంట వెంటనే జరిగిపోయాయి. ఈ క్రమంలో ఫీల్డ్ ఎంపైర్ కు అశ్విన్ అప్పీల్ చేయగా.. అతడు పట్టించుకోలేదు. దీంతో సర్ఫ రాజ్ సూచనతో కెప్టెన్ రోహిత్ శర్మ థర్డ్ అంపైర్ రివ్యూ కోరాడు. రివ్యూ లో బంతి లాథమ్ గ్లవ్స్ ను తాకినట్టు స్పష్టంగా కనిపించింది. దీంతో లాథమ్ అవుట్ అని థర్డ్ అంపైర్ ప్రకటించాడు. ఫలితంగా టీమిండియా కు కీలకమైన వికెట్ లభించింది. అలాగే కాన్వే ను కూడా అశ్విన్ అవుట్ చేసి సరికొత్త రికార్డు సృష్టించాడు.

## పాక్‌కు టీమిండియా వెళ్లడంపై ప్రభుత్వానిదే తుది నిర్ణయం

**భారత మాజీ కెప్టెన్ కపిల్ దేవ్**

పాకిస్తాన్, ఇండియా మధ్య క్రికెట్ సంబంధాలపై నిషేధాజ్ఞలు ఉన్నాయి అన్న విషయం తెలిసిందే. కొన్ని దశాబ్ద కాలానికి పైగానే ఈ నిషేధం కొనసాగుతూ ఉంది. అయితే ఈ బ్యాన్ కారణంగా భారత జట్టు పాకిస్తాన్ పర్యటనకు వెళ్లదు. పాకిస్తాన్ జట్టు భారత పర్యటనకు రాదు. ఇలా ఇరు జట్లు కూడా మ్యాచ్ ఆడాలంటే కేవలం ఐసీసీ టోర్నీలో మాత్రమే సాధ్యమవుతూ ఉంటుంది. అయితే గత కొంతకాలం నుంచి పెద్ద టోర్నమెంట్లు పాకిస్తాన్ వేదికగా జరుగుతున్నాయ్. గతంలో ఆసియా కప్ కూడా పాకిస్తాన్‌లో జరగగా టీమిండియా.. అటు పాకిస్తాన్ వెళ్లేందుకు నిరాకరించింది

దీంతో భారత జట్టు కోసం పాకిస్థాన్ లో జరగాల్సిన మ్యాచ్లను హైబ్రిడ్ పద్ధతిలో మరోచోట నిర్వహించడంతో భారత్ ఆసియా కప్ లో పాల్గొని మ్యాచ్లు ఆడింది. అయితే వచ్చే ఏడాది పాకిస్తాన్ అటు ఐసిసి టోర్నీ అయినా ఛాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్యం ఇవ్వబోతుంది. కాగా ఛాంపియన్స్ ట్రోఫీ కోసం అటు భారత్, పాకిస్తాన్ వెళ్లడంపై నీలి నీడలు కమ్ముకున్నాయి. తాము ఎట్టి పరిస్థితుల్లో పాకిస్తాన్ కు వెళ్లే అవకాశం లేదు అంటూ ఇప్పటికే టీమ్ ఇండియా తేల్చి చెప్పింది. ఈ క్రమంలోనే హైబ్రిడ్ పద్ధతిలో తాము ఆడే మ్యాచ్లను నిర్వహించాలి అంటూ స్పష్టం చేసింది. ఇక ఈ విషయంపై తీవ్రస్థాయిలోనే చర్చ జరుగుతూ ఉంది అన్న విషయం తెలిసిందే.

# సుడా అనుమతుల పేరుతో భారీ వసూళ్లు




**వెంచర్ వేయాలంటే "బీ" టాక్స్ కట్టాల్సిందే**

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి, (జనం సాక్షి) : రియల్ ఎస్టేట్ వ్యాపారానికి చిరునామాగా మారిన ఖమ్మం జిల్లాలో గత పాలకవర్గం భారీ స్థాయిలో వసూళ్లు చేసింది. పేరుకే పాలకవర్గం.. పెత్తనమంతా చైర్మన్ బచ్చు విజయ్ దే. సుడా పరిధిలో ఏ వ్యాపారి వెంచర్ వేయాలన్న "బీ" టాక్స్ కట్టాల్సిందే. వెంచర్ నిర్వాహకుల నుండి లక్షల్లో వసూళ్లకు పాల్పడుతూ సుడా ఏర్పాటు ఉద్దేశాన్ని పూర్తిగా పక్కదారి పట్టించాడు. పాలకవర్గంలో అంతా తానై వ్యవహరించిన బచ్చు బ్లాక్మెయిల్ రాజకీయాలతో వసూలు చేసిన సొమ్మును దోచుకొని దాచుకున్నాడు. వెంచర్ వేయాలంటే డిటిసిపి అనుమతులకు చెల్లించాల్సిన సొమ్ము కంటే "బీ" టాక్స్ రూపంలో బచ్చు విజయ్‌కు సమర్పించాల్సిన సొమ్మే రెండు రెట్లు ఉండేది. ఈయన తీరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు బెంబేలెత్తి పోయేవారు. ఈ పాలకవర్గం ఉన్నన్ని రోజులు కొత్త వెంచర్ వేయకూడదు అనే స్థితికి తీసుకొచ్చాడు.

**ఖమ్మం రూరల్‌లో పరాకాష్టకు చేరిన బచ్చు వ్యవహార శైలి**

సుడా పరిధిలో ఖమ్మం రూరల్ మండలంలోని ఒక గ్రామంలో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారి వెంచర్ ఏర్పాటు చేయాలనుకున్నాడు. సుడా అనుమతుల కోసం దరఖాస్తు చేశాడు. ఇంకేముంది మన బచ్చు కన్ను దానిపై పడింది. అన్ని అనుమతులు ఇప్పిస్తానంటూ నమ్మబలికి 12 లక్షల రూపాయలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఈయన మాయమాటలు నమ్మిన ఆ వ్యాపారి మొదటి విడతగా ఆరు లక్షల ను "బీ" సమర్పించాడు. వెంచర్ ఏర్పాటుచేసి లోపల రోడ్లు, ప్లాట్లు చేసి వెంచర్కు ఒక రూపం తీసుకొచ్చాడు. మన చైర్మన్ మిగిలిన 6,00,000 ఇవ్వాలంటూ వెంచర్ నిర్వాహకుడు పై ఒత్తిడి తెచ్చాడు. అంత మొత్తం తన దగ్గర సర్దుబాటు కావడం లేదని, కాస్త టైం ఇవ్వాలని ఆయన వేడుకున్నా ఈయన వినలేదు. వెంచర్కు పూర్తిస్థాయి అనుమతులు లేవంటూ మంది మార్భలంతో వెళ్లి వెంచర్ లోని రోడ్లను ధ్వంసం చేయించాడు. ఇక్కడ పూర్తి స్థాయిలో తన అధికారాన్ని దుర్వినియోగం చేశాడు. ఇలా ఉంటది మన సుడా చైర్మన్ బచ్చుతో. సుధా పరిధిలో ఏర్పాటు చేసిన వెంచర్లు తనకు "బీ" టాక్స్ ముట్ట చెప్పని పక్షంలో కొన్ని వెంచర్లలో ఏర్పాటుచేసిన ముఖద్వారాలను సైతం కూలగొట్టిచ్చిన ఘన చరిత్ర ఈయన సొంతం.



# పార్క్ స్థలాలను కాపాడండి- దర్గా దయాకర్ రెడ్డి

- పీర్జాదిగూడలో హైడ్రా అధికారుల పర్యాటన
- పార్క్ స్థలాల కబ్జాలపై దర్యాప్తు



**బోడుప్పల్ -జనంసాక్షి :** మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో శుక్రవారం నాడు హైడ్రా అధికారులు పర్యటించారు. పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధి 3వ డివిజన్ సత్యనారాయణ పురం,సాయిప్రియా,సాయిఐశ్వర్య కాలనీల్లోని ప్రభుత్వ భూములు, పార్క్ స్థలాల కబ్జాలపై స్థానిక కాలనీ వాసులు ఇచ్చిన ఫిర్యాదులను స్వీకరించిన హైడ్రా అధికారులు శుక్రవారం నాడు పలు కాలనీల్లో పర్యటించి కబ్జాలకు గురైన పార్క్ స్థలాలను వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా హైడ్రా అధికారులు మాట్లాడుతూ స్థానిక కాలనీ వాసుల ఫిర్యాదు మేరకు హైడ్రా కమీషనర్ అదేశాల మేరకు ఇక్కడ పర్యటించి నిజనిజాలను అడిగి తెలుసుకున్నామని ఇక్కడి పరిస్థితులను అధికారులకు వివరిస్తామని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్గా దయాకర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డిలు మాట్లాడుతూ సత్యనారాయణ పురం,సాయిప్రియా,సాయి ఐశ్వర్య కాలనీల్లో కోట్ల రూపాయల విలువ చేసే పార్క్ స్థలాలను కొందరు కబ్జా దారులు అప్పనంగా నొక్కేయ్యాలని చూస్తున్నారని గతంలో ఎన్నో సార్లు ఫిర్యాదు చేసిన ఎవ్వరూ స్పందించిన దాఖాలలు లేవని ఇప్పుడు హైడ్రా కమీషనర్ కు కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అధ్వర్యంలో ఫిర్యాదు చేయగా స్పందించిన అధికారులు ఇప్పుడు దర్యాప్తు కోసం వచ్చారని ఇప్పటికైనా పార్క్ స్థలాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండల్ రెడ్డి,దేశగౌని శ్రీనివాస్ గౌడ్, జైహింద్ గౌడ్,మల్లారెడ్డి,రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శ పాఠశాల సెప్టిక్ ట్యాంక్‌లో మృతదేహం లభ్యం

**శంకర్‌పల్లి, నవంబర్ 22 (జనంసాక్షి) :** గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం ఆదర్శ పాఠశాలలో లభ్యమైన సంఘటన శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంగా శంకర్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఆదర్శ పాఠశాల సెప్టిక్ ట్యాంకులో శుక్రవారం సాయంత్రం విద్యార్థులు ఆటలాడుకుంటుండగా సెప్టిక్ ట్యాంక్‌పైన మూత లేకపోవడంతో పైకి తేలిన శవం చూసి ఉపాధ్యాయులకు తెలపడంతో ఉపాధ్యాయులు పోలీసులకు సమాచారం ఇచ్చారు.హుటాహుటిన శంకరపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ సిబ్బందితో కలిసి వచ్చి సంఘటన జరిగిన తీరును పరిశీలించారు. మునిసిపల్ సిబ్బంది సహాయంతో శవాన్ని వెలికి తీశారు.శవం పూర్తిగా కుళ్ళిపోయింది అయితే వెలికి తీసిన శవం నుంచి తలతో పాటుగా రెండు చేతులు ఊడిపోయి ఉన్నాయి. ట్యాంకులో తలను వెతకగా కొద్దిసేపటికి లభ్యమయింది చేతులు మాత్రం దొరకలేదు. సుమారు నెలరోజుల క్రితం చనిపోయి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడికి సుమారు 35 నుంచి 40 సంవత్సరాల వయసు ఉంటుందని తెలిపారు.ప్రమాదవశాత్తు కాలుజారి ట్యాంకులో పడి చనిపోయాడా? లేక ఎక్కడైనా చంపేసి ట్యాంకులో పడవేశారా? మృతుని వివరాలకు కూడా తెలియ రాలేదు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు శంకర్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.



## ముఖ్యమంత్రిని కలిసిన బోడుప్పల్ డిప్యూటీ మేయర్

**బోడుప్పల్-జనంసాక్షి :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని బోడుప్పల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ తన పెళ్లిరోజు సందర్భంగా శుక్రవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జ్ఞాపికను అంద చేశారు. అనంతరం సీఎం డిప్యూటీ మేయర్ దంపతులకు వివాహ పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**మండల వ్యవసాయ అధికారి అనురాధారెడ్డి**



**మొయినాబాద్, (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని మండల వ్యవసాయ అధికారి, హిమాయత్నగర్ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి అనురాధారెడ్డి, అఖిల భారత రాష్ట్ర యాదవ సంఘం కార్యవర్గ సభ్యులు ముదిగొండ రవియాదవ్లు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని హిమాయత్నగర్ గ్రామ సమీపంలో గల బూరుకుంట గండిపేట చెరువులో ప్రభుత్వం ద్వారా సరఫరా అయిన చేపలు వదిలే కార్యక్రమాన్ని హిమాయత్నగర్ గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బి.మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు పాల్గొని ప్రభుత్వం ద్వారా విచ్చేసిన 30 వేల చేపపిల్లలను వదిలారు. వారు మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం మత్స్యకార్మికుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పంపిణీ చేసిన చేప పిల్లల ద్వారా ఆర్థికాభివృద్ధి చెందాలన్నారు. చేప పిల్లలతో ఉపాధి పొందాలని అన్నారు. మత్స్యకార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్తిక సహాయంగా ఈ విధంగా కృషి చేస్తుందని పేర్కొన్నారు. మత్స్యకార్మికులు ఐక్యమత్యంగా ఉండి కుటుంబ సమస్యలు లేకుండా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి, ముదిగొండ రవియాదవ్, ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు బి.గిరి, ప్రధాన కార్యదర్శి కావలి జగదీష్, ముదిరాజ్ సంఘం సభ్యులు బిస నర్సింహ్మా, శ్రీనివాస్, నరేష్, హరీష్, సత్తయ్య, హెూబల్ చంద్రయ్య, మోడ అశోక్, కుమార్, శ్రీనివాస్, మల్లేష్, బి.ప్రకాష్, ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
23 నవంబర్ 2024

# టైగర్ రిజర్వుల పరిధిలోని గ్రామాల తరలింపును పకడ్బందీగా చేపట్టాలి


- ప్రజలకు ప్రభుత్వం పట్ల విశ్వాసాన్ని కల్పించాలి
- పునరావాస చర్యలు విజయవంతంగా చేపట్టాలి
- అమ్రాబాద్, కవ్వాల టైగర్ రిజర్వులపై సుదీర్ఘ సమీక్ష చేపట్టిన మంత్రి కొండా సురేఖ




హైదరాబాద్, నవంబర్ 22 (జనంసాక్షి) : పెరుగుతున్న పులుల ఆహారలభ్యతకు అనుగుణంగా జింకల సంఖ్యను పెంచే దిశగా అటవీశాఖ చేపడుతున్న చర్యల పై మంత్రి సురేఖ హర్షం వ్యక్త చేశారు. అక్కమహాదేవి గుహలకు రాష్ట్ర ప్రభుత్వపరంగా భూ, జలమార్గాల్లో యాత్రా సౌకర్యం కల్పించేందుకు గాను అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. నల్లమల అటవీప్రాంతంలో సలేశ్వరం జాతరను భవిష్యత్ లో అటవీశాఖ చేపట్టనున్న సర్క్యూట్ లలో చేర్చే దిశగా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ లోని నాలుగు గ్రామాలను పునారావ కేంద్రాలకు తరలిస్తున్నట్లుగా తెలిపిన అటవీ అధికారులు తెలిపారు. కవ్వాల్ టైగర్ రిజర్వ్ లోని మైసంపేట్, రాంపూర్ గూడేలను తొలి విడతగా ఖాళీ చేయిస్తున్నట్లు అధికారులు వివరణ ఇచ్చారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వు, కవ్వాల్ టైగర్ రిజర్వుల పరిధిలో గ్రామాల తరలింపు ప్రక్రియ ప్రజల భావోద్వాగాలతో ముడిపడి వున్నందున, ప్రజలకు ప్రభుత్వం పట్ల విశ్వాసాన్ని కల్పిస్తూ పునరావాస ప్రక్రియను చేపట్టాలని మంత్రి సురేఖ అటవీ అధికారులను ఆదేశించారు. ఉత్తర, దక్షిణ సరిహద్దులుగా విస్తరించిన టైగర్ రిజర్వులు తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకతను చేకూర్చాయని, వాటిని ప్రత్యేకతను కాపాడేందుకు అటవీశాఖ నిరంతర చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ సూచించారు. ఈ రోజు డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ మంత్రిత్వ శాఖ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో మంత్రి, టైగర్ రిజర్వు గవర్నింగ్ బాడీస్ చైర్ పర్సన్ కొండా సురేఖ ఆధ్వర్యంలో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ల గవర్నింగ్ బాడీస్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకుపల్లి భూపతి రెడ్డి, అటవీశాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పిసిసిఎఫ్ (హెచ్ఓఎఫ్ఎఫ్) ఆర్.ఎం.డోబ్రియాల్, పిసిసిఎఫ్ (వైల్డ్ లైఫ్) ఏలూసింగ్, డిసిసిఎఫ్ ఆంజనేయులు(హెడ్ ఆఫీస్), సిఎఫ్, ఎఫ్ డిపిటి రాంబాబు (అమ్రాబాద్ టైగర్ రిజర్వ్), సీఎఫ్, ఎఫ్ డిపిటి శాంతారాం (కవ్వాల్ టైగర్ రిజర్వ్), డిఎఫ్ఓలు రోహిత్ (నాగర్ కర్నూల్), బాజీరావ్ పాటిల్ (ఆదిలాబాద్), రాజశేఖర్ (నల్గొండ), శివాశిష్(మంచిర్యాల్), ఎఫ్ డిఓ రామ్మూర్తి(మన్ననూర్), ఓఎస్డీ శంకరన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అటవీ శాఖ ఉన్నతాధికారులు టైగర్ రిజర్వ్ ల గవర్నింగ్ బాడీస్, టైగర్ కన్సర్వేషన్ ఫౌండేషన్, గవర్నింగ్ బోర్డుల ఏర్పాటు, విధివిధానాలను మంత్రి సురేఖ గారికి సమగ్రంగా వివరించారు. ప్రాజెక్ట్ టైగర్ లో భాగంగా 29.04.2015న కవ్వాల్, అమ్రాబాద్ టైగర్ రిజర్వులను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు అధికారులు మంత్రి సురేఖ గారికి తెలిపారు. పులుల సంరక్షణే లక్ష్యంగా టైగర్ రిజర్వులను అభివృద్ధి చేస్తున్నట్లు వారు స్పష్టం చేశారు. ఈ దిశగా నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ చేపడుతున్న చర్యలను వివరించారు.

అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ - ఫీల్డ్ డైరక్టర్ ప్రాజెక్ట్ డైరక్టర్, సిఎఫ్ రాంబాబు, డిఎఫ్ఓ రోహిత్ అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ కు సంబంధించిన వివరాల పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మంత్రి సురేఖ గారికి సోదాహరణంగా వివరించారు. ఈ సందర్భంగా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలో చేపడుతున్న గ్రామాల తరలింపు ప్రక్రియ పై మంత్రి సురేఖ అధికారులను ఆరా తీశారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వు పరిధిలో 26 కోర్ (కేంద్రీకృత) గ్రామాలుండగా, ప్రస్తుతం వాటిలో 4 గ్రామాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నట్లు అధికారులకు మంత్రి సురేఖకు వివరించారు. పలు తెగలకు చెందిన ఆదివాసీలకు తమ ఆవాస ప్రాంతాలతో తరతరాలుగా అనుబంధం వుంటుందని, ఈ నేపథ్యంలో వారికి సంపూర్ణమైన నమ్మకాన్ని కల్పిస్తూ, వారి భద్రతకు భరోసానిస్తూ తరలింపు ప్రక్రియను చేపట్టాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. అతిపెద్ద కోర్ ఏరియా కలిగిన రెండవ టైగర్ రిజర్వుగా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ నిలవడం పట్ల మంత్రి సురేఖ హర్షం వ్యక్తం చేశారు. పెరుగుతున్న పులుల ఆహారలభ్యతకు అనుగుణంగా జింకల సంఖ్యను పెంచే దిశగా చేపడుతున్న చర్యలను మంత్రి సురేఖ ప్రశంసించారు. నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటి (ఎన్ టిసిఎ) కింద చేపడుతున్న పునరావాస వివరాలను అధికారులు మంత్రికి వివరించారు. పునరావాస ప్రక్రియలో భాగంగా కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలోని మైసంపేట్, రాంపూర్ గూడేలను తొలి విడతగా ఖాళీ చేయించినట్లు అధికారులు మంత్రి సురేఖకి వివరించారు.

# అటానమస్ కాలేజీల వెనక అక్రమ దందా




హైదరాబాద్, నవంబర్ 22 (జనంసాక్షి) : ఇటీవలి కాలం వరకు ఇంజనీరింగ్ కళాశాలకు యూజీసీ స్వయం ప్రతిపత్తి హోదా దక్కితే ఘనంగా చెప్పుకొనేవారు. అయితే, జేఎన్టీయూహెచ్ పరిధిలో ఇప్పుడా హోదాలేని కళాశాలలను వేళ్లపై లెక్కపెట్టొచ్చు. ప్రస్తుతం దాని పరిధిలో ఉన్న విద్యా సంస్థల్లోని 62 శాతం ఇంజినీరింగ్ కళాశాలలకు అటానమస్ హోదా ఉండటం గమనార్హం. అందులో సగం వరకు గత మూడేళ్ల కాలంలోనే సాధించాయి. వీటికి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ (ఎన్వోసీ)ను, తుది అనుమతి పత్రాల జారీ క్రతువులో రూ.కోట్లు చేతులు మారాయనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఈ వ్యవహారంపై దర్యాప్తు చేయించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. స్వయం ప్రతిపత్తి కళాశాలలకు విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి డిమాండ్ ఉండటంతో కళాశాలలు గత మూడేళ్లలో స్వయంప్రతిపత్తి హోదా కోసం యూజీసీకి పెద్ద ఎత్తున్న దరఖాస్తులు చేసుకున్నాయి. కళాశాలల్ని అటానమస్‌గా ఎదిగేలా ప్రోత్సహించే లక్ష్యంతో యూజీసీ న్యాక్ గ్రేడ్, ఎన్‌బీఏ గుర్తింపు తదితర పలు అంశాలకు సంబంధించి పాయింట్లను తగ్గించింది. గతంలో అటానమస్ రావాలంటే న్యాక్ 'ఏ', ఆపై గ్రేడ్ ఉండాల్సి వచ్చేంది. దాన్ని యూజీసీ బీ గ్రేడ్‌కు కుదించడంతో ఇంజినీరింగ్ కళాశాలలు పోటాపోటీగా దరఖాస్తు చేసుకున్నాయి. ఈ డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని... ఆ సమయంలో జేఎన్టీయూహెచ్‌లో అత్యున్నత హోదాలో ఉన్న ఒకరు సొమ్ము చేసుకున్నారన్న ఆరోపణలున్నాయి. ఎన్వోసీ, కన్ఫర్మెంట్ ఇచ్చేందుకు ఒక్కో కళాశాల నుంచి రూ.18 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు వసూలు చేసినట్లు సమాచారం. హైదరాబాద్ నగర శివారులోని ఓ కళాశాల సంబంధిత మొత్తాన్ని ముట్టజెప్పని కారణంగా... దాని బోర్డ్ ఆఫ్ స్టడీస్(బీవోఎస్) తదితర కమిటీల నియామక ప్రక్రియను నెలలపాటు పెండింగ్‌లో పెట్టినట్లు సమాచారం. ఈ విషయం గత ప్రభుత్వంలోని ఓ నేత దృష్టికి వెళ్లినా ఆయన సైతం ఏమీ చేయలేకపోయారని, దాంతో ఆ కళాశాల సంబంధిత మొత్తాన్ని ముట్టజెప్పినట్లు తెలిసింది. ప్రస్తుతం జేఎన్టీయూహెచ్ పరిధిలో 137 ఇంజినీరింగ్ కళాశాలలు ఉండగా... వాటిల్లో 85కిపైగా కళాశాలలకు యూజీసీ అటానమస్ హోదా ఉన్నవే. అందులో గత మూడేళ్లలో ఇచ్చినవే 40 వరకు ఉండటం గమనార్హం. పైకి చూస్తే అన్ని కళాశాలలకు న్యాక్ గ్రేడ్ ఉందని, నిబంధనల ప్రకారమే ఎన్వోసీ, కన్ఫర్మెంట్ ఇచ్చినట్లుగా కనిపిస్తుంది. కానీ, విద్యార్థులు నాసిరకం కళాశాలలుగా చెప్పుకొనే వాటికి సైతం అటానమస్ హోదా దక్కడం గమనార్హం. యూజీసీ మాత్రం కళాశాల యాజమాన్యం పంపిన వివరాలు, సంబంధిత వర్సిటీ ఎన్వోసీ ఆధారంగా అటానమస్ ఇస్తూ వస్తోంది. అటానమస్ అనుమతితోపాటు సీట్ల పెంపు, కొత్త సీట్లు తదితర అంశాలకు సంబంధించి ఇష్టారాజ్యంగా ఎన్వోసీలు ఇవ్వడాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. వీటిపై విచారణ జరిపించాలని భావిస్తోంది. త్వరలోనే విచారణ కమిటీ వస్తుందని ఇటీవల జేఎన్టీయూహెచ్‌లో జరిగిన సమావేశంలో ఇన్‌ఛార్జి వీసీ, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం చెప్పినట్లు తెలిసింది. గతంలో కొన్ని కళాశాలలకు ఎన్వోసీలు మంజూరు చేయగా... ఇప్పుడు వాటిలోని ఆరేడు కళాశాలలకు తుది అనుమతి ఇవ్వడానికి ఆయన నిరాకరించినట్లు సమాచారం. నాసిరకం కాలేజీలకు స్వయంప్రతిపత్తి ఇస్తే నాణ్యత తగ్గిపోతుందని ఆయన భావిస్తున్నారు. మరోవైపు వచ్చే విద్యా సంవత్సరానికి(2025-26) కళాశాలలకు అనుమతులపై ఏఐసీటీఈ నోటిఫికేషన్ జారీ చేయడంతో అప్రమత్తమైన ప్రభుత్వం తమ ఆమోదం లేకుండా ఎన్వోసీలు జారీ చేయరాదని అన్ని వర్సిటీలకు తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఈ వర్సిటీ ఇచ్చే ఎన్వోసీలు, అనుమతులు, అనుబంధ గుర్తింపు తదితర అంశాలపై సీఎం కార్యాలయం స్వయంగా పర్యవేక్షిస్తుండటం గమనార్హం. పలు వివరాలను పంపాలని వర్సిటీ అధికారులను ఉరుకులు పరుగులు పెట్టిస్తున్నట్లు సమాచారం.



## కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

మరిపెడ, నవంబర్ 22 (జనంసాక్షి) : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో. శు క్రవారం ఆకస్మిక జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మిక తనిఖీలు చేశారు. మరిపెడ మండలం తండ ధర్మారం, పురుషోత్తమాయగూడెం, అబ్బాయిపాలెం,లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి రిజిస్టర్లను పరిశీలించారు, రోజువారి ధాన్యం కొనుగోలు, రైతుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. అన్ని వసతులు సౌకర్యాలు కల్పించాలని మరిపెడ ఎంపీడీవో కార్యాలయం, మోడల్ స్కూల్, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజ్, చిన్న గూడూరు మండల కేంద్రంలోని సెంట్ ఆగస్టిన్ స్కూల్ లలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే రికార్డుల డాటా ఎంట్రీనీ పరిశీలించారు. కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో పురుషోత్తం, మరిపెడ తహసిల్దార్ సైదులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జులు ఉన్నారు.

# అమెరికాలో హైదరాబాద్ యువకుడి మృతి



హైదరాబాద్, నవంబర్ 22 (జనంసాక్షి) : అగ్రరాజ్యం అమెరికాలో చదువులు, ఉద్యోగాల కోసం భారత్ నుంచి ఏటా వేల మంది వెళ్తున్నారు. కొందరు అక్కడే స్థిరపడుతున్నారు. ఇటీవల అమెరికా విడుదల చేసిన జాబితా ప్రకారం ప్రస్తుతం అమెరికాలోని యూనివర్సిటీల్లో భారతీయ విద్యార్థులే అధికంగా ఉన్నారు. దీనిని బట్టి భారతీయులు ఏస్థాయిలో అగ్రరాజ్యం బాట పడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇక అమెరికా వెళ్లిన వారు అక్కడ వేర్వేరు కారణాలతో మరణిస్తున్నారు. కొందరు రోడ్డు ప్రమాదాల్లో మృతిచెందుతుండగా, కొందరు వాటర్ ఫాల్స్‌లో పడి మృతిచెందారు. కొందరు ఆత్మహత్య చేసుకున్నారు. తాజాగా మరో భారతీయుడు అమెరికాలో మృతిచెందాడు. గన్ మిస్‌ఫైర్ కావడంతో ఈ ఘటన జరిగింది. అమెరికాలోని జార్జియా రాష్ట్రంలోని అట్లాంటాలో తెలంగాణలోని ఉప్పల్‌కు చెందిన విద్యార్థి అరుణ్ రెడ్డి(23) ఉంటున్నాడు. నవంబర్ 13న అతని పుట్టిన రోజు. అదే రోజు అతను తన హంటింగ్ లైసెన్స్‌డ్ గన్ శుభ్రం చేస్తుండగా మిస్ ఫైర్ అయింది. ఈ ఘటనలో అరుణ్‌రెడ్డి అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ వార్త తెలుసుకున్న తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఒక్కగానొక్క కొడుకు తిరిగిరాడనే విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. బీబీనగర్ పోచంపల్లి మండలం పెద్దరావులపల్లి గ్రామానికి చెందిన వ్యాపారి పాల్వాయి సుదర్శన్‌రెడ్డి దీప దంపతులు ఉప్పల్ బ్యాంక్ కాలనీలో నివాసం ఉంటున్నారు. వీరికి ఒక్కగానొక్క కొడుకు అరుణ్‌రెడ్డి(24) ఉన్నాడు. గతేడాది డిసెంబర్‌లో అమెరికాలోని జార్జియా స్టేట్ అట్లాంటా పట్టణంలోని కెనిస్వా యూనివర్సిటీలో ఎంఎస్ చదివేందుకు వెళ్లాడు. నవంబర్ 13న తన స్నేహితుల మధ్యనే పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నాడు. తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు ఆరుణ్‌రెడ్డికి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం అదే రోజు ఉదయం 10 గంటలకు తన హంటింగ్ లైసెన్స్‌డ్ గన్‌ను శుభ్రం చేయడం ప్రారంభించాడు. ఈ సమయంలో మిస్‌ఫైర్ అయింది. దీంతో తూటా అరుణ్ ఛాతీలో నుంచి

# ఆసిఫాబాద్ జిల్లాలో విషాదం

- పురుగుల మందు తాగి పత్తి రైతు ఆత్మహత్య

కుమ్రంభీం ఆసిఫాబాద్, నవంబర్22 (జనంసాక్షి) : కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. పత్తి పంట దిగుబడి రాక.. ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన జైనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. జైనూర్ ఎస్ఐ సాగర్ తెలిపిన వివరాల ప్రకారం.. జైనూర్ మండలం పట్నాపూర్ గ్రామానికి చెందిన రైతు డక్రే రాందాస్ తనకున్న రెండు ఎకరాల్లో పత్తి సాగు చేశాడు. పత్తి పంట సరిగ్గా పండక పోవడంతో మనస్థాపం చెంది గురువారం సాయంత్రం గ్రామ శివారులోని రోడ్డు పక్కన పురుగు మందు తాగి స్పృహ కోల్పోయి పడి ఉండడంతో అతని భార్య శకుంతలతో పాటు ఆమె మరిది దేవిదాస్ మరియు అల్లుడు కలసి రాందాస్ ను వెంటనే ఉట్నూరు హాస్పిటల్‌కు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు కుటుంబ సభ్యులకు తెలిపారు. దీంతో శుక్రవారం మృతుడి భార్య శకుంతల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

# బైక్, లారీ ఢీ - ఇద్దరు యువకులు మృతి

మెదక్, నవంబర్ 22 (జనం సాక్షి) : మెదక్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదంచోటు చేసుకుంది. బైక్, లారీ ఢీ కొన్న సంఘటనలో ఇద్దరు యువకులు మృతి చెందారు. ఈ విషాదకర సంఘటన పిల్లికొట్యాల్ వద్ద జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. శంకరం పేట మండలం శాలిపేట గ్రామానికి చెందిన నవీన్(23), వంశీ(25), నవీన్ సోదరి భాగ్య ముగ్గురు కలిసి బైక్ వెళ్తున్నారు. ఈ క్రమంలో పిల్లికొట్యాల్ వద్ద బైక్‌ను లారీ ఢీ కొట్టడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. భాగ్యకు తీవ్ర గాయాలవడంతో పరిస్థితి విషమంగా మారింది. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చి భాగ్యను హాస్పిటల్ కు తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఏనుగులు పోతుంటే కుక్కలు మొరుగతాయి

- మీవి ఏనాడైనా వ్యవసాయం చేసిన మొహాలా?
- రైతులకు బేడీలు వేసిన వారు రైతుల గురించి మాట్లాడడమా?
- ఖరీఫ్‌కు రబీకి తేడా తెలియని వారా? విమర్శలు చేసేది
- గుట్టలు మాయం చేసిన మీకు ప్రజల గురించి తెలుసా?
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేతలపై విరుచుకుపడ్డ రేణుక



ఖమ్మం, నవంబర్ 22 (జనంసాక్షి) : ఏనుగులు పోతుంటే కుక్కలు మొరుగుతూనే ఉంటాయి.. పట్టించుకోవాల్సిన అవసరం లేదని ప్రతి పక్షాలపై రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి హాట్ కామెంట్ చేశారు. ఖమ్మం జిల్లాలో రెండు రోజులపాటు హరీష్ రావు పర్యటన నేపథ్యంలో రేణుకా చౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి వరకు కుక్కిన పేనులా ఉన్న అజయ్ నేడు మీసాలు తిప్పుతున్నాడని అన్నారు. రైతులకు బేడీలు వేసిన వాళ్ళు ఇవ్వాళ మాట్లాడుతున్నారని తెలిపారు. దుష్టశక్తులు ఏవో మాట్లాడుతున్నారని అన్నారు. కార్తీక మాసంలో అపశకునం మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఖమ్మం జిల్లాలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రతిపక్షాలను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు.ఖరీఫ్ కు రబీకు తేడా తెలియని వారు మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. పోలీసులు లేకుండా జనాల్లోకి వచ్చినా మొహాలామీవి అని కీలక వ్యాఖ్యలు చేశారు. గుట్టలు మాయం చేసిన మీరా మాట్లాడేది అంటూ మండిపడ్డారు. కోయిన్ని వెంకన్నను అడిగితే మీ పాపాలు బయట పడతాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. మీకు ప్రజల మీద సానుభూతి ఉంటే సలహాలు సూచనలు చేయండి. స్వీకరిస్తాం అన్నారు. రాష్ట్రంలో ఒక మాట దేశంలో ఒక మాట అంటూ మండిపడ్డారు. బిడ్డను జైల్ నుంచి విడిపించుకోవడానికి ఎన్ని ప్రయత్నాలు చేశారో దేశ ప్రజలకు తెలుసని పరోక్షంగా కెసిఆర్‌ను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ప్రజలు చాలా హ్యాపీగా ఉన్నారన్నారు. రేవంత్ పాలన భేష్ అన్నారు. బీఆర్ఎస్ వాళ్లకు ఈర్ష్యా ద్వేషాలు పెరిగిపోయాయని మండిపడ్డారు. ఇవాళ హరీష్ రావు పర్యటననే ఓ జోక్ అన్నారు. నాగలి పట్టి దున్నిన మొహాలా మీవి అన్నారు. మీ బ్రతుకులు కమిషన్ కాకతీయ, కమిషన్ భగీరథ అని తెలిపారు. మీరు మంచి చేస్తే ఎందుకు ఓడిపోయారన్నారు. బేడీలు వేసిన చరిత్ర మీది కాదా? అని ప్రశ్నించారు. ప్రజలను నానా హింసలు పెట్టింది మీరే అని మండిపడ్డారు. ఓడిపోయి ఏమి చేయాలో తెలియక ఇలాంటి జోకులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిద్రాహారాలు మని రేవంత్ పని చేస్తున్నారని తెలిపారు. మీకు ఆత్మగౌరవం ఉందా? అని మండిపడ్డారు. బీఆర్ఎస్ వాళ్ళు మోపిన భారాన్ని మీరు, మనం కట్టలిసినా పరిస్థితి అన్నారు. నెలకాగానే జీతాలు ఇస్తున్నామన్నారు. నకిలీ విత్తనాలతో సుజాతనగర్ లో రైతులు ఇబ్బందులు పడితే రైతుకు 6500 ఇప్పించానని తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మే వ్యాపారులను రాష్ట్ర బహిష్కరణ చేయాలన్నారు. కొత్తగూడెంలో గ్రీ కండిషన్ ఎయిర్ పోర్ట్ రానుందన్నారు. ఆ రోజుల్లోనే కార్గో ప్లెయిన్ కూడా అడిగా అని గుర్తు చేశారు. ఖమ్మం జిల్లాలో అడవి అనేది లేకుండా పోయిందన్నారు. వైరాలో రైతులకు పంటల పై అవగాహన కోసం హాస్టల్ కట్టించాలని అనుకున్నామన్నారు. కొత్తగూడెం రైల్వే భూములను మనం తీసుకొని వాళ్లకు వేరే భూమి ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఖమ్మంను మర్చిపోనే పోను..నేను ఖమ్మం జిల్లా ఆడబిడ్డను.ఆ బిరుదు అది శాసిత్వం అన్నారు. వచ్చే ఏడాది స్తంభాద్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబోతున్నామని తెలిపారు. మత్స్యకారుల పండుగ రోజున పాలేరులో ఉత్సవాలు జరుపబోతున్నాం అన్నారు. నేలకొండపల్లి బౌద్ధ స్థూపం ను అభివృద్ధి చేయాలని టూరిజం శాఖ మంత్రిని కోరింది అన్నారు. కేటీపీఎస్ లో ఓ స్టేజి వచ్చిందంటే నా కృషి ఉంది అని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం పాల్వంచ స్పాంజ్ ఐరన్ ను మూసి వేసిందన్నారు. అక్కడి ట్రేడ్ యూనియన్ నాయకులతో మాట్లాడి మళ్ళీ తెరిపించాలని పోరాటం చేస్తాం అన్నారు. కేటీఆర్ మాటలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. కాళేశ్వరం మొత్తం డొల్ల అంటే మీరు ఒప్పుకుంటారా? అని ప్రశ్నించారు. మూసి ప్రక్షాళన ముమ్మాటికీ అవసరమే అన్నారు. ఏనుగులు పోతుంటే కుక్కలు మొరుగుతూనే ఉంటాయి.. పట్టించుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు.

# ముగిసిన రాష్ట్రపతి పర్యటన

- బేగంపేటలో గవర్నర్ తదితరుల వీడ్కోలు



హైదరాబాద్, నవంబర్22 (జనంసాక్షి) : భారత రాష్ట్రపతిద్రౌపతి ముర్ము రెండు రోజుల హైదరాబాద్ పర్యటన ముగిసింది. రెండురోజులపాటు వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్రపతి తిరిగి రాజధాని ఢిల్లీకి వెళ్లారు. ఈ సందర్భంగా బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మా, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, సిఎస్ శాంతికుమారి తదితరులు ఆమెకు ఘనంగా వీడ్కోలు పలికారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.

# త్వరలో ఆర్టీసీలో 7వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

- ఏపీ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు వెల్లడి

అమరావతి, నవంబర్22 (జనంసాక్షి) : ఆంధ్రప్రదేశ్ రోడ్డు ట్రాన్స్ పోర్టు కార్పొరేషన్ (ఏపీఎస్ఆర్టీసీ)లో భారీగా ఉద్యోగాల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఏపీఎస్ ఆర్టీసీలో 7 వేల ఉద్యోగాలకు పైగా భర్తీకి త్వరలో చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు తాజాగా తెలిపారు. ఆర్టీసీ నెల్లూరు జోనల్ ఛైర్మన్‌గా సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి నవంబరు 21న బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ఉద్యోగాల భర్తీపై సమాచారాన్ని వెల్లడించారు. అలాగే పర్యావరణానికి అనుకూలంగా ఉండేలా విద్యుత్తు బస్సులు కొనుగోలు చేయనున్నామని వెల్లడించారు. అందిన సమాచారాం మేరకు ఆర్టీసీలో మొత్తం 7,545 పోస్టులు భర్తీ చేసేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఆర్టీసీలో ఉన్న ఖాళీలపై వివరాలను ప్రభుత్వానికి సమర్పించింది. 18 కేటగిరిల్లో 7,545 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు నివేదికలో వెల్లడించింది. నియామక ప్రక్రియ త్వరలోనే ప్రారంభంకానుంది. కేటగిరీల వారీగా ఖాళీల వివరాలు చూస్తే.. డ్రైవర్ పోస్టులు 3,673, కండక్టర్ పోస్టులు 1,813, జూనియర్ అసిస్టెంట్ పోస్టులు 656, అసిస్టెంట్ మెకానిక్, శ్రామిక్ పోస్టులు 579, ట్రాఫిక్ సూపర్ వైజర్ ట్రైనీ పోస్టులు 207, మెకానికల్ సూపర్‌వైజర్ ట్రైనీ పోస్టులు 179, డిప్యూటీ సూపరింటెండెంట్ పోస్టులు 280 వరకు ఉన్నాయి. కాగా రైల్వేలో అసిస్టెంట్ లోకో పైలట్ నియామక రాత పరీక్ష అడ్మిట్‌కార్డులను రైల్వే శాఖ తాజాగా విడుదల చేసింది. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ నంబర్, యూజర్ పాస్‌వర్డ్ లేదా పుట్టిన తేదీ వివరాలు నమోదు చేసి అడ్మిట్‌కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్ పరీక్షలు నవంబర్ 25, 26, 27, 28, 29 తేదీల్లో దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో నిర్వహించనున్నారు. వివిధ రైల్వే జోన్లలో మొత్తం 18,799 అసిస్టెంట్ లోకో పైలట్ పోస్టులను ఈ ప్రకటన ద్వారా భర్తీ చేయనున్నారు. మొత్తం పోస్టుల్లో సికింద్రాబాద్ రైల్వే జోన్‌లో 2,528 వరకు ఉన్నాయి.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370